గృహలక్ష్మి

స్త్రీల ఆరోగ్యసౌభాగ్యములను సంపాదించుటకేర్పడిన సచిత్ర మాస పత్త్రిక

సంపాదకుఁడు

డాక్టరు. కే. యస్. కేసరి

సంపుటము ౮.] మార్చి 1935 [సంచిక ౧

Printed at Lodhra Press, Egmore, Madras.

గృహలక్ష్మి

సాలుచందా మొదలగునవి

ఈసచిత్రమాసపత్రిక సాలుచందా రు. 4. అర్ధసంవత్సరపుచందా రు. 2. అంతకుతక్కువకాలపరిమితికి చందాపద్ధతి లేదు. విడికాపీ రు. 0-6-0 అణాలు. చందాదారులు ఏమాసమునుండియైన ప్రారంభము చేయవచ్చును. విడికాపీలు వలయువారు వానివిలువ మేరకు తపాలబిళ్లలు పంపవలయును. వీ. పీ. పద్ధతి వ్యయమూలకము.

ప్రకటన రేట్లు

ముఖ్యముగా స్త్రీలకందియవలసినవస్తువులనుగూర్చి ప్రకటించుట కీపత్రిక ఎంతయు అనువైనది. ఉంచబడిన రేట్లుఇవి: ఒకసారికి పూర్తిపుటకు రు. 15 0 0 అరపుటకు రు. 10 0 0 కాలుపుటకు రు. 7 0 0. ప్రకటనఛార్జీలు ప్రతిమాసము ముందుగానే చెల్లింపవలయును. అర్ధసంవత్సరము అంతకుపైబడినకాలములకు కంట్రాక్టుతీసికొనుచో నూటికి 12½ తోసిజేత. కాలుపుటకు తక్కువదైనప్రకటనలు చేకొనజాలము. ప్రత్యేకస్థలముల రేట్లకొఱకు వ్రాయునది.

ఏజెంట్లు

వేఱొకపుటయందు మాకు ఏజెన్సీలుగలతావులు ప్రకటింపబడినవి. ఇతరతావులయందు మాకు ఏజెంట్లు కావలయును. వివరములకువ్రాయునది.

వ్యాసములువ్రాయువారికి

వ్యాసములు స్త్రీజనములకు సంబంధించియుండవలయును. సంగ్రహముగనుండిన శీఘ్రప్రచురణకు వీలగును. కాగితమునకు ఒకతట్టు సిరాతో వ్రాయవలయును. ప్రచురింపబడనివ్యాసములు తపాలాబిళ్లలు పంపిన వాపసుచేయబడును. వీనినిగూర్చి ప్రత్యుత్తరములు పెంచకుండుటలెస్స. విమర్శనార్థము పంపబడు గ్రంథములను, ప్రచురణార్థము పంపబడువ్యాసములను అందుకొనుచు ఈవలకు వ్రాయుచుండినరీతిని ఇక కార్డులువ్రాయజాలము. రిప్లయికార్డువ్రాసిన జవాబులు ఈయబడును.

సంచికలుచేరనిచో

సంచికలుచేరనిచో ఆయామాసములందు వెంటనే మాకు తెలుపవలయును. ప్రతిమాసము 7-వ తేదీతరువాత చేరలేదనివ్రాయుచో తిరుగ కాపీలుపంపజాలము. చిరునామామార్పును తెలుపకుండుటచే కాపీలు చేరనివారికిని తిరుగ పంపజాలము. సంచికలు చేరనివారు తమతమ పోస్టాఫీసులలో కంప్లయింటును చేయునది.

చిరునామామార్పు

చిరునామాయందుమార్పుఉండుచో 1-వ తేదీకి 10 దినములుముందుగనే తెలుపవలయును. ఇట్లు తెలుపనిచో కాపీలు తిరుగ పంపజాలము.

చందాముగిసిన

చందా ముగిసినతోడనే ఆవిషయము వారికి ఆయామాసములయందు తెలుపబడును. ఈసూచన చూచి తమచందాధనమునుపంపి గృహలక్ష్మిని యథారీతిని పోషింప చందాదారులను ప్రార్థింతుము. చందాదారులుగనుండ ఇష్టములేనిచో ఆసంగతి వెంటనే తెలుపగలరు. మనియార్డరుపంపుటగాని, చందాదారులుగనుండ ఇచ్ఛగింపమని లేఖాముఖమున తెలుపుటగాని చేయనిచో తరువాతిసంచిక వీ. పీ. గా పంపగలము.

ముఖ్యమైనగమనింపు

చందాదారులుగచేర్చుకొనుమని వ్రాయు ఉత్తరములు, బ్యాంకుచెక్కులు, మనియార్డర్లు, పోస్టలు ఆర్డర్లు, గృహలక్ష్మికిసంబంధించిన ఇతరమైన యావత్తు ఉత్తరములు డాక్టరు కే. యన్. కేసరి, ఎడిటరు, గృహలక్ష్మి, పోస్టుబాక్సు 752, ఎగ్మూరు, మదరాసు అను చిరునామాకేవ్రాయవలయునుగాని ఇతరవ్యక్తుల పేర ఎంతమాత్రము పంపకూడదు.

గృహలక్ష్మి ఏజెంట్లు

బాపట్ల: ఎల్. వి. మనోహరరావు. నూజివీడు: వైద్యుల నారాయణ
తెనాలి: కొమ్మూరి కాశీవిశ్వనాథంగారు, సోల్ రిప్రజంటేటివ్ ఆఫ్ న్యూస్.
మచిలీపట్టణము: ఎస్. బి. లింగమ్, చీఫ్ ఏజంటు.
హైదరాబాదు: ఎన్. లక్ష్మీబాయిగారు, సుల్తాన్ బజారు.
నిడదవోలు: తాడిమేటి కుటుంబశాస్త్రిగారు.
తాడేపల్లిగూడెం: కాశిరాజు శ్రీరాములుగారు. నూజవీడు: పి. ధనంజయ అండ్ కంపెని.
జెమ్‌షెడ్‌పూర్: టి.వి. రమణయ్యగారు, C/o ది ఇండియన్ హ్యూమ్‌పైప్ కంపెనీ, [లిమిటెడ్.
బరంపురం: ఎన్. కె. మూర్తి అండ్ సన్స్.
గుంటూరు: వెల్‌కం అండు కంపెని. మైసూరు: స్టూడెన్ట్సు హాలు.
సామర్లకోట: ఆరాధ్యుల మూటయ్యగారు, మర్చంటు.
పిఠాపురం: ఎం. సూకరాజు, ఆంధ్ర న్యూస్ ఏజెన్సీ.
రాజమండ్రి, విశాఖపట్టణం: ఎ. కృష్ణమూర్తి బ్రదర్సు.
మదరాసు: వై. నారాయణగారు, 364 ఎస్ప్లనేడు.
బెంగుళూరు కంటోన్మెంటు: ఆనందా బుక్ డిపో. ఏలూరు: బి. విశ్వనాధంగారు.
తణుకు: నడింపల్లి సూర్యనారాయణగారు, న్యూసుఏజంటు.
బెజవాడ: ఆంధ్రా ఇన్‌డస్ట్రియల్ స్టోర్సు, బకింగుహామ్‌పేట.
ఒంగోలు: తాతా జాలయ్య శెట్టిగారు, వర్తకులు.
రంగూను: వి. భగవతిశాస్త్రిగారు, న్యూసుఏజెంటు, 244 ఫేర్ వీధి.
చిత్తూరు: వాటంబాటి వెంకటరమణయ్య శెట్టిగారు, 163 బజారురోడ్డు.
విజయనగరం: ఎ. సూర్యనారాయణరావు
నరసాపురం: వై. సత్యనారాయణగారు.
ఖరగ్‌పూర్: పి. వి. రమణయ్య, స్టోర్స్‌క్లర్క్, బి. ఎన్. ఆర్ వై. వర్క్ షాప్స్.
కొవ్వూరు: కె. సి. చెన్నకేశవయ్యర్. గూడూరు: సి. సి. సుబ్బయ్య, మర్చంటు.
కాకినాడ: నున్నా బాలకృష్ణరావు, న్యూస్‌బాయ్ అండు కో.
అనకాపల్లి: సివాజీ న్యూస్ ఏజన్సీ.
నెల్లూరు: సి. సుబ్బరావు అండు సన్సు.
భీమవరం: వంగల అచ్చుత రామయ్య, మేనేజరు, నెహ్రూ ఖద్దర్ స్టోర్సు.
గుడివాడ: శ్రీ శివరామ అండు కో.
తిరుపతి: వై. వి. సుబ్బయ్య అండు కో.

హిగిన్‌బాతమ్ స్టాలులవద్ద దొరకును.

ఇతరచోట్లకు ఏజెంట్లు కావలెను. వివరములకు దరఖాస్తు పంపుకొనుడు.

విషయసూచిక

త్రివర్ణచిత్రము

సత్ కాలక్షేపము

ఛాయా చిత్రములు

వివరములు

శ్రీమతి ఎజ్‌లిన్ ఒబెయసక్కర్ కన్య

సింహళద్వీపమునకు స్పీకరుగానుండిన శ్రీ ఒబెయసెక్కరిగారి కుమార్తె. సుప్రీము కోర్టులో క్రొత్తగా అడ్వొకేటుగాచేరినది. ఈమెయే సింహళములో ప్రథమస్త్రీ అడ్వొకేటు.

శ్రీమతి మునగాల విజయలక్ష్మమ్మగారు

నరసాపురం పోటీపరీక్షలో శ్రీయనమండ్ర కామేశ్వరమ్మ స్వర్ణపతకము నందినారు.

శ్రీమతి పి. సౌభాగ్యమ్మగారు

పై పరీక్షలోనే శ్రీ తివాదిదేవకీబాయి స్వర్ణపతకము నందినారు.

శ్రీమతి వల్లూరి జానకిమ్మగారు

పై పరీక్షలో మొదటియామెగ కృతార్థురాలై గృహలక్ష్మి స్వర్ణపతకమందినారు.

శ్రీమతి లలిత

చక్కగా నృత్యముచేయగల సతీమణి. ప్రస్తుతము అజంతాగుహాలలోని చిత్రములను చూచి కొన్నిభంగికలభ్యసించుచున్నది.

శ్రీమతి శ్రీరాం భాగీరథీగారు

కాంగ్రెసు తరపున చెంగల్పట్టుజిల్లా బోర్డుసభ్యురాలుగా ఎన్నుకొనబడినారు.

శ్రీమతి సితాహిమాలవిగారు

సుప్రసిద్ధ కాంగ్రెసుసేవకియగు సింధురాష్ట్రివాసి. కరాచికార్పొరేషను సభ్యురాలుగా నెన్నుకొనబడినారు.

శ్రీమతి ఆచంట సత్యవతమ్మగారు

నరసాపురం పోటీపరీక్షలో రెండవయామెగా కృతార్థురాలై శ్రీ యర్రమిల్లి శకుంతల స్వర్ణపతకము నందినారు. రాజమహేంద్రవరవాస్తవ్యురాలు. గృహలక్ష్మిపాఠకుల కీమె గద్యపద్యరచనలు పరిచితములగుచునే యున్నవి.

మాధవి



ఇది పుష్పసారములతో నిండియుండు ఒక నాజూకైన మంచువంటి పరిమళపదార్థము. ఈ మంచును కొద్దిగ వ్రేలితో తీసుకొని ముఖమునకు లేపనమును చేసికొనిన వెంటనే అది చర్మములో మాయమై ముఖమునకు కళ, కాంతి నిచ్చును. ముఖము స్ఫటికమువలె నిర్మలమగును. ముఖమున లేచు సోబి, మచ్చలు, మొటిమలు మొదలగువానిని మాన్పును. మరియు దీనిని ముఖమునకు పట్టించుకొనిన వెంటనే ముఖము చల్లగనుండి మంచు రాచుకొనినట్లుండును.

వెల బుడ్డి 1-కి 8 అణాలు.

కేసరికుటీరం, ఎగ్మూరు, మద్రాసు.



సత్కాలక్షేపము

శా॥ శ్రీలం గ్రాలుచునున్న నేఁడొడల నుత్సేకించి యత్యన్త శు।
ష్కాలాపంబులఁ బ్రొద్దుపుచ్చక మహాప్యాయంబులో సత్య వి।
ద్యాలంకారము లెల్ల గొల్లలుగఁ జేయన్ భారతామ్నాయ స।
త్కాలక్షేపము లేవు సేతురు సుమా కన్యల్ సుధీమాన్యలై ॥

వ॥ కృ॥ మూర్తి.

మార్చి 1935 గృహలక్ష్మి



శ్రీ విస్తారము సాంధ్రలోక వనితా సేవ్యంబు భవ్యంబు బ్రా
హ్మీ విక్రాంత మనంతమైన గృహలక్ష్మి శక్తి యాశాంతమై
మీ విద్యాబల వృద్ధి సేయుమసదా మీ కాయురారోగ్యను
శ్రీ విఖ్యాతు లొసంగుగాతయని యాశీర్వాదముల్ జేసెదన్.

వ॥ కృ॥ మూర్తి.

కృతజ్ఞత

సోదరసోదరీమణులారా!

కృతజ్ఞతాపూర్వకములగు మా యీ మాటలు చర్వితచర్వణములు కావు. ఇది మాకుఁ గర్తవ్యమును మీకుత్సాహకరము నైనవిషయము. సర్వవిధములమందమైయున్న ప్రస్తుతస్థితిలో మన 'గృహలక్ష్మి' మఱియొక నూతనసంవత్సరమును జూడఁగల్గుచున్నది యనుట యొకవిశేషము. ఆరునొకటి గడచినవి: ఇది యెనిమిదవయేఁడు వచ్చినది. ఇంత వఱకుఁ దాము సర్వవిధముల నెట్టిప్రేమాదరణములతో స్వాగతమిచ్చియున్నారో అట్టి ప్రేమాదరణములతోనే యికముందుగూడ నీ గృహలక్ష్మికి స్వాగతసౌభాగ్యము నొసంగుదురని నమ్ముచున్నాము.

మానినీమణులు లోకకళ్యాణమునకై యిటీవలఁ జూపిన యపూర్వత్యాగము సమిత వ్యయప్రయాసములు సాధ్యమైనంతవరకు గమనించి యీ మనగృహలక్ష్మి యెంతో విజ్ఞానము సంపాదించినది; యింకను సంపాదింప నువ్విళ్లూరుచున్నది. ఇంతేకాదు: భరతవర్ష

మునఁగల వివిధ నాగరకజాతులలోఁగల తారతమ్యమును బరిశీలించునపుడు మనయాంధ్రులుమిక్కిలి వెనుకఁబడియే యింకను బ్రాకులాడుచుండుట కొకవిధమగు వగపుగూడ వెలిబుచ్చుచున్నది! తన్నాదరింపఁగలవారు, నాదరింపవలసియున్నవారు వేనవేలున్నను అట్టివారేలకో యింకను ముందుకు రాకున్నారు!! అటువంటి యబలలకెల్ల మన యీ చిట్టిగృహలక్ష్మిని జూపించు బాధ్యత మీయందు లేదా!!

ఇఁక 'నీ యారునొక్క సంవత్సరముల నుండియు మీ గృహలక్ష్మి యేమిచేయఁ గలిగినది?' యని ధీరమతులగు కొందరడుగ వచ్చును. అక్కటా! యెన్నినక్షత్రములైనను అమావాస్యను పూర్ణిమగా మార్చఁ గలవా?! లేవు. తథాపి వాటికాన్తి సర్వదా ప్రయోజనకారియే యగుచున్నది. అట్టులే యీగృహలక్ష్మి దీనినిబోలు మరికొన్నియు నజ్ఞానాంధకారమునఁ బడియున్న పథికులకు మార్గదర్శకములే యగుచున్నవి కాని యూరక నుండ లేదు. ఐతే యెంతవరకనిన నింతవరకని చెప్పుటమాత్రము దుస్సాధ్యము.

వ్యాసరచనలయం దెందరెందరో క్రొత్త క్రొత్తవారు దర్శింపబడుచున్నారు. కేవల మృగ్యమైయుండిన వనితాకవిత్వ మిప్పుడు ప్రాయికమైనది. వంటయిండ్లముంగిటి సావడులలో బడియుండిన మహాలక్ష్మి సరస్వతీ పార్వతీ స్వరూపములు, నేడు బహిరంగ సభావేదికలపై దర్శనములిచ్చి లోకమును దరింపజేయ జొచ్చినవి. కాఁక్రమమున నాత్మబలమునుబొంది గృహలక్ష్మి యింకను నెంతైనఁ జేయఁగలదు. దయ యుంచెదరు గాక!!

సమస్తసన్మంగళానిభవన్తు!!

వీరచంద్రావతి

యశవంతసింహునిసేనలు అలంగీరు పాదుషాసైనికులు హోరాహోరి బోరుచుండిరి. మొగలులధాటికి రాజపుత్రు లాగజాలక వెనుదిరిగిరి. యశవంతసింహునిరాణియగు చంద్రావతి కోటబురుజుపైనుండి చూచుచు తన భర్తసైన్యముల యోటమికి సహింపక తాను సంగరమున కుఱికి శత్రుసేనలం బరిమార్ప గృతనిశ్చయురాలై పట్టణాభిముఖులై బరతెంచు రాజపుత్రసైనికుల సమరమునకరుగ ప్రోత్సహించుచున్నయది.

ఉ॥ భండనభూమి శత్రువులబట్టి వధింపగలేక యొక్కడో
క్కండుగ వెన్నుజూపియిటు కయ్యమునుండి తొలంగి ప్రాణముల్
మెండగు తీపిగాదలప మీమదులన్ మహనీయభారతా
ఖండుల పౌరుషోన్నతము గ్రాలదె భీరులె వెన్నుజూపగన్.

ఉ॥ చచ్చుటె నిక్కమెన్నటికి జావకమంచమునందు మ్రగ్గిపె
ల్లెచ్చినవ్యాధిచే కడుకృశించిరనన్ ఫలమేమి? శత్రులన్
జిచ్చరపిడ్గులట్లుగ నశింపగజేయుడు: జేయలేనినా
డచ్చుగ వీరస్వర్గము యథావిధి నేలగబొందులెండికన్.

ఉ॥ పందలవోలె నొక్కనికి బానిసలై భుజశౌర్యమేది రా
జ్యేందిరనిట్టు క్రూరమదినేల నరాతులకిచ్చి దీనులై
యుందురె భారతీయులన నొప్పునె మిమ్ముల మాతృభూమికిన్
జెందినపాటు గన్గొనుడిసీ సరివారలు నవ్వరే మిమున్.

ఉ॥ ఆజికిదప్పి శత్రువుల కాదలలొగ్గితిరేని మేమికన్
గాజులనూడ్చి కత్తులనుక త్తళముల్గొని వైరిసేనలన్
తేజమడంచి యీభరతదేశము కున్నతిగూర్చి హైన్దవ
స్త్రీజనశౌర్యము ల్దెలసి చేతులు మోడ్చగజేతు మీతరిన్.

క॥ చచ్చిన స్వర్గమొ జయముం
దెచ్చిన రాజ్యంబొ యెదియు దేల్పక కోటం
జొచ్చిన మిమ్మందర నిట
వ్రచ్చెద తరలుండు జయము వడయుడు వేగన్.

చిల్కపాటి సీతాంబ.

చుట్టుతిరిగిరావె నాచిట్టితల్లీ

స॥ కృ॥ మూర్తి

బండివాఁడొక యూరిముందరికి వచ్చుసరికి చీకటిపడినది. ఇదేసందని వాఁడు టోల్ గేటు తప్పించి బండిని తోలుకొని యూరిచుట్టు దిరుగ నారంభించెను గాని వాని కెక్కడ గూడ సందుదొరక లేదు. వాఁడు నట్లే యూరికి ప్రదక్షిణము చేయుచుండ తెల్లవారినది. వాఁడు రేయంతయు తిరిగితిరిగి తెల్లవారు సరికి మరల నా టోలుగేటుదగ్గరకే వచ్చెను. దీనినే ఘట్టకుటీ ప్రభాతన్యాయమని న్యాయవిదు లన్నారు.

ఈ న్యాయమే మన స్త్రీవిద్యా విషయమందు వర్తింపఁజొచ్చినది.

సమర్థతతో గృహలక్ష్మీత్వము నిర్వహింపగల శక్తిని గలిగింపఁజాలు విద్యావిధానము కావలయును గాని యీ ప్రకృత విధానము లన్నియు పనికిరావని పూర్వపద్ధతికే వచ్చుచున్నారు. ఔను! మన పూర్వులు తెలివితక్కువవారు కారు. ఎంతమాత్రమూ కారు. సంసారభారమంతయూ గృహిణుల తలలకే యెత్తినారు. అబలలగు నాయిల్లాండ్రా యతీతభారమును పరమానందముతో నిర్వహింపగల శక్తి వారికి గలుగుటకై యాత్మబలముండుట అత్యవసరము కాబట్టి పురాణపఠన శ్రవణములను ముఖ్యములుగ జేసినారు. ప్రతిపురాణ సంభూతికిని మూలాధారము స్త్రీయే కదా! సీతలేకుంటే రామాయణమే లేదు. అట్లే ద్రౌపదిలేకున్న భారతము సున్న. ప్రకృతిలోనున్న మహాశక్తుల కన్నిటికిని స్త్రీ స్వరూపములే యిచ్చినారు. శకుంతల: అమాయికమైన అకలంకప్రేమ స్వరూపమే. సత్యభామ:—మెత్తని కత్తి!! పార్వతి:—కుమారులను గాంచగలదు; పెంచగలదు; త్రుంచగలదు; సమయముపడిన తానుగూడ దగ్ధము కాగలదు! ఇట్లే సర్వత్ర ఇట్టి మహద్విషయ జ్ఞానము నుగ్గుపాలతో గూడ నాడుపిల్లలకు బట్టుచుండుట ఆర్యకుటుంబములయం దాచారమై యుండెను కదా! దానికి కదలిక వచ్చినది. ఇది యేనాఁడు భ్రష్టమైనదో ఆనాఁడే ఆర్యావర్త మొక యధోగతి బట్టినది.

అది వివరించుట గతజల సేతుబంధనము. సర్వవిధముల విచార్యమైనది ప్రకృతము. ఇప్పటికైన మన పెద్దలు ఇది తప్పని తెలిసికొన జూచుట గొప్పమేలునకే!

“నీవు ప్రకృతివి! సర్వసంసార మూలహేతువవు నీవే సుమా! నేను కారణమాత్రుఁడ”నని ప్రతిపురుషుడును స్త్రీ వ్యక్తికి బోధించి యామెయందు చెడియడఁగి మడఁగి యున్న యాత్మ బలశక్తుల నుద్రేకింపజేయుటయే నిజమైన విద్యాపద్ధతి. అంతేకాని

'శ్రీముఖము'



శ్రీమతి ఎజ్‌లిన్ ఒబేయుస్‌కర్ కన్య



యేవో పది పుస్తకములు చదివించివేయుట యెంతమాత్రము గాదు.

తానెంతో తనశక్తియెంతో తెలిసికోని యాడుది యగాధమైన సంసారసాగరము నీదగలదా—తరించగలదా? అట్లు తనకు తానే తరించలేనిది తన మగవానిని తరింపజేయుట యెట్లు? పలుకఁ గూడని భంగపాటులకు నిలచినది కావుననే ద్రౌపది మగలను మగవారనిపించి పొగరుబోతులను బుగ్గిలో గలిపించినది. అట్టి వీర వనితలు అట్టి వీరమాతలు నేడు కావలెను. స్త్రీ విద్యా విధానమున కిదియే పరమలక్ష్యమై యుండవలయునుగాని యడ్డాకులు కట్టుకొని బ్రతుకుమనుట కాదు. ఆపను లాడుదాని కెవ్వరూ నేర్పనక్కరలేదు. అట్టి వన్నియు నింటనే రాగలవు. ఇక మనకు గావలసిన యాత్మవిద్య పాఠశాలలలో నెంతమాత్రమూ చెప్పుటకు వీలులేదు. కాబట్టియే "చుట్టు...తల్లీ" యన్నట్లు మన పురాణ పంథయే శరణ్యము. అది ప్రస్తుత కాలము ననుసరించి కొన్ని నియమములకు లోబడి యుండవలెను. ఇక నితర పరిశ్రమల మాటయా?—అది మనము కనులార చూచిన కొన్ని సంగతుల స్మరించుకున్న చాలును—చెప్ప నక్కరలేదు. ఐనను స్థాలీపులాకన్యాయమున రెండు మూడు దృష్టాంతరములను చెప్పుకో వచ్చును. ఖరగ్‌పూరులోనున్న పంజాబీ స్త్రీలు—ఆవులను, గేదెలను పెంచి చక్కని పాలు, పెరుగు, వెన్న, నేయి, మజ్జిగల వ్యాపారము జేయుచున్నారు. వీ రచట లేకుండిన గతిలేదని చెప్పుట అతిశయముకాదు. మరియును ఈతాకులతో విసనకర్రలు, చాపలు సంచులు మొదలైనవి చేసి యమ్ముచున్నారు. ఇవి బహు నాజూకుగా నుండును. దేవదారు చెక్కలతో చిన్నచిన్న చేతిపెట్టెలను అత్తరు పెట్టెలనుజేసి రంగులువేసి విక్రయింతురు. ఇట్టి గృహపరిశ్రమ లింక నెన్నో యున్నవి. ఇవన్నియు వా రిండ్లయొద్దనే అన్యోన్యాశ్రయమువల్ల నేర్చుకొన్నవే కాని స్కూళ్లలో కాదు.

కాశీ యాప్రాంతములలో స్త్రీలే మూడువంతుల నేతపని చేయుచున్నారు. సరిగ చంకీపనులయందు వీరసమానులు. మిడ్నపూరులో స్త్రీలే మట్టిబొమ్మలు పాత్రలు మొదలగు గృహోపకరణములు చేసి విక్రయించుచున్నారు. ఓఢ్రదేశమున ఖర్చగుచున్న బియ్యమంతయు స్త్రీలు దంచి బాగుచేసినదే.

చెప్పవచ్చే దేమనగా దేశము సాధ్యమైనంత శీఘ్రముగా ముందుకు రావలెనంటే ప్రతి మగవాడును తన భార్యను సంతానమును గూర్చి శ్రద్ధవహింపవలెను. తాను నేర్చుకొనిదైన నింటిదాని కొక చేతిపని నేర్పుట లెస్స. ఇది గొప్పవృత్తి యిది కొంచపువృత్తి యను భేద మేమాత్రము లేదు. శరీరమందున్న రోమరాజి మొదలుకొనియున్న యన్నియు శరీరముయొక్క క్షేమమున కుపచరించుచున్నట్లే ప్రపంచమునందున్న యన్నివృత్తులును ప్రజాసంఘముయొక్క క్షేమమునకే వెలయుచున్నవి. ఇవి యన్నియును సమాన పవిత్రత గలిగియు

న్నవియే. మరి యివన్నియు ప్రజలతోఁడ బుట్టినవే. వీనికి యజ్ఞములనెడి యుత్కృష్ట నామము పెట్టబడినది. "సహయజ్ఞాః ప్రజాః" ఇత్యాది గీతవాక్యముల జూతురుగాక. స్వతః పవిత్రములగు నీ వృత్తుల రహస్యము నెరిగిన వారే విజ్ఞులు. ఇక జ్ఞానమనునది ప్రత్యేకమొక్కయాత్మను గూర్చి తెలిసికొనుటయే. ఇది నిరంతర గ్రంథపఠన శ్రవణముల వల్లనే కలుగవలెను. ఇట్టి జ్ఞానము పురుషులకుకంటె స్త్రీలకు వేగముగా బట్టుబడుట సహజమని పెద్దల యుద్దేశము. కాబట్టియే వారీ పురాణ శ్రవణము ముఖ్యముగా నాఁడువారిచే జేయించుచుండెడివారు. ఈ జ్ఞానము నార్జించుకొన్నారు కాబట్టియే యప్పటి నారీరత్నములు తమ బిడ్డలను సన్మార్గములయందు నడిపించి దేశమున కెంతో వన్నెయు వాసియు దెచ్చినారు; సర్వకాల సర్వావస్థలయందును తమ భర్తల ననుసరించి వారి కిహపరసుఖముల కూర్చినారు.

నేఁడుగూడ నట్టియిల్లాండ్రే కావలెనని కోరుచు మనము పలుమారు సీతా సావిత్రీ యని యట్టివారి పేళ్లను వల్లించుచున్నామే కాని యట్టివారిని తయారుచేయుట యెట్లో యనిమాత్రము యోచింపలేదు. మనము చదివిన యీచదు వట్టియోచనల బుట్టించుట కవకాశ మొదవించునదికాదు; కాబట్టి యిప్పుడు ముందుగా పురుషవిద్యావిధానము మార్పునొందవలెను; దానితోఁడనే స్త్రీవిద్యావిధానము దానంతటదేమారును. అప్పుడు గృహలక్ష్మి ప్రతిభావిశిష్టయై తనబిడ్డల నుత్తమపురుషులనుగా జేయుటకే తనకాల మంతయు వినియోగించును. అప్పు డామెకు తీరుబాటేయుండదు. సంసారచక్రమును నిరపాయముగా ద్రిప్పుటకుకంటె మంచియుద్యోగమేదని యామెయే చెప్పగలదు. కాబట్టి విద్యావిధానమును మార్పుచేయుట పురుషుల విషయముననే ముందుకావలెను. ఏలయన ఇతడుచెడి యామెను చెడగొట్టుచున్నాఁడు. కాని ఆపెచెడి యాతని చెడగొట్టలేదు. అందువలన ముందుగ నతఁడు బాగుపడెనేని యామెయు నావెంటనే బాగుపడ గలదనుట నిస్సంశయము.

పై హేతువునుబట్టి పురుషునకు మతవిద్య మొదటిది. వృత్తివిద్య తరువాతిది. ఈ రెండింటివలన నతడు జ్ఞానవిజ్ఞానముల సంపాదించి యనంతరమున వివాహితుఁడై భార్యను సహధర్మచారిణిగ జేసుకొని యజమానుడై, లోక సంగ్రహమునకు దోడ్పడగలఁడు.

నీ ప్రణయ రూపము

పోలుకొండ భద్రయ్యగారు

నీప్రణయరూపమే
నీప్రౌఢగానమే
సంజ కెంజాయలో,
సాంద్రతారుణిమములో,
నీలాభ్ర రుచులలో,
నిర్మలాంబువులలో,
నీప్రణయరూపమే
నీప్రౌఢగానమే

౨
గౌతమీలహరిలో,
గాలిచిరుతరగలో,
సికతాతలములలో,
స్నిగ్ధకుంజములలో,
నీప్రణయరూపమే
నీప్రౌఢగానమే

౩
ప్రసవసౌరభములో,
ప్రచలితాంబుదములో,
ఫుల్లకుసుమములలో,
పూర్ణేందు రేఖలో,
నీప్రణయరూపమే
నీప్రౌఢగానమే

౪
జలధరార్భటులలో,
చలితశంపాలలో,
చకితశార్వరులలో,
చనువిహంగములలో,
నీప్రణయగానమే
నీప్రౌఢగానమే

౫
పఠనకావ్యములలో,
ప్రణయగీతములలో,
రచితచిత్రములలో,
రజతతారాలిలో,
నీప్రణయరూపమే
నీప్రౌఢగానమే

౬
భయదకాననములో,
భ్రమరఝంకృతులలో,
శుకపికారవములో,
శూన్యలోకంబులో,
నీప్రణయరూపమే
నీప్రౌఢగానమే

౭
కన్నీటియేటిలో,
కనలుహృదయాగ్నిలో,
నిట్టూర్పుఝరులలో,
నిత్యవీక్షణములో,
నీప్రణయరూపమే
నీప్రౌఢగానమే

'వ్యాసఘట్టం'

కాకిముక్కుకు దొండపండు

క్రిష్ణశాస్త్రి లక్ష్మీపురం అగ్రహారంలోని పెద్దగృహస్థు. అతనికి సాలుకు అయిదువేలు రూపాయీలు భూములవల్ల రాబడి. సిరితో పాటు సంపదకుకూడా అతనికి లోపంలేదు. నలుగురు కుమాళ్ళవెనుక కడసారంకూతురు. రత్నంకుయిప్పుడు పద్ధాలుగోయేడు వెళ్లి పదిహేనోయేడు. శిష్టాచారంచేత రత్నంకు యెనిమిదోయేటనే పెళ్ళిచేశారు. అత్తవారు శ్రీరాంపురం వెంకటచయనులుగారి కోడలు. వారికి సాలుకు పదివేలు వస్తాయి భూములవల్ల; నరసింహం వక్కడేకుమారుడు. చయనులుగారు నరసింహంను అయిదువేలకు వరవిక్రయంచేశారు. శాస్త్రిగారు అయిదువేలు యిచ్చి రత్నంను నరసింహంకు వివాహం చేశారు. నరసింహంకు యిరవయియేళ్లు వెళ్లేయి; చదువు మూడోక్లాసులోనే పూర్తి అయిపోయింది. రత్నం నాలుగోక్లాసు ప్యాసయింది. యిప్పుడు తండ్రిగారివద్ద సంస్కృతం చదువుకుంటూంది. రఘువంశం పూర్తికావచ్చింది. శాస్త్రిగారి కుమాళ్లు నలుగురూ వంశీతులే. వీరి నెవ్వరినీ శాస్త్రిగారు అమ్మలేదు. మనకున్నది చాలదాఅని అతని వుద్దేశం. యిందుగురించి శాంతమ్మ పట్టుపట్టలేదు. అందువల్ల శాస్త్రిగారు ధన్యులయారు. రత్నం పెద్దదయి యేడాదయింది. నక్షత్రం మంచిదికాదని వకయేడు విడిచి పెట్టేరు. మొన్న ఆస్వీజంలో శాంతిపారెలు శాస్త్రిగారి యింటివద్దనే జరిగాయి. ఈ సంక్రాంతిపండుక్కి నరసింహంను శాస్త్రిగారు తీసుకువచ్చారు. భోగీనాడు రాత్రిభోజనాలయాయి. అంతా సావిట్లో కూర్చున్నారు. రత్నం రఘువంశం శ్లోకాలు చదువుతూంది శాస్త్రిగారు బోధపరుస్తున్నారు. కుమాళ్ళ సందేహాలని శాస్త్రిగారు తీరుస్తున్నారు. విద్యాగోష్ఠి జరుగుతూంది. నరసింహంకు యీ గోష్టియేమీ నచ్చలేదు. కునుకుపాట్లతో కొంతసేపు వూగి వెళ్లిపోయి పడుకున్నాడు. అల్లుడు గదిలోకి వెళ్లిపోయిన కొంతసేపటికి "కాకిముక్కుకి దొండపం"డంది శాంతమ్మ. దొంగ నిద్దరలోవున్న అల్లుడు వినకపోలేదు. తెల్లవారుజామున యెవరికీ చెప్పకుండా యింటికి పారిపోయాడు. కారణం అంతా గ్రహించుకున్నారు. శాంతమ్మ చాలా నొచ్చుకుంది. "చెయ్యికాలిన తరువాత ఆకులుపట్టుకున్నట్టు". నోరు జారిపోయింది. అత్తిగారు ఆడినమాట తల్లితో చెప్పేడు నరసింహం. వియ్యాలవారికి అమితాగ్రహం వచ్చింది. రత్నాన్ని అత్తవారు తీసుకు వెళ్ళలేదు. పిలవందీ యోలాగా అని శాస్త్రిగారు రత్నాన్ని పంపలేదు. "కాకిముక్కు దొండపండువిప్పి చిలకముక్కుకి కట్టుకొం"డని అనుగ్రహించారు అత్తవారు. ఇది కథోకల్పనో అని వితర్కించకండా యీ ఆపదనుంచి రత్నం యేలాగు విముక్తి కాగలదో ఆ వుపాయం నాసోదరీమణులు వూహించి తమతమ వూహాలను 'గృహలక్ష్మి'కి తెలుప ప్రార్థితలు

భాస్కరభట్ల వెంకటరమణమ్మ

ఆత్మకథ

బి. తిరుపతయ్యగుప్త

యం. రామసుబ్బయ్య శ్రేష్ఠి.

(ఒకానొక స్త్రీ కరుణా కథ.)

(హిందీస్వరాజ్య 8-1-35 నుండి అనువాదము)

[* యీకథ కల్పితముకాదు. నిక్కముగా జరిగినదియే. ముక్కుపచ్చలారని పసిపాపలను, ధనాశాపరులను తలిదండ్రులొనర్చు అపరాధములను, యుక్తవయస్సునందలి కామాంధకారముచే మంచి చెడ్డల రయక బాలవితంతులుపడుపాట్లును హిందూధర్మ సంరక్షిణీ సభవారొనర్చు అపారసంఘసేవయు నీ జీవిత చరిత్రవల్ల వెల్లడియగుచున్నవి. యిందువల్ల ధనాశాపరులగు తలిదండ్రులును, యవ్వన మదాంధులగు బాలవితంతువులను, పుండీవంతఃరకు గోరిగి తదుపరి హేయముగా చూచు కోడెగాండ్రును బుద్ధి తెచ్చుకొనుటయేగాక వేనవేలుగా యితరమతమందు కలయుచున్న నిస్సహాయులగు సోదరీమణుల నాదరింప సమకట్టు హిందూధర్మ సంరక్షక సంఘవిధానముల ననుసరింప ప్రార్థించుచున్నాను.]

మునుముందు నేను నాతండ్రినే దోషిగా తలచుచున్నాను. నే నెప్పుడు జన్మమొందితినో అప్పటినుండి నాతండ్రి తన జీవితమును సుఖముగా సాగించుచుండెను. నేను వారిపుత్రికను. అయితే వారు నన్నొక బంగారుతునకగా భావించుచుండిరి. నాలాలన పాలన బహుశ్రద్ధగా చూచుచుండిరి. తవదరిద్ర దశయందుకూడా నన్నుగురించి చాల కర్చుపెట్టిరి వారు: అయితే తండ్రిగారి లాలన పాలన యంతయు సంతానాపేక్షవలన కాదు. కొంతకాలమునకు నాకీ విషయము తెలిసినది. పైకము తీసుకొని వారు నన్నె వరికో విక్రయింప సిద్ధపడుచుండిరి. నా తల్లి ఏమి చేయగలదు. హిందూ సమాజమున కుటుంబవ్యవహారములలో స్త్రీకి పురుషునియెదుట ఏలాటి అధికారము లేదు. మరియు తల్లికూడా ద్రవ్యాపేక్షలో మునిగి యుండెను. హా! యెప్పుడు నేను పదవయేట నుంటినో అప్పుడే నా తండ్రి నా వివాహతంతు ముగించెను. రెండవమాసముననే నేను విధవనైతిని. ఎప్పుడు 16-17 సంవత్సరముల వయస్సుదాని నైతినో అప్పుడు నేను విధవనైతినిగదా యని తెలుసుకొంటిని. విధవశబ్దమునందలి యర్థమును గ్రహింపగల శక్తి అప్పుడు నాకు కలిగినది.

గులాబ్ అను నొక యువకుడు నన్ను న్యాయమార్గమునుండి తప్పించెను. నిష్కళంక జీవితమును కలంకపెట్టుటయే గాక అతను నన్ను గృహము నుండి వెలికీడ్చెను. నావద్ద రూ. 6000 విలువచేయు నగలుండెను. నేను కర్బాబటి రాజ్యమందలి గ్వాలియర్ ప్రాంతమందలి బోటియా యను గ్రామమునకు తేబడితిని. ఏడుమాసము లచ్చటనే గడిపితిమి. తదుపరి మేము కరగోనా వెడలిపోతిమి. అచ్చట నొక అద్దెయింటిలో రెండున్నర సంవత్సరము లుంటిమి. యీ రెండున్నర సంవత్సరములు గులాబ్

ఏమియు సంపాదించలేదు. నా సొత్తులనమ్మి తినుచుంటిమి. అన్నియు అమ్మినతరువాత గులాబ్ నన్ను యిందూరుకు తీసుకవచ్చెను. యిచ్చట మా పొట్ట నింపుకొనుటయే కష్టమని తోచగా గులాబ్ నన్ను నజమహమ్మద్ అనునొక ముసల్మానుకు రు. 1500లకు విక్రయించ తలంచెను. యీమాట యిరుగుపొరుగు వారినుండి వినబడితిని. నేను గులాబ్‌తో యీవిధముగా విన్నవించుకొంటిని. "నీవు నన్ను ధర్మ విరుద్ధునికి అమ్మకుము. నేను స్వయముగా వెళ్లి పోవుచున్నాను. మరియు యెక్కడైనను ఏదో యొకవిధముగా నాజీవితమును గడుపుకుందును." గులాబ్‌కు రు. 1500ల ఆశయుండెను. అందువల్ల నన్ని కడు విడువకుండెను. మాయిద్దరియందు తగవుకలిగెను. ఆ తగవునందు అతడు నాపై చౌర్యమాపాదించి నన్ను బందినిగా జేసెను.

నేను రెండుమాసములు కర్గోనా జైలునందు గడపితిని. అక్కడినుండి విడుదలకాగానే దిక్కులేని పక్షివలె తిరుగుచుంటిని. కడకు ఆ గులాబ్ చరణమే పట్టవలసివచ్చెను. తిరిగి మేము మండలేశ్వరము పోనాలోచించితిమి. అక్కడ కర్చులకు ఏమి లేకుండుటచే నా కాలియందలి వెండికడియములమ్మి మండలేశ్వరమునుండి కొద్దిదినములకు యిందూర్ చేరితిమి. మేము బోలియా సంస్థానమువారి సత్రముందు విడిది ఏర్పరచుకొంటిమి. అక్కడ గులాబ్ రెండుమూడు మాసములు హల్వాటు అను వారివద్ద నౌకరు కుదిరెను. తరువాత వాని కాలియందు వాని కురుపు లేచెను. తిరుగుటకు శక్తి చాలకుండెను. నేను బండారి మిల్లు ముందునున్న జానకీ సేటుగారి బంగ్లాకు ప్రతిదినము పనికి పోవుచుంటిని. ఆరుమాసములవరకు పనిచేస్తూ గులాబ్‌ను యం. టి. ఆస్పటల్‌లో చికిత్స చేయించుచుంటిని. నేను రాత్రిపగలు చేయు పరిచర్యవల్ల గులాబ్‌కు నెమ్మతించెను. కొద్ది దినములకే నేను కాయిలాపడితిని. నా కాలియందు వ్రణమయ్యెను. నేను హాస్పటల్ యందు చేర్పబడితిని. ఆపరేషన్ కూడా చేయబడితిని. ఒక్క నెలవరకచ్చట నే యుంటిని. యీ వొక్క నెలలో గులాబ్ కడప మందునకైన విచారించినవాడు కాడు. ఒక్క దినము వచ్చియుండెను. కుశలమడిగెను. వెంటనే ఐదునిమిషములకే వెడలిపోయెను. నేను నిమీలిత నేత్రములతో నల్లే చూచుచుంటిని. కన్నీరెటుల పుష్పాంగునో యిపుడు తెలుసుకొనగలిగితిని. కంటికి మంటికి నేకధారగా నేడ్చితిని.

నేను హాస్పత్రి భోజనమే పుచ్చుకొనుచుంటిని. అపుడపుడు బమ్మా అనువాడు అన్నమిడుతూ నా కుశలప్రశ్న లరయుచుండెను. నేను బాగుపడగానే బమ్మా మహమ్మదీయుడని తెలుసుకుంటిని. అంతవరకు మహమ్మదీయుని చేతి అన్నము దినుచుంటిని. ఆరోగ్యవంతురాలనైన పిమ్మట ప్రతనియమము సారముగా ప్రాయశ్చిత్తము జేయించుకొంటిని. తిరిగి ఛత్రమున ప్రవేశించితిని.

గులాబ్ కూడా ముగ్ధయుండుట గాంచితిని. అతనికి భోజనమునకుకూడా జరుగుటకు కష్టముగా నుండెను. గులాబ్ నన్ను తిరిగి పనియందు ప్రవేశపెట్టుటకు తొందరించెను. నేను నా అశక్తతను కనుబరచుచూ నీవిధముగా మొరబెట్టితిని. "గులాబ్ నేనీ దశయందెటుల నౌకరికి పోవుదును." అని. నా దీనాలాపము లా గులాబ్‌నం దేమియు పనిచేయజాలక పోయెను. మరియు నాతో జగడమునకు మొదలుపెట్టెను. మే మానాడంతయు కొట్లాడుచుంటిమి. గులాబ్ రాత్రియందు గదినంతయు వెదుక నారంభించెను. నేను మేలుకొనియే యుంటిని. గాని నిద్రించునట్లు నటించుచుంటిని. ఆత్మరక్షణార్థమై మనోబలము చేతనే నా రాత్రియంతయు గులాబ్‌నకు దొరకక పరుగెత్తితిని. తెల్లవారగనే రిపోర్టుచేయుటకు కొత్వాలువద్ది కెళ్లితిని. అచ్చట చాల జనము ప్రోగైరి. ఆ జనమందు బమ్మాకూడా నుండెను.

నేను రిపోర్టు వ్రాయించి పోవుచుండగా బచ్చు నా వద్దికివచ్చి "యిక నీవు హిందూసమాజము నాదరణలేక పోయెను కదా? యిక నీవెందుకు యిస్లామందు చేరకూడదు?" అనెను. మరియు "నేను నిన్నొక పల్లెత్తుమాటకూడా యనను" అనెను. నేను ప్రతిమవలె బచ్చువెంట నడచితిని. వాడు లతీఫ్ యను మహమ్మదీయుని యింటికి నన్ను తీసుకపోయెను. ఆ యింటియందు మరియం అను మహమ్మదీయ యువతి యుండెను. "నిన్నిక హిందూమతమునందు చేర్చుకోరుకదా? యిక నెందులకు యిస్లాం మతమునందు చేరకూడదు." అని యామె నన్నడిగెను.

ఇటు లనుచు నాపై నాముందు కొన్ని తినుబండారము లుంచెను. నేను తినుట కంగీకరింపలేదు. ఆదేయింటిలో నేను స్వతముగా వొండుకొని తినుచుంటిని. లతీఫ్ నావంటపనికై వొక సిక్కు బాలుని నియమించెను. నేనొక పదిదినము లచ్చటనే యుంటిని. ఒకదినము నేను దైవప్రార్థన వింటిని. "దానము చేయుండి. దక్షిణలివ్వండి గ్రహణవిడను" అను శబ్దముల వినుచుంటిని. కొందరు స్త్రీలు స్నానముకై ఏగుచుండిరి. నా హృదయమునకొక యూహ పొడచూపెను. నా కేసరములు నిక్క బొడుచుకొనెను. నా నరకజీవనముపైన కన్నీరు ప్రవహింపజేసితిని. "హా! దైవమా ఆ యధర్మపరుడు నన్ను నా తల్లినుండి వేరుచేయకుండినచో యీ జీవనమున కన్న యావైధవ్యమే బాగుండును కదా? నివాసయోగ్యమగు పట్టణమున కన్న నిర్మానుష్యమగు అరణ్యమే మేలు కదా?" యని తలపోసితిని.

మూడుదినములకు చూచితిని కదా హిందూధర్మ సంరక్షిణీ సంఘసభ్యులు కొందరాగృహము ప్రవేశించి నన్ను విడపించుకొని పోయిరి. నాదరఖాస్తు మంజూరు కాబడి తోడ్చువారు నన్ను విడుదల జేసిరి. యింతవరకును నేనా హిందూధర్మ సంరక్షిణీ సభయందే యున్నాను.

గడచిన సోమవారము తే 31-12-34 దీన శ్రీయుత, హెచ్. సి. బటియా, నిమచ్ గ్రామనివాసికిని నాకును పరిణయమయ్యెను.

శ్రేయాన్ స్వధర్మో విగుణః
పరధర్మాత్ స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయః
పరధర్మో భయావహః ॥

స్త్రీ విద్య

జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు, ఎం.ఏ; బి.ఎల్.

భారతస్త్రీల పూజామందిరమున నుండ వలయు దేవి సౌందర్యసందీప్తమైన భారత సభ్యతకాని, వికృతరూపుఁగల నేఁటిపాశ్చాత్యనాగరకతకాని పూతభారత స్త్రీహృదయమున సంస్కరణమనుపేరిట కూడని తలఁపులు కొన్నిచేరి పడమరందు పల్వుర ర్భాగినులు పడినపల్లమందు విచక్షణ యెఱుఁగని సోదరీమణులను కూల్చుటకు సిద్ధపడుచున్నవి. అవసరమగుపట్ల, సంస్కరణము తప్పకకావలెను. కోతకత్తి తగులవలసినది కంతమీఁద—మఱి కురుపుమీఁద. ముక్కుకోయు సంస్కరణము, వికృతపుఁబ్రదుకీచ్చు పిశాచము.

అవిద్యకు అహంకారము చెలికత్తె. ఈ రెంటినుకలిసి దేశచరిత్రలందు నెత్తురును గ్రుమ్మరించుట విజ్ఞానులెఱుఁగుదురు. వీనిని పోఁద్రోఁలుట మాటలలోనిపనికాదు. ఎదుటి సద్భావమును బోనులో నిలిపియైనను, నిజమునుకన్గొనుట కివి యిచ్చగింపవు. న్యాయవాదియైన నిరంకుశత్వమును వాడిగల వాదనముతో తునియలుచేయవచ్చునుగాని నిరంకుశత్వమే న్యాయమూర్తియై, ఉన్నతాసనముపై నాసీనమగునేని, దానినెదుర్కొనుట జయమునకు చెఱుపుఁదెచ్చును. వినీతమైన వేఁడికోలునకు చెవియొగ్గనిచో, వికృతభావములు అడఁలుపుట్టించును.

ఇట్టియుపద్రవము లింకను స్త్రీయుద్యమాంగణమున పొడసూపకుండుట ముదావహము. భారతరమణుల ప్రకృతి, ప్రత్యేకమైనది. దుడుకుఁదూహాపై నిది యెఱుకనొల్లదు.

అధునాతనభారత సంస్కరణోద్యమమునకు పుట్టిల్లైనది వంగరాష్ట్రము. సారస్వతమందును, దైనికజీవనమందును సంస్కరణము నారాధించి, తన యారాధనముకతన చాల యిబ్బందులకు రొమ్మొడ్డినది సుప్రసిద్ధ ఠాకూరు కుటుంబము. రవి ఠాకూరుభావములు రవిప్రభలట్లు నేఁడైదుఖండములందును వెలుఁగొందుచున్నవి. ఈకవీంద్రునిపైఁగల వాత్సల్యము నిటీవల మదరాసుమహిళామణులు వ్యక్తీకరించిరి. సహజభారత సభ్యతాకల్లోలిని రవికవి పలుమాఱు కీర్తించినాఁడు. పశ్చిమభూములందు పైశాచిక నృత్యమొనరించు వికృతపద్ధతుల నీతఁడు గర్హించినాఁడు. స్వీయదేశమునఁ బొడఁగట్టిన దురభ్యాసములపై తీక్ష్ణదృక్కులు సారించినాఁడు. స్త్రీవిద్య తగదనువారి దుర్నయమును రవీంద్రుఁడు తునియలు చేసినాఁడు. స్త్రీపురోభివృద్ధిని గుఱించి ఈ విజ్ఞానభాస్కరుఁ డేమనినాఁడో సోదరీమణులెల్లఱు ఎఱుఁగుదురో ఎఱుఁగరో! పురుషప్రకృతికి స్త్రీప్రకృతి వేఱని రవి యనినాఁడు. స్త్రీకర్త

వ్యము ప్రత్యేకమైనదని ఆతనితలంపు. స్త్రీ స్త్రీయుద్యే యుండి, ఆ పురుషుని జూచి, 'కోతి యనుకరణమునకు' దిగరాదని ఆతఁడు పలికినాఁడు. గృహలక్ష్మియై అనురాగమరీచి గుచ్ఛశిఖల నల్దెసల నామె సాకింపవలెనని పృథుకవి యనినాఁడు. రవికవి పల్కులపై శుభాక్షతలు చల్లిన పాశ్చాత్యు లనేకులు న్నారు. వీరిలో సర్ ఫ్రాన్సిస్ యంగ్ హజ్ బెండ్ ఒక్కఁడు. సోదరసోదరీమణు లాతని వాక్కులను పరికింతురుగాక.

"Tagore looks upon woman as different from man and does not therefore press her equality. Her sphere is another. And he would have her remain woman and not ape man. But he attacks the injustice which would regard her as unfitted for education. He only thinks that her true field is the home, where she can be the centre of love and inspiraion. And he himself, in that wonderul home-circle of the great Tagore family, was greatly encouraged and inspired by the elder brother's wife" (Vide: "Dawn in India" By Sir Francis Younghusband).

భారతవిజ్ఞానమును కొంత చవిఁజూచిన ఈ మనీషి యభిప్రాయమెట్టిదో సోదరసోదరీమణు లచిరములో నెఱుంగఁగలరు.

సింగారములు

తిలక మేటికి లేదు తిలకసీతిలకమ, పువ్వులు దుఱుమవా పువ్వుబోఁడి
కస్తూరి యలఁదవా కస్తూరికాగంధి, తొడవులు తొడువవా తొడవు తొడవ
కలహంస బెంపుదే కలహంసగామిని కరము జదివింతె కీరవాణి
లతలబోషింతువా లతికాలలితదేహ, సరసినోలాడుదే సరసిజాక్షి

మృగికి మేతలిడుదె మృగశాబలోచన,
గురుల నాదరింతె గురువివేక,
బంధుజనుల బ్రోతె బంధు చింతామణి,
యనుచు సఖులనడుగు నచ్యుతుండు ॥

భాగవతం.

అయ్యో పాపం!!!

'మంచినీళ్లయినా యివ్వని మాయసంఘం'

"శునిచైవ శ్వపాకేచ పండితాః సమదర్శినః"

ఆర్యా! నమస్కారములు. ఈకథ స్వానుభవముతో వ్రాసిన 'అస్పృశ్యతా పాపము'నకు సంబంధించినది. నేటివరకు అమలులోనున్న ఆచారములచే మాకు అక్కడక్కడా గలుగుచున్న అవమానాగ్ని హృదయము దహించి వేయగా ఇది వ్రాసితిని. నేనొక హరిజనయువతిని.

అవి మంచిరోహిణిగాడ్పులు. పగలు పదిగంటలు దాటితే రైళ్ళలో ప్రయాణంచేస్తూన్న ఫస్టు సెకండు క్లాసు ప్రయాణీకులు కూడా హడలిపోయే రోజులవి. ఆకాశాన్నుంచి చండభానుడు నిప్పులు గ్రుమ్మరిస్తున్నాడు. ఆమండుటెండలకి వృక్షాగ్రాల నివసిస్తూన్న ఎన్నో గబ్బిలాలూ పక్షులూ విగతజీవులై నేలబడి పోతున్నాయి.

కలిగినవాళ్లు వట్టివేళ్ల తడకల్లో ఐస్‌క్రీమ్ పానం చేస్తూ చలువపన్నీరూ మంచిగంధమూ, పూసుకుంటూ హాయిగా మేడల్లోనుంచి బయటకు తొంగి చూట్టానికైనా అవసరంలేని మంచిరోజులవి. ఇక గుప్పెడి పొట్టకూటికి ఎండనక, వాననక నానా బాధలూ పడుతూండే పేదవాళ్ళసంగతో?—

2

ఇల్లాంటి భయంకరపు రోజుల్లో బయలుదేరారు. అన్నపూర్ణా భాస్కరులు-హరిజనయువతీయువకులు-దంపతులు, చాలాదూరాన్నున్న వూళ్ళో అన్నపూర్ణ పుట్టింటివద్ద తల్లి విషజ్వరంతో ప్రమాదంలో వున్నట్టూ-ఏకపుత్రికైన అన్నపూర్ణను చూట్టానికి అస్తమానాలు అలాపిస్తూన్నట్టూ వుత్తరంరాంగానే తొందరగా బయలుదేరారు.

చివుకూ చింతావల్ల తెల్లవారి 6 గంటలకి కాస్త కాస్త చద్దిగంజి త్రాగేరో లేదో పాపం! తొందరగా ప్రయాణం సాగించారు. వెళ్లవలసింది బహు దూరం. బారెడు ప్రొద్దెక్కిందో లేదో, అప్పుడే వేడి గాడ్పులు విసిరి విసిరి తోలుతున్నాయి. రైలుమీదో మోటారుమీదో వెళ్ళొచ్చుగాని, ఏపూటపాటు ఆపూట పాపాటుకే చాలక బాధపడుతూన్న యీ హరిజనదంపతులకి ఆసుఖమెల్లావస్తుంది. వాళ్ళకే భాగ్యమూ లేదు. ఉన్నదల్లా ఒకళ్ళనొకళ్ళు ఎప్పుడూ విడిచివుండలేని అద్వితీయ ప్రేమభాగ్యమూ ఏదో ఒకమాదిరి ప్రపంచజ్ఞానం తెలిసికోదగ్గ అయిదో క్లాసువరకూ చదువుకున్న విద్యాభాగ్యమూ తప్ప.

3

అప్పుడే యించుమించు పది పదిహేను మైళ్ల వరకూ నడిచొచ్చారు. మార్గమధ్యంలో అక్కడక్కడా వడదెబ్బకు ఆలసిసొలసి పడునిస్తూన్న ఒకళ్లిద్దరు అభాగ్యపు పాంథుల్ని చూచి జాలిపడుతూ అన్నపూర్ణాభాస్కరులుకూడా అలసిపోయారు. చెమట యిద్దరిగుడ్డల్నీ తడిపేసింది!! క్రిందకాళ్లూ పైననెత్తీ మండిపోతున్నాయి.

మొగాలు కందగడ్డలై పోయాయి. నాలుకల మీద తడిలేదు. గొంతెండుకపోయింది. నీడా— నీళ్లూ వీటికోసం తహతహ లాడిపోతున్నారు. గ్రుక్కెడు మంచినీళ్ళున్న గుంటకోసం అటూ-యిటూ వెదుక్కుంటూ నడుస్తున్నారు.

౪

బాటప్రక్కనే పెట్టించారు చల్లని చలివేంద్రం దగ్గరవున్న వూళ్లో కరణాలందరూ కలసి పుణ్యం వస్తుందని. నిమ్మరసం గలిపిన చల్లని మజ్జిగతో నిండి వున్న బానలు వరుసలుదీర్చి పందిట్లో పెట్టివుంచారు. దగ్గరగావున్న బల్లమీద తళతళలాడుతూ పది పన్నెండు గ్లాసులున్నాయి. పుల్లనిమజ్జిగ కంపు దూరాన్నుంచివస్తూన్న తృషాతురుల్ని ఆహ్వానిస్తూంది. ఎదురుగావున్న యింకో పందిట్లో తాటాకుల చాపలు పరిచివున్నాయి పథికులు కూర్చుని మార్గాయాసం పోగొట్టుకుంటానికని. వచ్చినవాళ్ళు తృప్తి దీరా దాహం త్రాగగానే ఒక్కొక్క పిసరక్ర చేతికిచ్చి కూర్చుంటున్నాడు—చలివేంద్ర నిర్వాహకుడు, కుండబొజ్జా—యజ్ఞోపవీతమూ—విభూతి పెండికట్లూ—అతడు బ్రాహ్మడే.

దూరాన్నుంచి ఇదంతా చూచారు. అన్నపూర్ణ ప్రాణం లేచివచ్చినట్లయింది వాళ్ళకు. పరమసంతోషంతో దగ్గరగావచ్చారు. నోటమాటలు స్ఫుటంగా "ఎవరుమీరులే?" అన్నాడు బ్రాహ్మడు. ఈమాట వినగానే నడుము విరిగినట్లయింది భాస్కరుడికి. "మాలాళ్ళమండీ" అంది హీనస్వరంతో అన్నపూర్ణ. "చాలుచాలే ప్రక్కకు తప్పుకుని మరీ మాట్లాడండి!! దారికి అడ్డంలెండి గొప్పగొప్పవారు వచ్చిపోతున్నారు. ఇక్కడ మాలముండోళ్ళ? దాహమిచ్యురు. మాకు మైలగాదూ మీకు నీళ్లోస్తే!! పందిరి తాక పోకండి" అన్నాడు భీకరంగా బ్రాహ్మడు.

"గంటగ టకీ, 'కాఫీ టీ'లూ— 'సోడా లైం జూస్'లూ, త్రాగుతూ, కారులో కాలు క్రింద పెట్టిందేతడవుగా, గొడుగునీడల్ని నడచేవాళ్ళందరికీ, పిలిచి బలవంతంగా—దాహమిచ్చేకంటే, మాబోటి నోరెండి ప్రాణాలు పోతూన్నవాళ్ళకిస్తేనే మీకు రెక్కువ పుణ్యంగాదా బాబూ—గ్రుక్కెడు—" అంది అన్నపూర్ణ కంపితకంఠంతో—

"నోరుముయ్యి. ఇక్కడ మాట్లాట్టానికి వీల్లేదు. మీవంటి చండాలవాళ్లకోసం పెట్టిందిగాదిది!! అల్లా వూళ్లోకిపొండి—పొమ్మంటేపోరేం—బుద్ధిలేదూ మీకూ" అని కసురుతూ గద్దించాడు బ్రాహ్మడు, నిలబడ్డానికేనా వీల్లేకుండా—

మొగాన్ని అర్ధణా కాసంత కుంకుమబొట్టూ—ఎర్రటి పట్టుచీరా— చేతినిండా గాజులూ— మెళ్ళో పట్టెడు మంగళసూత్రాలూ— ఎత్తుపీటమీద కూర్చుని వుంది—బ్రాహ్మణముత్తైదువ—చల్లని మంచినీళ్ళ గంగాళం ముందుపెట్టుకుని, అగ్రహారపు పెద్దవీధి మొదట లోగిట్లో. ప్రతియేటా వేసంకాలం నాలుగునెల్లూ, ఆయిల్లాలు తనలోగిటిముందువలో అడిగినవాళ్లకు లేదనకుండా శుద్ధిదాహమిస్తూవుండటం రివాజు

ఊళ్ళోకేనా వెళ్లి తనివిదీరా దాహము త్రాగుదా మనుకుంటూ—పెదిమలు చప్పరించుకుంటూవచ్చి చేరుకున్నారు యీ మొదటయింటికి—అన్నపూర్ణా భాస్కరులు. వీధిగుమ్మంలో నిలబడి "గుండె ఆరుకుపోయింది గ్రుక్కెడు మంచితీర్థము యిప్పించమ్మా!" అని కేకేశాడు భాస్కరుడు.

చెంబులో నీళ్ళూ— గ్లాసూ పట్టుకుని తొందరగా ఈవలకువచ్చింది. "ఎవరుమీరు నాయనా—అగ్గిగొట్టి అలసిపోయినట్టున్నారూ" అంటూ ఎంతో ఆదరణగా దగ్గిరికొచ్చిందాయిల్లాలు—

మంచినీళ్ళు దొరికాయిగదా అనేఆనందంతో— "మాలాళ్లము తల్లీ—యిల్లాపొయ్యించండి" అంది ఆప్యాయంగా—అన్నపూర్ణ.

ఆమాటవినగానే చటాలునవెనక్కితగ్గి "ఏమ్రా! ఇంత మోసం చేశారూ!!—మాలచచ్చివాళ్లమని ముందే చెప్పవొద్దూ? — ఇది అగ్రహారమనుకున్నారా— మరోటా? ఎంతవిడ్డూరం వచ్చిందర్రా!!—పాడు కాలం! పోపొండి! ఇక్కడెక్కడా నీళ్లుదొరకవు— ప్రక్కవూరికిపొండి !!—" అని గ్రుక్కతిప్పుకుండా అనేసి, చటాలున తలుపుమూసి లోనికిపోయింది. నిలువునా చచ్చిపోయి ముందుకు బయలుదేరారు— భాస్కరదంపతులు.

౫

"ఈవేళ పెట్టనిరోజా గాబోలు, పురిసెడి మంచినీళ్లే కరువయ్యాయి" అంది మెల్లగా అన్నపూర్ణ. "అ

"మాటలేమీ నేనొప్పుకోను:— పెట్టనిరోజులనీ-పూర్వకర్మఫలితాలనీ, యీదొంగవేదాంతాలన్నీ మనకోసమే కల్పించారీ భాగ్యవంతులంతా-మనరక్తమాంసాలన్నీ బాగా పిండుకుని, మనకు మంచినీళ్ళైనా దొరక్కుండా చేస్తూన్నందుకు, మనము నోరుమూసుకుని వూరుకోడానికి!! యిల్లాంటి పిచ్చిమాటలు నమ్మబోకు అన్నపూర్ణా" అన్నాడు భాస్కరుడు.

ఇల్లాగే యేమేమో గొణుక్కుంటూ, మొగాలు వ్రేలవేసుకుని ఓపికలేక-వకళ్ళ చేయివకళ్ళు పట్టుకుని నడుస్తున్నారు. వేడిగాడ్పులకు ప్రతియింటితలుపులూ మూసివున్నాయి. ఎవ్వరినేనా గ్రుక్కెడు మంచినీళ్లు అడుగుదామని మెల్లగా నడుస్తున్నారు.

మేడపై అంతస్తుమీదున్న విలాసిని, వీధంట వెళుతూన్న మాలదంపతుల్ని కిటికీగుండా చూచింది.

"ఎవ్వరో చాలానీరసంగా గాడ్పులలోబడి నడుస్తున్నారు— పార్వతీపరమేశ్వరుల్లాంటి దంపతుల్లాగున్నారు. ఈరోజు అతిథి పూజాభాగ్యమన్నా మనకు దక్కుతుంది-అల్లా వెళ్ళి వారిసంగతి కనుక్కొని యిటు తీసుకరారా" అని చెప్పిపంపిం దావిలాసిని- ఎంతో జాలితో నౌకరిని.

నౌఖరువచ్చి సంగతంతా తెలిసికొన్నాడు. 'మైల మైల' అని అరుచుకుంటూ పరుగెత్తి యజమానికి మనవిచేశాడు. ఆవిడ మండిపడి "నేనుపుట్టి బుద్ధి తెలిశాక అగ్రహారపువీధుల్లో మాలమాదిగాళ్ళు నడవటమే చేసెరగను-పైగా మంచినీళ్లే కావాలన్నారూ, వాళ్ళు? విపరీతంగావుందే?—ఒరే! ఛప్పున వెళ్ళి ఆ దేబెలను వూరిబయటకంటా తోలేసిరా" అని ఆజ్ఞాపించింది.

యమభటుడులావచ్చి "ఏమండ్రోయ్-ఇదిబ్యామ్మల పుట్టని తెలీదూ-పోపొండ్రా వలకి- దామానికి లేదు గీమానికి లేదు" అంటూ దుడ్డుకర్ర యిద్దరి మెడమీదా వేసి వూరిబయటకంటా నెట్టేశాడు-చాకలినౌఖరు దయాదాక్షిణ్యాలు విడిచేసి!!—

౬

పడమటగాడ్పుకి కొనవూపిరితోవున్న అన్నపూర్ణ, ఈనౌఖరి గెంటులకి మరీఆలసిపోయింది. పూరిబయట పడిపన్నెండుగజాలదాకా నడిచి, స్మృతి దప్పి పడిపోయింది. 'బాపురు'మని యేడ్చాడు భాస్కరుడు, పాపం! యేంజేస్తాడు. మెల్లగా దగ్గరగావున్న చెట్టుదగ్గరకు చేర్చాడు అన్నపూర్ణను.

"పూర్వమేదో మహాభట్టుగారు పాపభారాన్ని దగ్ధమై 'కొల్లేరై' పోయిందట-అల్లాగవకూడదూ? ఈ అగ్రహారంకూడానూ- దేవుడనేవాడొకడుండి చూస్తూవుంటే-భగవంతుడూ భాగ్యవంతులూ ఒకటేనేమో! లేకపోతే యిల్లావూరుకుంటాడూ-ఈకటికవాళ్ల హృదయాల్లో గ్రుక్కెడు మంచినీళ్ళిచ్చే దయాలేశమైనా కలిగించకుండా- ఏనాడో యిల్లాంటి వూహలతోనే కొట్టుమిట్టాడుతూ వాలు కారుకపోయి వికారంతో భాస్కరుడున్నాడు. ఈ రెండుప్రాణాలూ, యీ పాడుఅగ్రహారపు ఆచారాలకు బలిగాబోలు!!!

౭

"ఉస్స్-అల్లాహో అక్బర్" అనుకుంటూ, చేత్తో మరచెంబుపట్టుకుని వెళుతున్నాడు ఆయాసంగా.— సాహేబు తొందరపనిమీద; దూరాన్నుంచే చూచేడీ దృశ్యం; గబగబా చెట్టుదగ్గరకువచ్చాడు. "ఏమీ భాయీ-బీబీపడివుందీ- సూర్యుడికి దెబ్బా- భలే-తగిలిందా భాయ్" అంటూ ఛప్పున మరచెంబుమూత విప్పి గ్లాసెడునీళ్ళు అన్నపూర్ణ మొగాన్ని కొట్టి, కొంచెంనీళ్ళు నోట్లోపోశాడు. నీళ్ళుదప్పరించి గుటక వేసి కొంచెం కళ్ళు తెరిచింది. గ్లాసెడునీళ్ళు నోటికందించాడు. 'గటగటా' త్రాగి తెప్పరిల్లింది. మిగిలిన నీళ్ళన్నీ భాస్కరుడికిచ్చాడు. ఇద్దరూ కొంచెం తేరుకున్నారు.

"భలేదగ్గిరా- పూరూవుండిండీ- పానీకీ ఇంతా కష్టం ఎందుకీ భాయ్" అన్నాడు సాహేబు ప్రాణదాత.

"మేము మాలాళ్ళం, అనంతా మంచినీళ్ళయినా యివ్వని మాయసంఘం, బాబూ!" అన్నారు ఏకకంఠంగా గద్గదికతో—అన్నపూర్ణాభాస్కరులు చేతులు జోడించి—

గొట్టుముక్కల మంగాయమ్మ.

పండిత పుత్రుడు

మల్లాది వేంకటకృష్ణశర్మగారు

అతడు కటిక వైష్ణవుడు—ఇతడు వీర శైవుడు. అతడు మూర్ధాభిషిక్తుడు—ఇతడు పండిత మూర్ధన్యుడు. అతనికి వేలకొద్దీ నౌకర్లున్నారు. ఇతనికి వేలకొద్దీ శిష్యులున్నారు. అతడు ప్రచండుడైన సార్వభౌముని మెప్పించి బిరుదునిశానీలను సంపాదించాడు. ఇతడు అమాయకులైన సమస్త మానవుల హృదయాలనూ కదిలించి బిరుదు నిశానీలను సంపాదించాడు.

అతడు రాజు—ఇతడు కవిరాజు. అతడు సర్వతంత్ర స్వతంత్రుడు—ఇతడూ సర్వతంత్రస్వతంత్రుడు—అతడు లక్ష్మీ వర ప్రసాది—ఇతడు సరస్వతీ వరప్రసాది. సహజ వైరం సాగుతూంది.

అతడు సమయం దొరుకుతే చాలునని కత్తి గురిపెడుతున్నాడు. ఇతడు సమయం దొరుకుతే చాలు కలం గురిపెడుతున్నాడు. ఉన్నవూరు రాజుదైతే, సమస్త భూప్రదేశ కవిరాజుదయింది.

ఈ పోరాటమునకు ఫలముగా శతాబ్ద గమన వేగమున నలిగిపోయిన శైవమతం విజృంభించడానికి ప్రారంభించింది. ఒకవ్యక్తి మీదుగా మహాగ్రంథములు శతాధికముగా లోకమునకు సమర్పింపబడ్డాయి. ఈ పోరాటమునకు ఫలముగా మతములోకూడా, తామస వృత్తి నవలంబించే రాజుల పట్టుదల, లోకులకు వ్యక్తమయింది: గ్రామమున మూడు వంతులు ఇండ్లగోడలపైనీ తలుపులపైనీ బలవంతాన పట్టెనామములు బయలుదేరేయి.

రాజు ధనము విరజిమ్ముతున్నాడు. కవిరాజు కావ్యామృతమును విరజిమ్ముతున్నాడు. లోకులకు, రాజంటె భయమూ, కవిరాజంటే భక్తి. అతనికీ ఇతనికీ పోరాటం సాగుతూనే వుంది.

నిరంకుశుడైన రాజును మతములో కలిపి అరపాదముక్రింద నిలిపిన కవి సార్వభౌమునకు, తనయింటనే శత్రుబీజం మొలకలెత్తడం ప్రారంభించింది. మహా శక్తిసంపన్నుడూ విజయశాలీ అయిన పండితరాజు దుర్బలుడూ—నిరక్షరకుక్షీ అయిన యింటి శత్రువును జయించలేకుండా వున్నాడు.

♦ ♦ ♦

ఒడలు ముదురని రోజులలో రెండు కావ్యాలు చదివేడు. ఘంటుచాలక ఎంకిపాటలు ప్రారంభించాడు. తండ్రి సూత్ర భాష్యం వ్రాస్తే తాను ప్రణయరోదనం వ్రాశాడు. తండ్రి శైవసిద్ధాంత చర్చచేస్తే ఇతడు ప్రణయచర్చ చేశాడు. తండ్రి భారవిభవ భూతులను పేర్కొంటే తాను కృష్ణశాస్త్రి ముద్దుకృష్ణులను పేర్కొంటాడు. జనకుడు

పండిత పుత్రుడు

మల్లాది వేంకటకృష్ణశర్మగారు

అతడు కటిక వైష్ణవుడు—ఇతడు వీర శైవుడు. అతడు మూర్ధాభిషిక్తుడు—ఇతడు పండిత మూర్ధన్యుడు. అతనికి వేలకొద్దీ నౌఖర్లున్నారు. ఇతనికి వేలకొద్దీ శిష్యులున్నారు. అతడు ప్రచండుడైన సార్వభౌముని మెప్పించి బిరుదునిశానీలను సంపాదించాడు. ఇతడు అమాయకులైన సమస్త మానవుల హృదయాలనూ కదిలించి బిరుదు నిశానీలను సంపాదించాడు.

అతడు రాజు—ఇతడు కవిరాజు. అతడు సర్వతంత్ర స్వతంత్రుడు—ఇతడూ సర్వ తంత్రస్వతంత్రుడు—అతడు లక్ష్మీ వర ప్రసాది—ఇతడు సరస్వతీ వరప్రసాది. సహజ వైరం సాగుతూంది.

అతడు సమయం దొరుకుతే చాలునని కత్తి గురిపెడుతున్నాడు. ఇతడు సమయం దొరుకుతే చాలు కలం గురిపెడుతున్నాడు. ఉన్నవూరు రాజుదైతే, సమస్త భూప్రదేశ కవిరాజుదయింది.

ఈ పోరాటమునకు ఫలముగా శతాబ్ద గమన వేగమున నలిగిపోయిన శైవమతం విజృంభించడానికి ప్రారంభించింది. ఒకవ్యక్తి మీదుగా మహాగ్రంథములు శతాధికముగా లోకమునకు సమర్పింపబడ్డాయి. ఈ పోరాట మునకు ఫలముగా మతములోకూడా, తామస వృత్తి నవలంబించే రాజుల పట్టుదల, లోకులకు వ్యక్తమయింది: గ్రామమున మూడు వంతులు ఇండ్లగోడలపైనీ తలుపులపైనీ బలవంతాన పట్టెనామములు బయలుదేరేయి.

రాజు ధనము విరజిమ్ముతున్నాడు. కవి రాజు కావ్యామృతము విరజిమ్ముతున్నాడు. లోకులకు, రాజంటె భయమూ, కవిరాజంటే భక్తి. అతనికీ ఇతనికీ పోరాటం సాగుతూనే వుంది.

నిరంకుశుడైన రాజును మతములో కలిపి అరపాదముక్రింద నిలిపిన కవి సార్వభౌము నకు, తనయింటనే శత్రుబీజం మొలక లెత్తడం ప్రారంభించింది. మహా శక్తిసంపన్నుడూ విజయశాలీ అయిన పండితరాజు దుర్బలు డూ—నిరక్షరకుక్షీ అయిన యింటి శత్రువును జయించలేకుండా వున్నాడు.

◆ ◆ ◆

ఒడలు ముదురని రోజులలో రెండు కావ్యాలు చదివేడు. ఘాటుచాలక ఎంకి పాటలు ప్రారంభించాడు. తండ్రి సూత్ర భాష్యం వ్రాస్తే తాను ప్రణయరోదనం వ్రాశాడు. తండ్రి శైవసిద్ధాంత చర్చచేస్తే ఇతడు ప్రణయచర్చ వేశాడు. తండ్రి భారవిభవ భూతులను పేర్కొంటే తాను కృష్ణశాస్త్రి ముద్దుకృష్ణులను పేర్కొంటాడు. జనకుడు

గీతాపఠనము చేస్తే తనయుడు రాయప్రోలు వారి జడకుచ్చులో పారాయణము ప్రారంభించేడు.

తండ్రి దృష్టిలో కొడుకు విద్యావిహీనుడూ—భ్రష్టుడూ! కొడుకు దృష్టిలో తండ్రి కూడా అంతే......

కొసకు తండ్రిని జయించిన కొడుకయినాడు. తన అవినయవర్తనమునకు గురిచేశాడు. తండ్రియగు పండితరాజు కొడుకు దాకకు నిలువలేక చిక్కిచివికి, శల్యావశిష్టుడై ఒకనాడు కళ్లుమూసుకున్నాడు. ఈవార్త విని రాజు విజయధ్వని చేశాడు. ఈ వార్తవిని పుత్రుడు ప్రణయనృత్యం చేశాడు. ఆంధ్ర సరస్వతి కన్నీరుమున్నీరుగా ఏడిచింది.

భావకవి వలపులపాటతో కవిరాజు యొక్క భౌతికశరీరాని కగ్ని తగిలించి, తండ్రి యొక్క కీర్తిశరీరంవంక నిప్పుకలు రేగే తీవ్రదృష్టి సారించాడు.

* * *

రాజుపంపిన నోట్లకట్టలు లెక్కచూచుకొని, ఇంటిముందు నించున్న రాజభటుల తలలకు పుస్తకములకట్ట లెత్తించి రాజ సభామందిరము ప్రవేశించాడు. రాజు సామ్రాజ్య పట్టాభిషేకమునకు సంసిద్ధుడైనట్టు నిరంకుశదృష్టి ప్రసరిస్తూ పండిత పుత్రుణ్ణి ఆహ్వానించాడు. రాజు ముక్తకంఠముతో భావకవిని "నీతండ్రి మాకు పరమ మిత్రుడు—అయినా అతడు నా మతమునకు విరుద్ధముగా ప్రవర్తించడం నీకూ తెలుసును. నీతండ్రి వ్రాసిన యీపుస్తకాలెందుకు కొన్నానో నీకు తెలుసునా? చూడు" అని సేవకులకు పుస్తకములన్నీ ఒకచో పేర్చమని ఆజ్ఞాపించాడు. తనకు కావలసిన గ్రంథాలన్నీ పరీక్షించి ప్రక్కనించున్న నౌకరుచేత వాటికి నిప్పుపెట్టించాడు. సురసుర కాగితాలు ముట్టుకొని మండుతున్నాయి. మంటలు పుస్తకాలన్నింటినీ ఆవరించాయి.

అక్షరాలు చూస్తూండగా మాడిమాయమవుతున్నాయి. భావకవి రెప్పవెయ్యకుండా చూస్తున్నాడు. రాజు ఆనందవివశుడై తన్ను తాను మరచి జ్వాలలచుట్టూ పిశాచతాండవం చేస్తూన్నాడు. భావకవి ఇంటివెన్నునంటుతూన్న మంటలలో చూపు స్తంభింపజేశాడు. ఆజ్వాలలలో పండితరాజు కనిపించినట్టయింది. ఎవరో ఆమంటలలోంచి తన్ను శపిస్తూన్నట్టు వినిపించింది. మరిచూడలేక కళ్లుమూసుకున్నాడు. కళ్లువిప్పి చూచేసరికి చిరుగాలికి రేగుతూన్న మసిగుండె అతనికి కనిపించింది.

* * *

అపూర్వవాత్సల్యము

కోటా వెంకటేశ్వరరావుగారు

అది గోధూళికాసమయము. తన జీవయాత్రను ముగించి యపరదిగ్వధూతిలక యంకతలమున విశ్రమింపజనుచున్నాడాయన నాదిత్యుఁ డపరాంబుధిఁ గ్రుంకుచుండెను. నిజకులాలయంబుల డాయు శకుంత సంతాననిస్వనంబులు రోదసీకుహరంబున మారు మ్రోగుచుండెను. తమి మెల్లమెల్లన తలచూపుచుండెను.

కేలంబూనిన దీపకళిక వాయు విక్షేపంబునకు నారి పోకుండుటకై కరంబును వర్తులమండలాకృతిగ నునిచి నళిని గృహాంతరమందలి తులసీకోటకు సూటిగ నడచుచుండెను. సాయంసమయంబున తులసీపూజ చేయు టా యింటి గృహిణీమణులకు నాచారంబై యుండెడిది. నళిని మాతామహియు, పిదప నళిని జననియు తులసీపూజఁ జేయుచుండిరి. ఇప్పుడది నళినిపైఁబడ నామెయు దానిని వదలకఁ జేయుచుండెను.

దీపకళికను తులసికోటపైనునిచి చేదోయి మొగిడ్చి శిరంబువాల్చి నిమీలితలోచనయై తదేక ధ్యానపరవశురాలై యట నిలుచుండెను. అదేలకో యన్ని రోజులకన్న నాదినంబున నామె దీర్ఘకాల మట్లుండుటయే గాక ద్విగుణీకృతభక్తిప్రపత్తిచిత్తంబుతో దేవిని నుతించుచుండెను. అట్టియెడ 'నళినీ' యనుపిలుపు వినబడెను. నళిని ఒక్కదాటున కవాటముఁజేరుకొనెను.

ఆజానుబాహుండును సుందరాకారుండునైన పురుషుడు ఇంటఁ బ్రవేశించి ఇంటి నంతట కలయ జూచుచు నొక సోఫాపైఁ జతికిలబడెను. ఇరులఁ దరుమ దీపం బెక్కడను కానరాదాయె. మిత్రాగమముచే ప్రఫుల్లయగు బిసరుహాంగనవోలె సోదరుని జూచుట తడవుగా మానసంబున నుద్వేగమగు విషయంబుల నడుగఁబూని మరల యడుగుట నుడిగి యతని వదనాంబుజమును వీక్షించుచు నిల్చుండె. భాస్కరుడు సైతము మౌనముద్రితుండై కూర్చుండెను. అతడా విషయంబును నిజసోదరి కెట్లు నివేదింతునా యని యోచించుచుండెను ఇట్లెంతసేపుండజాలక నళిని యాగ్రజుఁగాంచి సోదరా యని యూరకుండెను. ధ్వాంతసమితి యావరించిన యాగృహంబున నిశ్శబ్ద మెల్లయెడల నిండియుండెను. నళినీసంబోధితుండై యాతడు స్వప్నమునుండి తెప్పరిల్లినమాడ్కి సోదరిఁగాంచి 'నళినీ' ఏమమ్మా, యని యూరకుండెను. 'సోదరా! కేసుముగిసెనా? యన, కంఠంబు సర్దుకొనుచు 'సోదరీ ఇంకను ముగియలేదు. పోలీసువారు ఇంకను అన్వేషించుచునే యున్నారు. వారికిఁదగిన యాధారములు దొరకమి కేసు విచారణకు రాదాయెను. ఆతడు నేరస్తుండని భావింపబడినను వారి సందేహము స్థిరపరుపజాలిన యంశమేదియు లభింపదాయె. ప్రస్తుతమున ఆతని విడుదలచేయుటో దండించుటో నా వాఙ్మూలముపై నాధారపడియున్న'దని బదులిడెను.

'ఏమి! నీ వెఱిఁగిన విషయంబులఁ గోర్టున నివేదించిన ఏమగు'నని నళిని భీతికంపిత గాత్రముతో ప్రశ్నించెను.

'దాని ఫలితము నీ వెఱుంగజాలినదే'యని యాత డూరకుండెను.

నళిని యీ విషయంబును వెఱుంగునుగాని నిజ సోదరుని పల్కులు వీనులంబడ నిర్జీవప్రతిమవోలె

నిలువబడియుండెను. ఆమెకు తల బరువెక్కినట్లుండెను. నయనంబులు గిర్రున తిరిగి పోవుచుండెను. ఏదియో భయంకరాఘాతములోఁ బడిపోవుచున్నట్లు తోచెను. కొంత తెప్పరిల్లి తనయసహాయ స్థితిని గుర్తించెను. తటాలున నేదో యొక యభిప్రాయము తన మనంబునకురాగా నగ్రజుఁగాంచి 'సోదరా! ఆతనిపైఁ దేఁబడిన నేరము లసత్యమని వక్కాణించిన కేసెట్లు పరిణమించునో'యని యాతురతతో ప్రశ్నించెను.

నీలనీరదాచ్ఛాదితాంబరంబునఁ బొడమూపు విద్యుల్లతవోలె భాస్కరునివదనంబున దరహాసము తోఁచి యంతలో నంతర్హితంబయ్యె. 'అట్లయిన నాతఁడు విడుదలఁజెందు'నని నుడివెను.

తుదకు నిజమనోనాథుని విముక్తికి మార్గమొకటి యున్నదని మదిఁదోప దీనాననయై నళిని సోదరుని చరణంబులపై వ్రాలి 'సోదరా! అతని నిస్సహాయత్వమును పరికించుము. నిన్నుదక్క నాప్తులన్యులతని కెవరును లేరనుటఁ గుర్తించుము. అతని శిక్షాముక్తులు నీనుడువులపై నాధారపడియుండుటను యోచింపుము. ఆతని దుస్థితిని తిలకింపుము. ఎట్లైన నాతని గాపాడు'మని వేడుకొనియె.

అహితుండికుని నాగస్వరంబును గమనించునురగంబుపోల్కి భాస్కరుఁడు నిజసోదరి పల్కులను విని ఆమరత్వము చెందెనోయన గానఁబడుచుండెను. క్రమేణ యతని లోచనంబు లశ్రుపూరితంబులగుటం గమనించి యెంతో ప్రయత్నముపై నాపుకొనుచు 'సోదరీ భీతిచెందకుము. ధైర్యావలంబినివై యుండుము. అతని విడుదలకువలయు ప్రయత్నములఁజేసి తుదకు ననువుఁ బాయవలసివచ్చినను వెనుకంజవేయ'నని సోదరిని యూరడించెను. సోదరీసోదరుల యక్షు లంబుఃకణపూరితంబులయ్యె

౨

నళిని మాతాపితృ విహీన. నళిని సప్తవర్ష ప్రాయము రాలైయుండుతరి ఆమెజనని దివంగతురాలయ్యె. చతుర్దశవర్షప్రాయుఁడైన భాస్కరుని నళినిని వారి మేనత్త చేరదీసి పోషించుచుండెను. నళిని షోడశవర్ష ప్రాయురాలగుడు ఆమెను కమలకాంతున కిచ్చి వివాహము చేసెను. భాస్కరుఁడు నైతము కులశీలవయోగుణ రూపంబుల నొప్పారు కన్యకామణిని వివాహంబాడఁజూడ పార్థించుచుండ నామె యకాల మృత్యుకరాళవదనంబునంబడె.

కమలకాంతుఁడొక యనాథయువకుఁడు. ప్రాణసమంబైన సోదరి నొక ఘనుడెయురైన విడిచియుండ నోర్వరి భాస్కరుఁడొక యనాథయువకునకు తననిజ సోదరి నొసగిన భార్యాభర్తలు తన చెంతనే యుండురనే భావముతో నళినిని కమలకాంతున కిచ్చి తన చెంతనే యుంచుకొనెను. బావమఁదినున్నత విద్యావలంబకునిగా జేయవలయునని స్కూలుఫైనలు ప్యాసుఅయినదే కమలకాంతుని కళాశాలలో ప్రవేశపెట్టెను. 'అన్యథాచింతితం కార్యం దైవమన్యత్ర చింతయే'త్తన్నట్లు అతఁడు చక్కగా జదువుకొనక దుర్మార్గులతోఁ జేరి కాలమును వ్యర్థపుచ్చుచుండెను.

భాస్కరుఁడు దానిని గమనించి ఎన్నియోవిధంబుల ప్రాణంపుచెలికానివోలె అదనెరిగి పదును చేయుమన్నట్లు ఎప్పటికప్పుడే యాతనిని మందలించుచుండెను. కొన్నాళ్ళకు కమలకాంతుఁడు తనమిత్రులతోఁజేరి దేశోద్ధారణకై పాటుఁబడసాగెను. కాని భాస్కరుఁడు వారాపేరున దేశద్రోహకార్యంబుల జేయుచుండుటను పసిపట్టెను. బావమఁదినిజేరి ఎన్నియోవిధంబుల బుద్ధిచెప్పెను. 'పోగాలము దాపించినవారు దీపనిర్వాణగంధమును యరుంధతిని మిత్రవాక్యమును మూర్కొనరు, కనరు విన'రన్నట్లు బావ సద్బోధనంబు లాతనిచెంత వమ్మయ్యెను. నళిని కుసుమకోమలగాత్రి. పసిబాల. కృత్రిమకార్యముల నెరుంగజాలని కురంగాక్షి. పతిచరణంబులే సతికి గతియని తలపోయు రాజీవలోచన! నిజభర్తకు కటు



శ్రీమతి మునగాల విజయలక్ష్మమ్మగారు



శ్రీమతి పి. సౌభాగ్యమ్మగారు



శ్రీమతి వల్లూరి జానకమ్మగారు



శ్రీమతి లలిత

భయభక్తులతో సేవలుసేయుచు నాతనిని ప్రాణంబుల కన్న నెక్కుడుగ ప్రేమించుచుండెను.

వీ రిద్దరిగుణంబులభేదము వితర్కించు భాస్కరుని డెందము చింతాకులమైపోవుచుండెను. నిజభగిని నయనంబు లశ్రుకణంబులు తొ(ం)గుటగాంచజాలక తనబావనుం(ది)ని మందలించ వెనుకంజవేయుచుండెను గాని వచనంబునమాత్రము. అతడు కమలకాంతునియందు గొప్ప నేరముం జేయుచున్నాడని యెరుంగును. తాను విషమస్థితిలోనుండి ఏమియు చేయజాలడయ్యె. తదనుగుణంబుగా నగరంబున నొకభయంకర నేరమొకటి జరిగెను. అతడే ఘోరకృత్యమును జేసెనని భాస్కరుడు చక్కగా నెఱుంగు దానిని వెలిబుచ్చినచో కమలకాంతుడు శిక్షింపబడును.

అట్టి గతికి తనప్రాణేశుడు పాలుబడెనని వినిన నళినికిని మిన్నువిరిగి నెత్తినబడునని భాస్కరుడు మన్నుదిన్నపాముకైవడి నూరకుండెను. తాను ఎన్ని ఇడుమలనైనను గుడుచునుగాని ఏకారణము చేతను తనసోదరి దుఃఖించుట గాంచజాలడు.

అట్టియెడ ఒక పాశ్చాత్యవనిత ధూమశకటంబున నరుగుచుండ కొందరు దుర్మార్గులామెతో మొదటి తరగతిబండిలో ప్రయాణముచేయుచు నామెపై నత్యాచారమునల్పి యామె భూషణంబుల నపహరించినవార్త దేశమంతయు మారుమ్రోగుచుండెను. అంతకుపూర్వము జిల్లా మేజస్ట్రీటు గృహావరణంబున ఫిరంగి ప్రేలినది యెందరెరింగినదే. ఆ నగరపోలీసువారాదుండగీడుల(ం) బట్టుకొన విశ్వప్రయత్నములు సల్పుచుండిరి. ఇంతకు నొకడే వీటిని సల్పియుండడు ఏదో దేశద్రోహ సంఘమేర్పడి యిట్టి దుష్కృత్యములు సల్పుచున్నారని యందరు తలంచుచుండిరి. సందియముపై కొందరు విద్యార్థులు బంధింపబడిరి. వారిలో కమలకాంతుడొకడు. అందరిని విడిచిపెట్టిరిగాని యాతనినిమాత్రము విడువరైరి. పోలీసు అధికారుల ప్రశ్నలకు తగుసమాధానమీయనందున అతనిపై నేరము మరింత దృఢపడెను.

అప్పటినుండి కమలకాంతుడనిన భాస్కరునకు కడునసహ్యత. ఆ ఘోరకృత్యము జరిగిన మరుదిన ముదయమున యాత డింటికివచ్చెను. ఆకస్మాత్తుగా కమలకాంతుని వ్రేలవజ్రపు టంగుళీయకముండుటను భాస్కరుడుగాంచి విషణ్ణుడాయెను. నారీమణుల ప్రాణమానంబుల గాచుట సకలజనసమ్మతమైయుండ ఒక వనితామణి ప్రాణమానంబుల నపహరింపబూనిన మానవుని మన్నించుటకు మన భాస్కరుని మనం బీయకొనునా? కాని ఏకగర్భజనితయైన నళినిముఖంబునందు విషాదచ్ఛాయ లలముకొనుటం జూచి సహింపజాలమిచే భాస్కరుడు తన బావముం(ది)నిం మందలింపక యూరకుండెను.

అతని కన్నటికిని స్వసుఖమునం దభిరుచియుండదు. అనయము సోదరీసౌఖ్యమునకే పాటుబడుచుండును. ఆమె సంతోషమే తన సంతోషముగా భావించును. ఆమె సౌఖ్యాంబుధి నోలలాడుటయే తన జీవితసారమని మది వితర్కించుచుండును. అతని నెవరైనను 'వివాహమాడ వైతివేమి?' యనిన 'నాజీవితమునకు ఏయావశ్యకత కనంబడదు. నేను అనయము నుత్సాహపూరిత చిత్తుండను. నేను గన్నమతుడైన నేమి నాసోదరికి యుద్భవించిన నందనుడైన నేమి? నా భగినిపుత్రుల ముద్దుముదిపెముల(ం)గాంచుచు నా దినంబుల గడుపుదు' నని చిరునగవు కెంపెదవుల దళుకొత్త భాస్కరుడు బదులిడుచుండును.

విపణివీధుల నొకయువకుడు విలువగల యొక యుంగరము నమ్మజూపుచుండగా పురరక్షకభటులు అనుమానముపై వీనిని ఠాణాకు గొంపోయిరి. అచ్చట విషమప్రశ్నలను వేయగా తగు సమాధానమీయ నశక్తుడైనందున వానిపై యనుమానము మరింత దృఢపడెను గాని, తాను తప్పించుకొనుటకు యుంగరము తనకు తనబావయిచ్చి యమ్మమనెనని వాక్రుచ్చియుండెను. మరునాడతడు తనవాఙ్మూలమిచ్చిన తోలియువకుడు నిర్దోషియని నిర్ధారణమగును. భాస్కరుని

నోటిమాట యొక్కటిచే కమలకాంతుడు విడుదల గాంచుననుట నిక్కమే!! అయినను భాస్కరునికి దీర్ఘకాల కారాగృహవాసము ప్రాప్తించుట యగునుగదా. అంతకన్న మిన్నయైన యాత్మగౌరవము ప్రజావిశ్వాసముల గోల్పోయి చోరుడని జారుడని హంతకుడని పేరుమోసిపోవలసి వచ్చుగదాయని యాతడు వాపోవుచుండును.

ఇవన్నియుం తన సోదరీప్రేమకు సరితూగగలవా. ఆ భగినీసంతసమునకై యావజ్జీవకారాగారవాసంబును దుర్భరావమాన జీవితంబు గడుపుటకైన నీయకొనును. నళినికై యాతడెంతకుఁ దెగువ చేయును. కమలకాంతునకు కారాగృహవాసంబు సంప్రాప్తమయ్యెనని ఏవిధమున తనసోదరికి నుడువగలడు? సోదరి తన్నుగాంచి, 'సోదరా! నీవుండియు నీబావమఱఁదిని కారాగారవాసంబున కనిపితివా?' యనిన నాతడు బదులే మీయగలడు. అంగుళీయకము లభించుటచే నెవరో యొకరు శిక్షబొందవలయును గాన భాస్కరుడే శిక్ష బొందుటకు నిశ్చయించుకొనెను.

తాను గృహంబువీడి చనిన తనసహాయము లేమిచే నళిని యెంతవగచునో!! అన్నపానీయముల వర్జించి యెంత కుందునో!!యని ఒక్కమారు తన మనంబునఁ దలంచెను. కాని యది యాతనికి కమలకాంతుని కారాగృహవాసముకన్న యెక్కుడుగా కనబడదాయెను. భాస్కరుడు తన శిరంబును తన యిరుకరంబుల నునిచికొని చింతాకులచిత్తుండై దీర్ఘాలోచనమున మునింగిపోయెను.

3

కేసు విచారణదినం బాసన్నమాయెను. ఆదినమున న్యాయశాలకు జనుటకుపూర్వము భాస్కరుడు తన ముద్దుపెంపుభగినిఁజేరబిల్చి ప్రేమమెయిఁ గౌగిలించి శిరంబునుమూర్కొనియెను. నళిని చింతాకులచిత్తయైనందున యాతని యక్షిద్వయంబునుండి యశ్రుకణంబులవారిగా మస్తకంబుపై బడుచుండినవి. ఆమె దానిఁ గుర్తింపలేకపోయెను. ఉత్తమాంగము నొకించుక పైకెత్తి 'సోదరా! ఆతడు విముక్తి గాంచడా?' యని యడిగెను.

భాస్కరుడంత స్వాధీనమనస్కుండై నళినీముఖంబుపై బడుచుండిన యామె వినీలకుటిలకుంతలంబులఁ జక్కదిద్దుచు 'సోదరీ! ఏల యాతడు విముక్తినొందడు? అనతికాలంబులోనే యాతడు నిర్దోషియని నిరూపింపబడి మనగృహంబున కేతెంచును. నీవు చింత దక్కియుండుము. ఆతడు ఇంకను తన స్థితిగతుల నెరుగజాలనిచో నాతనిని మందలించుము నొకింత జాగ్రత్తగానుండుము. ఆతనిని ఇఁకపై కళాశాలకు ననుపరాదు. గృహస్థధర్మావలంబకుడై తత్కృత్యంబులను తీర్చజాలునట్లు ఆతనిని దిద్దవలసిన భారము నీపై నున్నయది' యని పల్కి మిన్నకుండెను.

భయసంభ్రమములు ముప్పిరిగొన తనసోదరుని గాంచి 'యన్నా! నీవే యాతనికవ్విధంబును నేర్పం జాలుదువు. అంతియగాక నాపల్కులను పాటించెదరా? నీవే చెప్పవలయును' అన,

'సోదరీ యాలాగే కానిమ్ము. ఇకపై నాతడు తన దుండగీడుతనంబును మాని సన్మార్గప్రవర్తకుఁడగును. ఆతడు నీపల్కులను తప్పక యాలకించును!! నేనును నాతని మందలించుచుందును. నీవును నాతనికి బుద్ధి జెప్పుచుండు' మని బదులిడెను.

భాస్కరుడు పరోపకారపారీణుడని బీదలపాలిటి కల్పతరువనియు సుగుణఖనియనియు నగరమందంతటను ప్రఖ్యాతి గాంచియుండెను. తానే దేశద్రోహకార్యసంఘసభ్యుడననియు, నిదివర కనేక దుండగములు జేయుచుంటిననియు, రైలుబండియం దావాడు ఆంగ్లేయవనితను హింసించి యామె యాభరణంబు లపహరించెననియు మరియు నా యాభరణంబులలో నొక్కటియైన యావజ్రపుటుంగరమును తా నమ్మజాలక కమలకాంతుని నమ్మబంపెననియు,

కమలకాంతుడు నిర్దోషియనియు భయకంపిత చిత్తుడగుటఁజేసి యవ్విధంబున వాఙ్మూలము నిచ్చియుండెననియు నిందుకోర్టునుండివిన నేమానవుడు సంభ్రమాశ్చర్యముల ముప్పిరిగొని రెప్పవేయక యాతని దిలకించకుండును!! ప్రతిపురుషుడును 'అయ్యో! ఇట్టి సుగుణవంతు డిట్లు చేసియుండ'డని కలగకమానడు గదా!

దోషినిగుర్తింప నాయాంగ్లేయవనిత కోర్టులో హాజరైయుండెను. భాస్కరుడే తాను దోషియని నుడువగా నాంగ్లేయవనితయు ఆతడే తన్ను హింసించెననియు నుడివెను. హైందవులను గుర్తింప వశక్తురాలు గనుక భాస్కరుడే రివాల్వరుతో తన్ను గాల్చజూచెనని యామె దిట్టముగా నుడివెను. అంతట కమలకాంతునివిడిచి భాస్కరుని ఆతని స్థానమున నిల్వ నాజ్ఞాపింపబడెను.

కమలకాంతుడు నిర్దోషియని నిరూపింపబడి విడుదలచేయబడినను తనస్థానమునుండి యొకయడుగైనను కదలింపజాలక ప్రాణముపట్టినమాడ్కి నిలువబడియుండెను. భాస్కరుని పల్కుకొక్కొక్కటియును ములుకులవలె నాతని హృదయసీమను గ్రుచ్చుచుండెను అతడప్పుడప్పుడు భాస్కరుని మాటలకు వద్దువలెనె జూచెను గాని ఏలకో యాతని నోటివెంట నొక పలుకైన వెలువడదాయెను. భాస్కరుడు దోషియని నిరూపింపబడి పదునాల్గేండ్లు ద్వీపాంతరవాసశిక్ష విధింపబడెను. కమలకాంతుడు భాస్కరుని వదనాంబుజంబును గాంచెను. అప్పుడున్ను అతని వదనంబున గంభీర ధైర్యస్థైర్యములు తాండవమాడుచుండెను. కమలకాంతు డట్లెంతోసేపు భాస్కరుని గాంచజాలకపోయెను. అవమానపూరిత చిత్తంబు దుఃఖమున ప్రీలిపోవుచుండెను. ఇరుకరంబుల తనవక్షంబును వదిమిపట్టుకొనెను.

భాస్కరుని కారాగృహమునకుఁ గొనిపోవుతరి యాతని హస్తశృంఖలాశబ్దంబునకు చైతన్యంబుచెంది సుగుణసంపన్నుండును సోదరీవాత్సల్యపూరిత చిత్తుండును నిర్దోషియునగు పురుషుండు దోషియని నిర్దేశింపబడి తాను నిర్దోషియని విడుదలపొందుట కమలకాంతునకు విస్పష్టముగ గోచరించుచుండెను.

కమలకాంతునితో మాట్లాడుటకు ననుజ్ఞపడసి భాస్కరుడు ఆతని చెంతనిల్చెను. కమలకాంతు డాపాదమస్తకము వణకిపోవుచుండెను. ఆతనిని గాంచి 'నీవు ఇంటికిపొమ్ము. నీవిపు డెంతగౌరవముతో విడుదలగాంచితివో యిట్లె నీజీవితకాలంబును గౌరవముతో గడుపునట్లు యాసర్వేశ్వరుడు నీకనుగ్రహించుగాక. నాసర్వస్వమ్మును నీకును నళినికిన్ని ఇచ్చివేయుచున్నాను. నేను మగిడి ఏతెంతునని స్వప్నమునకైతము నిరీక్షింపవలదు. నళినితో—నళినీ నామంబు నధరంబులలో వెలువడ నాతనికంఠంబు రుద్ధమగుచుండెను. నయనంబుల నశ్రుకణంబులు కాలువలుగట్టి పారుచుండెను. ఆదుఃఖాతిరేకంబున పెదవులు తొట్రిలుచుండెను. ఎట్లోసర్దుకొని ప్రయత్నపూర్వకముగ నాతనిగాంచి 'నేను ఈదేశంబును వీడుకతరి నామె జీవయాత్ర సుఖప్రదముగను సంతోషదాయకముగను గడుచును గాకయని దీవించితి'నని యామెతో నుడువుము. అనాతనసీమయందు ఎరింగిన మోమొక్కటియు గాన్పించని నెలవున నాముద్దు చెలియలి సుందరవదనంబు బింబమే నాజీవయాత్రకు నూతకొమ్మగా నుండునని వచియింపుము. నేను నాజీవితంబును విలువగలదని యెంచబోను. ఏ యబల సుఖంబునకై ఎవ్వరిసంతసంబునకై నాజీవితంబును గడుపుచుంటినో యాపూర్ణేందుముఖియగు నాప్రియ సోదరి యధరంబులపై దుఃఖరేఖ దోచకుండుటకై యీయంతులేని నాయాత్రకు నంకించితినని ఆమెతో నుడువు'మంచు భాస్కరుడు నుడువ కాంతుడు సోదరా యటంచు యాతనిపాదములపై వ్రాలెను. కాంతునిగాంచి 'మిత్రమా! డింభకునివోలె ప్రయత్నించకుము. లేచి యింటిదారిఁబట్టుము. కంటికి

మింటికి వేకధారగా నేడ్చుచు నళిని నీకై నిరీక్షించు చుండును. ఆమెను శాంతవచనంబుల నోదార్చును. వర్షాంతమునకో మరుసంవత్సరమునకో వత్తునని నుడువు'మనిపల్కి యాతనిపై కడసారి చూడ్కుల నిగిడించి పోలీసువారివెంట నేగెను. తడబడు నడుగులతో కాంతుడు యింటిదారిఁబడెను.

౪

వర్షాగమమునకై వేచియుండు చాతకంబుకైవడి, ఆహారాన్వేషణంబునకై చనియుండుమాతకై వేచియుండు శకుంతసంతానంబుమాడ్కి నళిని తన ప్రియునికై నిరీక్షించుచుండెను. అల్లంతదవ్వున నిజవిభుడు చనుదెంచుటఁగాంచి సంజవేళ మగుడి యేతెంచు మొదవునుజూచిన వత్సంబుచందంబోలె నిజధవుని నొక్కచెంగున కలసుకొనెను. చంద్రోదయంబును గాంచిన జలజంబుమాడ్కి వన్నెదక్కియుండిన యావదనంబున నశ్రుకణంబులు దొరలి మచ్చలుబడి యాకపోలతలంబును జూచిన నా మంద యాన యావదనంబంతియు వాపోయినట్లు పొడఁజూపుచు—

'భర్తృస్వరూపులైన యాన్యాయపతి మీకు స్వేచ్ఛను దయచేసెఁగదా? మిమ్ము మరల ఖైదీ చేయరుగదా?' యని మించినయాతురతతో నళిని ప్రశ్నించెను. తెచ్చికోలు చిరునగవు కెంపెదవులఁ దొలుకాడ 'ప్రేయసీ వారు నన్ను బంధించియేయుందురు. నిజముగా నీకాంతుడు దోషియేయగు. ఆఘోరమునకు ద్వీపాంతరవాసశిక్షనుబొంది యుండు'నను పల్కులు చెవులఁబడ నళిని యప్రయత్నముగ యాపాదమస్తకంబు వణకిపోవుచుండెను. అతనిఁగాంచి 'వల్లభా! మీరిక నిట్టికఠినంబులైన నుడువులఁ బల్కబోకుడు. మీరిప్పుడు స్వేచ్ఛావిహారంబునుబొంది వచ్చితిరిగదా. దుర్జనసాంగత్యము బోనాడి సన్మిత్రులఁబడసి ధర్మమార్గాచరణులగుడు.' అటంచు దీనవదనాబ్జయై యాతని చరణంబుల కెరిగెను.

కాంతుని డెందము దగ్ధమైపోవుచుండెను. మాటలాడనోడి రాతిప్రతిమవోలె నిల్వబడియుండెను. 'ఆహా నాస్వేచ్ఛకై ఎట్టిమానవోత్తముని గోల్పోయితి!! తన ప్రాణంబుల మిన్నయని చింతించు నళిని నెట్లోదార్పజాలుదు. సోదరుడే సర్వస్వమ్మనియెంచ చింతించు నా మెనెట్లు ఊరడింతు'నని యాతఁడు మదిఁ వలపోయుచుండె. నాతనిశిరంబు దిరుగుచుండునట్లు గోచరించె. ఆతని నయనంబుల కిలాతలంబు ధ్వాంతపూరితంబైనట్లు జూపట్టుచుండె. కాంతుడు నిలువజాలక పోయెను. శరీరం బస్వస్థతగా నున్నదని నుడువుచు తనగదికేఁజని పరుండెను.

పోలీసువారి యాధీనంబునం దుండుటచే నాతని దేహంబు బాగుఁడలేదు కాబోలని నళిని మనంబున చింతించుచుండె. శీఘ్రముగ రుచికరభోజనంబు తయారుచేయుచుండెను. ఆమెమనంబు నిజమనోహరునియందు లగ్నమైయుండినందున నిజసోదరుని గూర్చి తలపోయదాయెను. వంటపూర్తియైనదే నిజసోదరుడు వచ్చునని యెదురుజూచుచుండెను. అప్పుడప్పుడు వ్యాయామమందిరంబునకు జనుచుండు నందున గృహంబున కాలస్యంబుగ వచ్చుచుండెను. ఆ దినంబు నైత మల్లె వేచియుండి యెంతకు మగుడి రానందున నళిని కాంతునిజేరి 'నాథా! మాయన్న రాత్రి పొద్దగు. మీరు వేచియుండు టెందులకు? మీరు భుజించి విశ్రమింపు'డని వేడుకొనెను.

కాంతుడు పొన్నుడిగ్గడు; బదులు పలుకడు. నళిని మరలమరల ఆతనిని భోజనంబునకై లేపెను. ఎంతకు కాంతుడు లేవడాయెను. అంతట నళిని యతని చరణంబులతో కదిల్చిలేప మరింత చెంతకు డాయగ యాతడు ముఖంబునకు దిండుమాటుగ జేసుకొని వెక్కివెక్కి ఏడ్చుచుండుటను తిలకించెను. అతనినట్లే కౌగిలించుకొని, 'నాథా! మీరిట్లు శోకాక్రాంతులై యుండుటకు గతంబేమ్యాది?' యన నతడు మరింత యెక్కుడగ వాపోవదొడంగె. ఆమెను

సర్పముయొక్క నాలుక

శ్రీమతి కామరాజు మైత్రేయిగారు

(అనువాదము)

మన హిందూదేశపు కథలలో సర్పము నాలుక రెండుగ చీలివుండుటకు, కథ యొక్కటి చెప్పుదురు. ఆకథ మనలో నందఱకు తెలిసినదే యుండవచ్చును.

కాని స్వభావసిద్ధముగ సర్పమునకు రెండు నాలుకలు ఎట్లు కలిగినవి—వాటివలన, ఆప్రాణికి వుపయోగమేమి? యని మనలో పెక్కుఱకు తెలియదు.

రస్కిను మహాశయులు వ్రాసిన ప్రాణి కెరటాలు, **(living waves)** అను వ్యాసమున సర్పముయొక్క నాలుకను గుఱించి యిట్లు వ్రాసినారు.

"ఇప్పుడు. సర్పశాస్త్రవేత్తలను వారు తోచిన ఒక ముఖ్యమగు విషయమును గుఱించి యడుగవలెనని వున్నది. ఆదేమన సర్పము తన నాలుకతో మాటలాడ లేనప్పుడు, రుచి చూచనప్పుడు బుసకొట్టనపుడు, సర్పమునకు, ఆనాలుకతో ప్రయోజనమేమి? కాని యీ ప్రాణిని బాగుగ నెఱుగనివారు, చీలికలను పోలు రెండు సన్ననిదారము వంటివి దాని నోటిలోనుంచి బయటకు లోపలకు మెరపు తీగలవలె, వచ్చుచు పోవుచుండు దృశ్యము చేతనే, యీజంతువు మనలను యాకర్షించునట్లు తెలుసుకొనుచున్నారు. కాని దాని వలన, దానికి ప్రయోజనమేమి? సర్పముతప్ప తక్కిన జంతువులన్నియు, తమ నాలుకలచేత, ఎదోపనిని చేయుచున్నవి.

"ఊసరవిల్లి తననాలుకతో పురుగులను పట్టుచున్నది. పిల్లి పాలను త్రాగుచున్నది. ఫోలాసుఅను ప్రాణి రాతిలో బొరియలు చేయుచున్నది. మశకమును మనుష్యులలో బొరియలుచేయుచున్నది. పాపము, ఆసర్పము తన నాలుకతో ఏయుపాయమును గాని చేయనపుడు, అది అట్లు చీలివుండుట ఎందులకు?" అని వ్రాసినారు.

రస్కిను మహాశయులు, సర్పశాస్త్రవేత్తలకు యీ ప్రశ్న వేసినను వారుకూడ, ప్రత్యుత్తరము చెప్పలేరనియే వారి యభిప్రాయము.

కఱచుట, బుసకొట్టుట, నాకుటయను యీ చేష్ట లేవియు పాము తన నాలుకతో చేయలేదని, మనము నిశ్చయించిన, ఆనాలుక, నిరుపయోగమని తెలుచున్నది. కాని పాము తన నాలుకతో కఱచుచున్నదను విషయము లోకవిదితమే కనుక, పైచెప్పినది నమ్ముటకు వీలులేని నిర్ధారణయగుట లేదా? ఇప్పుడు సర్పము తన నాలుకను, బయటికి లోపలికి త్వర త్వరగా ఏల కదలించుచున్నదో తెలుసుకొనవలసి యున్నది.

ఒక జాతియొక్క దీర్ఘమైన జీవితములో కొన్ని యవయవములు, వాటి వుపయోగము లేకపోయినను నామ మాత్రముగ యుంటియుండుట సహజము. కాని పై చెప్పిన ప్రాణుల విషయములందు యీమార్పు కలిగినట్లు, పాము నాలుక విషయమున కలిగినదనుటకు వీలులేదు. ఏలనన, ఆనాలుక కనుబడుచు చురుకుదనము, ప్రత్యేకము, వీటిని కనిపెట్టి చూచిన, ఆ అవయవము తన పూర్వపు వుపయోగమును కొత్తవిధముగ, మార్చికొనినట్లు మనము వుద్దేశించుటకు, తోడ్పడుచున్నది.

ఊసరవిల్లి తన నాలుకతో పురుగులను, పట్టునటుల వలన, పాము యిటువంటిపని చేయలేదని తెలియు

చున్నది. అయినను యీ విషయమున యితర యభిప్రాయములుకూడ నున్నవి. లానిబీను యను ఫ్రెంచి వ్యాసకర్త తన "సర్పముల స్వాభావిక చరిత్ర" యను వ్యాసమున.

"నాలుకయొక్క ముఖ్యచేష్ట పురుగులను పట్టుటయే. పాము తన రెండు నాలుకల చేతను పట్టుచున్నది" యని వ్రాసినాడు. పాముయొక్క జంట నాలుకల వుపయోగమును గురించి చెప్పుటయు పురుగులే దాని ముఖ్యాహారమనుటయు పూర్వ సర్పశాస్త్రజ్ఞుల యభిప్రాయమైయున్నది. సర్పము తన నాలుకను ఏవిషయములందు వుపయోగించునో మనము లెక్కించునపుడు, నాలుక స్పర్శనశక్తిలేని యవయవముగా వుపయోగింపబడదని రెప్క్యనగారు చెప్పియుండవచ్చును.

నాలుక వుపయోగింపబడని యవయవమనుట యిప్పటి సర్పశాస్త్రజ్ఞుల యభిప్రాయము. చిన్న విషయమైనను విచిత్రమైన చరిత్ర కలిగియున్నదీ సమస్య. ప్రథమమున యీసమస్య యొక్క యూహావలె, యొసంగబడినది. కాని శీఘ్రకాలములోనే, పెద్ద శాస్త్రవేత్తలచే కూడ ఎదురు చెప్పలేనటువంటి యొక ముఖ్య విషయమైనది.

గ్రంథర్ (Grunther) యను యింకొక సర్పశాస్త్రవేత్త సర్పముల గురించిన తన వ్యాసములో "ఇతర వస్తువులను స్పృశించుటకును, కోపమును భయము యను యవస్థలయందును నాలుకను ప్రయోగించుచున్నది." యని వ్రాసినాడు.

ఈ విషయమును గురించి తన యభిప్రాయముల తెల్లడించువారు బహుశ పట్టుబడిన సర్పముల గూర్చి తప్పు యభిప్రాయపడియుండవచ్చును. సాధారణముగ పంజరములలో నుండు పాములను గమనించిన పైయభిప్రాయ పడుటకు యవకాశముకలదు. ఏలనన గ్లాసు బీరువాలలోనుండు పాములు బీరువాలలో తిరుగు నప్పుడు గ్లాసు యడ్డమైనప్పుడెల్లయు నాలుకను చాచుచుండును.


మనము గ్లాసు, ప్రకృతి సిద్ధమైనవస్తువు కాదని తెలుసుకొనవలయును. ఇట్లు చెరయందుండు పాముల యొక్క స్వభావమును కనుగొనుటకు తెలివిగల చిన్న ప్రాణులకుకూడ చాలకాలము పట్టును.

పంజరములలో నుండు యడవిపక్షి, విడుదలకొఱకు పంజరములో ఎగిరి తన రెక్కలకు తాను దెబ్బ ఎట్లు కగిలించుకొనునో యట్లే చెరలోయున్న పాముకూడ యతి సున్నితమైన తన నాలుక చేత తనకే దెబ్బ తగిలించుకొనుచున్నది.

పాము స్వభావసిద్ధముగ గాని యాహారమును పట్టునప్పుడు గాని పెద్ద మృగములచే యెదుర్కొనబడునప్పుడు గాని తన నాలుకను జాచునట్లు మనము గమనించవచ్చును. ఇదియునుగాక ఆకులు యలముల మధ్య యపాయమును శంకించునప్పుడు కూడ తన నాలుకను త్వరత్వరగా జాచుచుండును. ఇట్లు జాచబడు నాలుక ఆకునుగాని, నేలనుగాని, తగులదనియు దానివలన యది స్పర్శశక్తిలేని యింద్రియము కాదనియు సర్పశాస్త్రజ్ఞులు నిర్ధారణచేసిరి.

పై చెప్పిన నిర్ధారణకన్నను నమ్ముటకు వీలులేని యింకొక యభిప్రాయమును యిట్లు వెలిబుచ్చిరి. దీనిని తగులకయే నాలుక జ్ఞానేంద్రియమైనట్లు మనకు యింకను తెలియకయే యుండవచ్చునని తెల్పిరి. సర్పమునకు యింద్రియశక్తి చాల తక్కువ. అందుచేత యొక వస్తువుగాని లేక ప్రాణి యుండుండునపుడు కూడ తన నాలుకను జాచుచున్నది.

ఎదుటనుండు ప్రాణి లేక వస్తువుయొక్క వునికిని తెలిసికొనుటకు యీవస్తువు జడమో లేక ప్రాణియో కనుగొనుటకు తెలియజేయబడునా? కాని ఆ అవయవములయొక్క నిర్మాణము మన వూహాలకు బలము నిచ్చుటలేదు. ఇతర క్రిములందుండు స్పర్శేంద్రియములవంటి యింద్రియములు లేనియెడల యితర వస్తువులు లేక ప్రాణుల యునికిని తెలుసుకొనలేదు. ఆస్పర్శేంద్రియములు, సృష్టియందు పామునకు లోపించి యున్నవి.



'లవంగి'



శ్రీమతి శ్రీరాం భాగీరథీ

మఱి యిద్దఱు సర్పశాస్త్రజ్ఞులు తమ యభిప్రాయములు వేర్వేరువిధముగ విశదీకరించినారు.

“సర్పము తన యాహారప్రాణిని యాకర్షించుట యందు ఒక ఎరవలె వుపయోగించుచున్న”దని వ్రాసినారు. జంతుప్రదర్శనాలయమువద్ద జరిగిన యొక సందర్భమువలన నీయభిప్రాయము వారికి స్ఫురించినది. ఒకపామువద్ద యొక చిన్నపిట్ట నుంచబడెనట. ఆపిట్టను చూడగనే యాప్రాణికొఱకు బోనంతయు తిరిగినదట పాము. తన నాలుకజాపగనే యాపక్షి నాలుకను చూచి వానపామనితలచి పామునుపొడిచినదట. ఇటువంటి సందర్భము ప్రకృతియందు జరుగుట యరుదు.

నాలుక త్వరగ కదలించునపుడు వానపామువలెను యింకను త్వరగ కదలించునపుడు చిమటపురుగువలెను కనుపించవచ్చును. అయినను పాము తన్ను పరివేష్టించి యుండు వస్తువులయందు లీనమై జడమువలె కనుపించినను ఇతర చిన్నప్రాణులచేత జడమనుపించుకొనునని తలచుటకు వీలులేదు.

ఈక్రింది విషయములవలన గస్కెను మహాశయులు తలచినట్లు సర్పశాస్త్రవేత్తలు సర్పశాస్త్రవిషయమున యూరకుండలేదు. వారు సర్పముయొక్క నాలుకకు పెక్కు వుపయోగముల కనుగొనియో గమనించియో యున్నారు. ఒకటితరువాత నొక్కటిగ యీనాలుక పురుగులను పట్టు అవయవమనియు, ఎరవలె వుపయోగింపబడుననియు స్పర్శశక్తిలేని అవయవమనియు మనకు తెలియని యొకవిధమగు జ్ఞానేంద్రియమై యుండవచ్చుననియు చెప్పబడియున్నది. ఆలోచించిచూచిన ఆఅవయవము యిదేదియును కాదు. క్రొత్తక్రొత్త యూహాలకింకను ఎడమున్నది.

సోమరిదైన ప్రతివిషసర్పమును పెద్దపెద్ద జంతువులు తన్ను త్రొక్కివేయకుండుటకు తన వునికిని తెలియజేయుచు వాటిని హెచ్చరించుటకై పెక్కుమార్గములుకలవు. సాధారణముగ చురుకుదనములేని ప్రాకుడుజంతువు లన్నిటియందును నాలుక హెచ్చరికను తెలియజేయునని తలచుటకు వీలగుచున్నది. నాలుక చిన్నదైనను దానిని కదలించుటచేత యితర ప్రాణులకు హెచ్చరికయు, తనకు లాభకారియు అగుచున్నది. సాధారణముగ సర్పములన్నియు సోమరివి. అందుచేతనే మనలో “మన్నుతిన్నపా”మను లోకోక్తి కలిగినది. ఎంతో యవసరము కలిగినగాని అవి కదలుట కిష్టపడవు.

మనము బాగుగ నాలోచించిన హెచ్చరికను తెలుపుటయను వుపయోగముకన్నను పురాతనమైన మరి యొక వుపయోగము వున్నట్లు వూహించవచ్చును. ఏలనన, మనము పామునేకాక యీనాలుక చిన్నభాగమైన సర్పశరీరమును, దానియొక్క యసాధారణత్వము ప్రకృతియందున్న దానికుండు విపరీతస్థితి యది దానియాహారప్రాణులయందు తన వునికిని తెలియజేయుచు వాటికి గలిగించెడు యభిప్రాయము వీటిని మనము గమనించవలెను.

ఒకపాము కప్పను తరుముచున్నప్పుడు పెక్కుసందర్భములందు యీతరుముట నిరుపయోగమే కావచ్చును కాని, యీకప్పలోనున్న దోషమువలన యట్లు జరుగుటలేదు. ఇట్లు తరుమబడు కప్ప పామును చూడనైన చూడనక్కరలేదు. ఆభావము కప్పకు కలిగినజాలును. భయముచేత కదలలేక పడిపోవును. ఈవిషయము మనము కప్పవద్ద కట్టను పామువలె గదలించి తెలుసుకొనవచ్చును.

ఇంతవఱకు పాము కప్పను ఎట్లుపట్టునో చూచితిమి. కప్పలు సాధారణముగ తడిస్థలములందుండును. కనుక యది పక్షులను మొదలగు జంతువులను ఎట్లుపట్టునో చూడవలసియున్నది.

ఈప్రాణులు చురుకైనవి కనుక పాము సాధారణముగ వీటికి కనుబడకుండ నుండలేదు. పెక్కుసందర్భములందు పాము తన ఎరను కనుబడి దగ్గఱకుచేరును. ఇటువంటిజిత్తు పామునందే కాక ఎదో విధముగ నితరజంతువులయందును చూడదగును. ఈజిత్తు సాధా

రణముగ సాలీడుయందు కానగును. సాలీడు తన యాకారమును దాచుటకు వీలులేని గోడ మొదలగు నునుపైన ప్రదేశములందు యున్నయెడల తన ఆహార ప్రాణి ఈగయే యనుకొందము. పట్టువలన ముందు ధైర్యముగ ఈగవద్దకు పరుగిడును. ఆఈగ సాలీడు రాకను గమనించి తప్పించుకొన జూచెనా సాలీడు కదలక నిలచిపోవును. ఇట్లుండుట ఈగయందు యాశ్చర్యమును పుట్టించుటచేత అది ఎగురక నిలచి చూచుచుండును. సాలీడు కదలుటలేదని ఈగకు తెలియగానే ధైర్యముగ నటునిటు ఎగురుచుండును. ఈగ చూడనప్పుడు సాలీడు కొంచెము ముందునకు జరుగును. ఈగ మరల చూచిన యథాప్రకారముగనే కనుపించును. ఈవిధముగ సాలీడు దగ్గరదగ్గరకు వచ్చును. ఈగమాత్రము ఈవిషయమును కనుగొనలేక యక్కడనే యిటునటు ఎగురుచుండును. సాలీడు మెల్లగ సమయముచూచి ఈగను పట్టుకొనును. ఈవిధముగనే పిల్లియు పక్షులను పట్టుచున్నది.

సాలీడువలెను పిల్లివలెను పాము ఒక్కవుదుటున ముందునకు దూకలేదు. ఆహారప్రాణి పట్టుకొనుటకు వీలగు ఎడమువఱకు జరిగియే రావలెను. కనుక పాము కదలనట్లు కనుబడుచు మెల్లగ జరుగుటయను శక్తిచేత పట్టుచున్నది. ఇట్లు వచ్చునప్పుడు నాలుకనుచాచి త్వరత్వరగా కదలించుట పాము తినుచంపబోవు ప్రాణి మోసగించుటయందు తోడ్పడుచున్నది.

నేలమీద, చలనము కలిగిన పాముకాని లేని పాముకాని యితరప్రాణుల యాకర్షించు దృశ్యమైనట్లు తోచుటలేదు. నక్క, గ్రద్ద మొదలగుప్రాణుల విరోధమును తెలిసి యితర చిన్నచిన్నప్రాణుల భయపడునట్లు పాము విషయమున భయపడునట్లులేదు. ఏలనన పెక్కుమారులు చిన్నచిన్నపక్షులు పామునకు కొన్ని యడుగులదూరముననే ఆహారమును వెదుకునట్లు మనము గమనింపవచ్చును. పక్షులు యప్పుడప్పుడు తమ తలలను పైకెత్తి పామువంకచూచి, మరల తమ పనులందు లీనమైయుండుటను చూచిన పక్షులు పాముయొక్క యునికిని తెలిసికొనియే యుండుననుకొనుటకు వీలగుచున్నది. దీనివలన చిన్న పక్షులు పామునుచూచి భయపడక వాటినిగూర్చి యణుమాత్ర మపాయమైనను శంకించక దగ్గరకు వచ్చునట్లు తెలియుచున్నది. పాముయొక్క ప్రత్యేకమైన యాకారము మృగము దేహమువలెకాక, వృక్ష వర్గములపోలిక గలుగుటయు ముఖ్యమైనది. మరియు విపరీతమైన దానిగమనము వీటన్నింటిచేత బహుశా యీపక్షులు, జంతువులు, యాశ్చర్యముతో చూచుచుండవచ్చును.

ఇట్లు పొంచి యాకలిగొన్న పామువద్ద చేబడిన పక్షికాని లేక జంతువుకాని ప్రాణాపాయమునకు లోనైవున్నది. ఈప్రాణులు పైజెప్పిన వుపాయముల చేత పట్టుబడుచున్నవి. మొదటిది, కప్పవలె భయపడి కదలలేకపోవుట లేక ఈగవలె మోసపోవుట ఈరెండు వుపాయములచేతను ప్రాణముల గోల్పోవుచున్నది. పాముయొక్క నాలుకకు యీరెండువిధములందును ముఖ్యపాత్రకలదు.

సర్పము తన యాహారప్రాణిని పట్టుటకు చలనము లేనట్లు మెల్లగజరుగును. అయినను పెక్కుసందర్భములందు ఆకదలికను కనుగొనవచ్చును. కాని యా నాలుకవలన యట్లు జరుగుటలేదు. నాలుకను త్వరత్వరగ కదలించుటచేతను, లోపలకు బయటకి జాచుట చేతను, ఎదుటనుండు ప్రాణిదృష్టిని యాకర్షించుచున్నది. ఇట్లు ఆప్రాణి ఎదుటనుండు దృశ్యముచేత యాకర్షింపబడి పాముయొక్క గమనమును గమనించలేదు. పైకి ఎత్తబడిన పాము మెడ తలయుమాత్రమే కనుపించును. కాని యివిమాత్రము కదలవు. ఇట్లు పాము మెల్లగజరిగి యీప్రాణిని పట్టునట్లు తెలియుచున్నది. ఆప్రాణియన్ననో పామును తప్పించుకొనుటకు ఎగిరిపోవుటకో పరుగెత్తిపోవుటకో సిద్ధమైయుండినను ఆనాలుక వికారచేష్టలవలన మంత్ర

ముగ్ధులైనట్లు నిలిచిపోవును. ఇట్టి వుపాయముచేత పాము మెల్లమెల్లగ జరిగి ప్రాణిని పట్టుచున్నది.

సర్పమును గురించిన చరిత్ర పుస్తకములవలనను, జంతుశాలలయందు వుంచబడు పాములవలన కాని తెలుసుకొనినవారు పైజెప్పిన విషయములన్నియు నిర్ధారణలేని విషయములని చెప్పవచ్చును. గాని పాములను స్వభావసిద్ధముగను ప్రకృతిసిద్ధముగను గమనించి వాటివిపరీతస్థితిచే నాకర్షింపబడినవారు పైవిషయములందు విపరీతము లేదియు లేవని చెప్పుదురు. సర్పములనుగూర్చి స్వభావసిద్ధముగ తెలుసుకొన వలయునను యాశగలవారలు, దానిని చంపి కాని చెరపట్టికొని కాక, ప్రకృతిసిద్ధముగ, దాని జీవితమును పరిశీలించవలయును. సర్పము తనతో కూడ వుంటియుండు ప్రాణులకేవిధమగు యభిప్రాయమును కలిగించునో యటువంటి యభిప్రాయమే మనయందును కలిగించవలెను.

ఈవ్యాసములో సర్పమునాలుకయే సర్పమునకు సర్వస్వమని కాని, యితరప్రాణులను మైమరపించుట యందు ముఖ్యపాత్రయని కాని చెప్పుటలేదు. కాని నాలుక దానిశరీరమునందు అవసరమైన యొక అవయవమనియు, ఆప్రాణియొక్క విపరీతమైన స్థితివలన నాలుకచేత యితరప్రాణులను దిగ్భ్రమ చెందించు ననియు మాత్రమే తెలియుచున్నది.

పొడుగుపాటి అవయవములేని శరీరము మెల్లగను వింతగను జరుగుచు కాంతికలిగియు లేకయు యుండు చుక్కలు మచ్చలు కలిగి శరమునుపోలి కదలికలేని తల గుండ్రముగను ప్రకాశవంతముగను వెలుగు కను రెప్పలు లేనికండ్లు, పొడుగుగను, ఎఱుపుగనో, నలుపుగనో వుండి చీలికలనుపోలు నాలుక, పెద్దపెదవులు లేని నోటినుండి వెల్లిగ కదలుచుండుట యిదియే పాము.

దీనియాకారమునుంచి గాని యది యితరప్రాణుల యందు కలిగించెడు యభిప్రాయమును గురించిగాని ఒకచిన్న విషయమునుగాని త్రోసివేయుటకువీలు లేదు.

శ్రీమతి కమలా నెహ్రూ గారు

సీ॥ శీలంబునందున సీతామహాదేవి
సాటినీకగుగాదె సత్యచరిత
పతిసేవయందున బడలిసావిత్రియే
సాటినీకగుగాదె సత్యచరిత
బీదపోషణమున ప్రియుడగునీభర్త
సాటినీకగుగాదె సత్యచరిత
దేశసేవనుజేయ దీరుడౌనలగాంధి
సాటినీకగుగాదె సత్యచరిత

తే॥ గీ॥ భారతావని నీసేవ బడయుకొరకు నిన్నుసృష్టించెనాబ్రహ్మ నిక్కముగను
ధరనుచిరకాలజీవివై తనరుమమ్మ కమలనాభునికృపగల్గి గమలనెహురు॥

గార్లపాటి లక్ష్మీగంగమ్మ.

సతీమణి

బులుసు సీతారామమూర్తిగారు

రామారావుగారు బందరులో ఒక గొప్ప న్యాయవాది. చిన్నతనమునుండియు పవిత్రాంతఃకరణమును, విద్యాధిక్యతయు, నందులకుఁదగు వినయము, దీనరక్షాపరతంత్రత, ఉన్నత సంస్కరణాభిలాషయు, భూషణములై నెగడొంద న్యాయవాదివృత్తిచే విశేషము ధనమార్జించి కీర్తిగడించెను. ఆయనకు లేకలేక చిరకాలమున కనేకనోముల ఫలముగా కృష్ణుడను నొకపుత్రుఁడును, శారదయను నొకపుత్రికయుఁగల్గి రూపవిద్యాశీలముల వృద్ధినొందుచుండిరి. క్రమముగ నామెకు పదునైదువర్షముల వయస్సు వచ్చినది. రామారావుగారు యింటఁదల్లి పోరుపడలేక రాజమండ్రిలో బి. యే. చదువుచున్న విశ్వేశ్వరరావునకిచ్చి వివాహ మతివైభవమున నొనరించెను.

* * *

ఆహా దైవమహిమ! తానొకటిఁదలఁచిన దైవమొండుఁదలఁచును. సంపూర్ణ విద్యావతియు జవ్వనియునై యుండి ప్రాణేశుఁడగు విశ్వేశ్వరునితో సకలసుఖముల ననుభవించుచు పవిత్రాశయపూరితమగు గృహిణీధర్మము ననుష్ఠింపఁదలచిన శారదాదేవి యిట్టిదుర్వార్త వినవలసివచ్చునని కలనైన నెవరునుఁ దలఁపలేదుకదా! "పోస్టుజవా"నిచ్చిన వుత్తరము జూచికొని కొంతసేపు నిశ్చేష్టులై యుండి యాలేఖను కోటుజేబులోనుంచి రామారావుగారెచటికో వెడలిరి. యీవిషయముఁ గనిపెట్టుచున్న శారద యాలేఖఁగైకొని యిట్లు చదువుకొనెను.

శ్రీశ్రీశ్రీ రామారావు బావగారికి-

మీ అల్లుఁడు చిరంజీవి విశ్వేశ్వరుఁడు రెండువత్సరములనుండి దుర్వ్యసనలోలుఁడై తనవంతుయావదాస్తిని వెచ్చించియున్నాడు. ఇపుడు నాయాస్తిఁగూడ నపహరించి వేశ్యలకీదలఁచి నన్ననేకవిధములనడిగి విఫలుడై నిన్నరాత్రి 12 గంటలకు నన్ను కత్తితో బొడిచి పలాయనమాయెను. నాకు కాలము సమీపించినది. యికఁ బ్రతుకజాల. సతీమణియగు శారదకిట్టి యిక్కట్టు కలుగుటకు కారణము నేనేగదాయను చింతతో ప్రాణముల వీడుచున్నాను. శారదకు శుభమగుఁగాక

ఇట్లు క్షంతవ్యుఁడు
నారాయణరావు.

యిన్నీసుపేట, రాజమండ్రి.
15—5—1795

ఆలేఖాపఠనానంతర మామెకు గలిగిన విచారభారము వర్ణింప నాదిశేషునకైనఁ దరముగాదన నాశ్చర్యమేమి? లేఖను యథాస్థానమునందుంచి తనపఠనమందిరమున కేగెను.

* * *

రామారావుగారు 'శారదా! యేల మమ్మింత దుఃఖసాగరమున ముంచెదవు, విశ్వేశ్వరుఁడదృశ్యుఁడై యిప్పటికి ఆరువత్సరములపూర్వము. నేటికి వతనిజాడ తెలియదు గదా! మూఁడువత్సరములపూర్వము విజయనగరమున క్షయవ్యాధిచే బాధపడుచుండె ననియు కొద్దిదినములఁ జావనున్నాఁడనియుఁ దెలిసి విజయనగరప్రాంతముల గాలించి విఫలుఁడనైన విషయము విదితమేకదా!

నీతోడి సంస్కర్త్రి వనితలందరు నీశీలముఁ గొనియాడుచు నీకువ్రాసిన లేఖ ద్రోసి నీవిషయమై కృశించి మంచముపట్టిన తల్లిమాట సరకుగొనక నీకై పలువిధముల పరితపించుచున్న నాప్రార్థన దిరస్కరించి యూరక ఉపవాసముల నేల శుష్కించెదు. ఆపితృహంతకుడు జారుడు మూర్ఖుడు!! వాని నామము రాత్రింబవళ్లేమరకస్మరించిన నేమి ఫలము యిదితప్పిన నాయానకలదుసుమా!! నామాటవిని నానిశ్చయించిన వరుఁగూడి మాకమందానందము కల్గింపుము' అని దీనముగా బలికెను. "తండ్రీ యీవిషయములో మీవాక్యములఁ ద్రోచిపుచ్చినందులకు మన్నింపవలయును. తండ్రీ, నిర్మలహృదయమును పవిత్రప్రేమతో విష్ణుస్వరూపునిగా భావించి యాతనికర్పించియుంటినే, అట్టి హృదయమును నేనెట్లు మరల్పుదును. నా తరముగాదు. జయంతకంతులుగాని మన్మథుడుగాని ప్రత్యక్షముగావచ్చి యాచించినను నామానసము చలనమొందునదికాదు. మూర్ఖుడైనను కురూపియైనను వ్యాధితుఁడైననూ భర్తను విష్ణునిగా భావించుటపాడి. నాపతి ననేకవిధముల నెందుకు నిందించెదవు. పూర్వజన్మమున నేమిధనమునో నేనెడఁబాపియుండ నాపాపమునకు పాత్రులెవ్వరు? మనోవాక్కాయకర్మముల ధారవోసి దైవవశమున భర్త విపరీతుఁడైన వికృతింబొందునదియా ప్రేమ!! తండ్రీ, వేయేల? నానియమానుసారముగ నారువత్సరముల కొక మాసము గడువు మిగిలియున్నది. యీలోగా నాభర్తజాడ దెలియనిచో హిమవత్పర్వతమునకుబోయి తపస్సుచేసి పరజన్మనైన నను నాపతిని సచ్ఛీలునిజేసి ననుగూర్పుమని దైవముఁ బ్రార్థించెద. ఇదియే నిశ్చయముఁ నిశ్చయము!!" అని శారదయనెను. ఇంతలో 'పోస్టుజవాను' జాబునిచ్చి వెడలిపోవును. రామారావుచూచి జాబు నిట్లు చదువును:—

తరుణీమణీ శారదా!

పశ్చాత్తప్తుఁడనై ధనాశాపిశాచావేశితుడనై తండ్రినిఁజంపి నీయెడ మహాపరాధమొనర్చితిని. క్షయవ్యాధిపీడితుడనై యున్నాను. కొద్దికాలములో మరణింపనున్నాడను. అంత్యమున నొకసారి దర్శనమిచ్చి రక్షింపుము. క్షమింపుము. ఆర్యాపురం ఏటిఒడ్డున పాకలో నున్నాను.

ఇట్లు క్షంతవ్యుడు,
విశ్వేశ్వరుఁడు,

రాజమండ్రి
14—5—1800

శారదకు ఆనందాశ్రువులు ముత్తియముల పగిది జలజలరాలెను.

మర్నాడు 10 గంటలకు శారదారామా రావుగార్లు ఆర్యాపురం పొకసమీపించిరి. దూరమునను దుర్వాసన విరజిమ్ముచు ఈగల దోలుట కసమర్థుడై పశ్చాత్తాపముతో అసంపూర్ణముగ రామనామముచ్చరించెను. ఆశారద విశాలహృదయ మెట్టిదోకాని ఆవిశ్వేశ్వరుడు నవయౌవన సుందరాకారుడై యామెకు కన్పట్టెను. ఆమెంజూచి యాతని క్షమింపుమని దీనముగఁబల్కెను. వెంటనే యామె హృదయాంతరాళము తరంగితమగుచున్న పవిత్రప్రేమ యుప్పొంగ ప్రాణేశ్వరాయుని కౌగలించుకొనెను.

ప్రేమయున నదియేకదా? ధనయౌవనాదులు కల్గినాడు పైపై వన్నెల్పచరించి లేనినాడు వానినివదలి మఱియొకని నసేవించు కులటల చిత్తములలో మీకెంత మాత్రమయిన తావున్నదా? 'శారదా నీవు ధన్యవు' ఇట్టినారీమణులు భారతదేశమున నింకెందరో కలరు!!

వినుము మనోవాక్కాయము
లన మూఁడుదెఱంగు; లందు సతకిరణం
బనఘు, ప్రధానము గావున
మనమునఁ గైకొన్నభర్త మానందగునే.

భారతము

సావిత్రి

కామేశ్వరి

చోడవరపు రామశేషయ్యగారు

[మేము, మాగృహలక్ష్మి పాఠకులకు కథలు కబుర్లు చెప్పి శ్రమ కలిగించవలయునని గాని, లేక విద్యార్థుల మగు మాయమూల్య సమయమును వ్యయపఱచు కొనవలయునని గాని యించుకంతైనను యభిప్రాయము లేదు. కాని, కరుణాపూరితమును, హృదయ విదారకమగు నొక దృశ్యమును మేము స్వయముగ గాంచియుండుట వలన నది తమ సాన్నిధ్యమున యుంచవలయునను యుత్కంఠయే మమ్ముల నీ కార్యమునకు పురికొల్పినది.]

నేను చాల శ్రద్ధగా చదువవలయునని రాత్రి మూడుఘంటలకే యలారము పెట్టియుంటిని. ఉక్త సమయమున ఘడియారము తనపని తాను చేయ మొదలు పెట్టెను. దాని క్రూరకృత్యముచే మాగది వారలందరి నిద్రయు, భంగమయ్యెను. కాని, శీతల వాయు తీక్ష్ణకరజాలములచే యొకరికి లేచుట కిచ్ఛ కలిగియుండలేదు. నేనుమాత్రము నాడు దురదృష్టము నకు వగచుచు లేచి కూర్చుండి చదువ మొదలిడితిని. నిష్పక్షపాతియగు చలిదేవుని కొకరు యొక్కువయు, ఒకరు తక్కువయు లేదను విషయము స్వానుభవము వలన నాకు తెలిసెను. నేను కూడ బాగుగా ముసుగు పెట్టుకొని పరుండి పఠింప నారంభించితిని. నేను నా తలంపులో బాగుగా చదువుచునేయుంటిని. చదివిన విషయముపై విస్తృతమైన విమర్శన గావించుచునే యుంటిని. కాని నామిత్రుని వ్యాకులస్వనము విని యులిక్కిపడి లేచునంతవరకు నిద్రించుచున్నాననే జ్ఞానము లేకపోయెను.

కన్నడ ప్రాంతవాసియగు నొకమిత్రుడు వ్యగ్ర హృదయుడై కంపించుచు నాయెదుట నిలబడి యుండెను. వారిచెంత దండధారియగు నొక స్వామి వారు కాన్పించిరి. వారిద్దరి నాసమయమున నాదశ లోచూచి చకితుడనైతిని. వారిని గౌరవించవలయునను విషయమే మఱచిపోతిని. కింకర్తవ్యవిమూఢుడనై వారిపైపు తదేకదృష్టిగ చూడ నారంభించితిని. ఇంతలో నామిత్రుడు ఒక యభాగినియగు నాంధ్ర స్త్రీని రక్షించుటకు సిద్ధముగమ్మని హెచ్చరించెను. చేతనాశూన్యుడనగు నాకు వారి కరుణాపూరితమగు శబ్దము వినబడుటతోడనే శరీరమున రక్తనాళములం దున్నరక్తము త్వరితగతిని ప్రవహింప నారంభించెను. కాని శాంతచిత్తుడనై విషయమేమిటని యడిగితిని.

అంతట స్వామివారు తాను గతరాత్రి తెలిసి కొనిన విషయము నిట్లు చెప్పనారంభించెను. "నా మిత్రుడగు యొక మలబారుప్రాంతము వారిచ్చట యొక పండాయొద్ద పనిచేయుచున్నాడు. ఆయన గతరాత్రి తన యజమానుని యింటియందు దకస్మాత్తుగ మరణించిన యొక యాంధ్రుని గాంచెను. శవము యొక్క వివర్ణవదనమునుబట్టి విషప్రయోగము గావింపబడియుండునని నిశ్చయించి దానివలన విషయ మంతయు తెలిసికొనెను. మరణించినయువకుని పత్ని కూడ వచ్చియున్నదనియు, వారు ధనవంతులనియు ఆమెయొద్ద విలువగల నగలు గలవనియు, ఆమె సుందరియనియుగూడ చెప్పెను. శవదహనము రాత్రి పండ్రెండుఘంటలకు జరిగిపోయినట్లు తెలిసెను."

ఈ విచారపూరితమును, అమానుషకృత్యమును వినిన నాగదియందలి మిత్రులందరు రొక్కపర్యాయముగ యుగ్రులై పోయిరి. ఆపండా నిప్పుడే తుదముట్టించెదమని బలువడ నుద్యుక్తులైరి. కాని వారినందఱిని శాంతిపఱచి యొక కన్నడిమిత్రుని ఒకమలబారు

మిత్రుని వెంటతీసికొని స్వామివారివెంట పయన మైతిమి. ఈదుఃఖవార్త నామనస్సును పరిపరివిధ ముల పీడింప నారంభించెను. ప్రతివానిపాదములా యభాగిని రక్షణార్థమై పరువిడుచుండెను. అందఱి హృదయములు దడదడకొట్టుకొనుచుండెను; అందఱి నాసికాపుటములనుండి వేడినిట్టూర్పులు వెలువడు చుండెను. మేము సాధారణముగా నడచుచుంటిమనియే భావించుచుంటిమి గాని మార్గస్థులు మాయీ యాతురతతో పరుగెత్తుచుండుటగాంచి నివ్వెరపోవు చుండిరి.

౨

మాపాఠకులకు కాశీనగరపు గొందులపరిచయము గావించిన తరువాత మేము మానిర్దిష్టస్థానమున ప్రవే శించెదము. ప్రాచీనకాలమునుండియు పిలువబడు చున్న కాశీపట్టణమున తమకు అన్నియు సందులే గాని యొకవిశాలమగు మార్గమైనదొరకదు. ప్రతి సందును, సామాన్యముగు యిద్దరిమనుజులకు మాత్ర మాతిథ్యమిచ్చునంత విశాలము కలిగియుండును. దుర్గంధ పూరితమగు—కాదు—సకలపాప పరివేష్టితములగు నాసందులలో భయంకరపాపభయముచే గాబోలును లోకరక్షకుడగు నాదిత్యుడుకూడ తన ప్రచండకిరణ జాలముల పొరబాటువనైనను ప్రసరింపనిచ్చుటలేదు. కాని మనకొకపర్యాయము యీపవిత్రమార్గముగుండ ప్రయాణము చేయకతప్పదు. జాగ్రత్త; సావధాను లరై ముందున కడుగిడుడు. క్రిందచూచిన చిన్నప్పుడు త్రాగిన దొండాకుపసరుకూడ బయటపడవలసి నదే!! పైకిచూచినచో పరమపాపనియగు వైతరణీనది స్నానము తప్పదు. ఈసందులయుత్పత్తికి చాల కారణములు తెలుపబడుచుండును.

ఇప్పుడిట్టి సందుగుండ మేము పోవలసియున్నది. ఒకపర్యాయము కడు పార వాయుసేవనముచేసి జేబురుమాళ్ళతో ముక్కులు గట్టిగమూసుకొని, భగ వంతునిపై భారమువైచి ముందునకు సాగితిమి. మేము చేరవలసినగృహము—కాదు కాదు—భూతగృహ మొక సందుచివరగయుండెను. ఇచ్చట భూతగృహ నిర్మాణమునకు కారణము మహమ్మదీయుల యాక్ర మణమనియే చెప్పుదురు. ముసల్మానులు ముట్టడించి నపుడు యీగృహములందు హిందువులు తమ యాత్మ రక్షణ చేసికొనుచుండెడివారట. ఇవి ముఖ్యముగ స్త్రీలకై యేర్పాటు గావింపబడినవట.

ఉద్రేకపూరితులమై యింతవరకు వచ్చితిమేగాని ముందు చేయవలసిన కార్యమేమియో యొక్కరును నాలోచించియుండలేదు. స్వామివారాస్థానమునకు చిరపరిచితులగుటచే మేము చేరవలసియున్న గృహ మునుగుర్తించి దానికి కొలదిదూరముగనే మమ్ముల నందఱిని నిలబడుట కాజ్ఞయొసంగిరి; మరియు ముందు చేయవలసిన విషయమేమని ప్రశ్నించిరి. అప్పుడు మా తెలివితక్కువకు మిగుల పశ్చాత్తాపపడి వారినే సలహో యీయవలసినదిగ కోరితిమి. తుదకు మేమంద ఱము దీర్ఘముగ నాలోచించి యొక పథకమును పన్నితిమి.

నేను నామిత్రులనందఱినివిడచి నలువైపుల పరి కించుచు ముందునకు సాగితిని. నెమ్మదిగ సందా యింటిముందునకు చేరితిని. తలుపులు మూయబడి యుండుటజూచి సంతసించితిని. మరల నలువైపుల చూచి తలుపుయొద్దకుచేరి రంధ్రములగుండ లోపకుల చూచితిని. అంతయు నంధకారమయము. చెవియొగ్గి వింటిని; ఎచ్చటనుండియో స్త్రీరోదనధ్వని వినవచ్చు చుండెను. ఆధ్వని నాకర్ణకుహరముల ప్రతిధ్వనిం చుటతోడనే శరీరమంతటను ఉష్ణరక్తము వెల్లివిరసి ప్రవహింప నారంభించెను. ఇకనేమియు నాలోచింప నవసరము లేకపోయెను. తలుపులు గట్టిగ గ్రుద్దుచు కేకలువేయ నారంభించితిని.

ఎట్టకేలకు తలుపులు తెఱువబడినవి. కాని యప్పుడుకూడ నిరాశయే నాలుగువైపుల నృత్య మాడుచుండెను. కొంతసేపటికి యొకదాని తలుపు

ప్రక్కనుండి యెదుట ప్రత్యక్షమయ్యెను. మేమిద్దఱము ఒకరినొకరు బాగుగ ఆపాదమస్తకము పరీక్షించుకొంటిమి. ఆమె భావములన్నియు తెలిసికొంటిమి. నాభావములన్నియు మఱుగుపరచి పండా వారెక్కడయని యడిగితిని. ఆమె నాప్రశ్నకు ప్రత్యుత్తరమీయకుండగనే నాపుట్టుపూర్వోత్తరముల నడుగ మొదలిడెను. నేనామె యడిగిన ప్రతిప్రశ్నకు లేశమైన ననుమానము లేకుండగ ప్రత్యుత్తరమిచ్చితిని. అప్పుడామె పండాగారిని పంపుదునని లోనికిబోయెను.

ఆమె లోపలికి వెళ్ళుటతోడనే నేను రోదన ధ్వని ఏదిక్కునుండి వచ్చుచున్నదాయని చూడ నారంభించితిని. కాని మనుష్యుని యడుగుల చప్పుడు వినబడుటచే యేమియు తెలియగనివానివలె నాస్థానమున నేను నిలబడితిని. ఇంతలో పండాయచ్చటకు వచ్చిచేరెను. వానిని గాంచుటతోడనే ఫిలిమ్‌లోని రాక్షసాకృతి జ్ఞప్తికివచ్చెను. వచ్చుటతోడనే యెవరు నీవని తీవ్రముగ ప్రశ్నించెను.

నేను:—అయ్యా! మాదాంధ్రప్రాంతము. ఇచ్చట యూనివర్సిటీలో చదువుకొనుచున్నాను (యూనివర్సిటీ పేరుచెప్పితే పండాలందఱకు చాలభయము) మాబంధువుడగు రాజేశ్వరరావుగా రిచ్చటకు యాత్రకై వచ్చియున్నారని తెలిసినది. వారికై రెండుదినములనుండి వెదకుచున్నాను. నేడు వారిచ్చట యున్నారని తెలిసి వచ్చితిని.

పండా:—అయ్యో! అట్లాగా! ఆయనగారు మీబంధువేనా? పాపము; విషజ్వరమువచ్చి నిన్ననే చనిపోయినారు.

నేను:—అయ్యో! అయ్యో! చనిపోయినారా? ఎంతఅదృష్టవంతులు? ఇట్టి పుణ్యక్షేత్రములోను అందులో తమవంటి సుహృదయులగు వారియాత్రయందునను మరణించుటెంత గొప్పయదృష్టము? వారెంత మహాపుణ్యము చేయబట్టియోగదా యిట్టిమరణము సంభవించినది.

పండా:—కాశీలో యెంతపాపముచేసినను, చనిపోవుసమయమున స్వర్గప్రాప్తియేగాని నరకము పేరు వినవలసిన యవుసరము లేనేలేదు.

నేను:—(అది విననట్లుగా) రాజేశ్వరరావుగారి భార్యామాపినతల్లిగారి కుమార్తె. పాపమామెకు చిన్నతనమునందే యింతకష్ట మనుభవింపవలసి వచ్చినదిగదా? దయచేసి ఆమె యెచ్చటయున్నదో చూపింపుడు. ఆమెకు నావిచారమును ప్రకటించి కొంచెమోదార్చదను.

పండా:—(ఉలిక్కిపడి వికృతస్వరముతో) అబ్బే! ఆమె యిచ్చటలేదు. నిన్ననే వారిదేశము వెళ్ళిపోయినది.

ఇది వినుటతోడనే పిడుగు పడినట్లైనది. వేరొక మార్గమేమియు స్ఫురించుటలేదు. మనసైపులమాదిరిగా స్వతంత్రించి యేమగవాడు లోపలకు వెళ్ళజాలడు. ఇచ్చట ఘోషాపద్ధతి చాల కఠినముగాయుండును. కాని యింతలో మొదట నాకు వినిపించిన యాక్రందనమే యీపర్యాయము ద్విగుణీకృతముగ వినిపించెను. నేనదివిని, ఆయేడ్పువా రెవరని యడిగితిని.

పండా:—ఆమె మాయింటావిడ. ఇప్పుడే మాయిద్దఱికి పోట్లాటజరిగినది. నేనామెను కొట్టితిని. అందులకై యేడ్చుచున్నది.

నేను:—కొంచెమునే పూరకుండి కాదు: తాము, నన్ను పరిహాసము చేయుచున్నారు. ఆస్వరము మా సోదరిదే! నేనిదివఱకు చాలపర్యాయములు వినియుంటిని.

నాయీమాట వినుటతోడనే పండా ముఖాకృతి వికృతినొందెను. ముఖమున యిదివఱకుగల కొంచెము కళయుగూడ యంతర్ధానమయ్యెను. వానికేమియు చెప్పుటకు తోచలేదు. చివరకు కోపముతో 'నీవు పొరపాటుపడుచున్నా' వని చెప్పి లోనికిబోవనుద్యుక్తుడయ్యెను. ఇది గాంచి క్రోధభయశోకావమానము

లచే నాకంత మవరుద్ధమయ్యెను. శరీరమంతయు కంపింప నారంభించెను. ఇంతలో కృపానుయుడగు సర్వేశ్వరునికృపచే నామిత్రులు వచ్చిచేరిరి. వారు నన్నెరుగనట్లుగనే నటించుచు, పండాతో యితర సంభాషణ మారంభించిరి. ఇట్లు జరుగుచున్న సంభాషణము విని కాబోలు లోపలనుండి 'రక్షింపుడు; రక్షింపుడు;' అను భయార్తనాదము వినవచ్చెను. అదివినుటతోడనే నాయుద్వేగావేశముచే యుప్పొంగిపోయెను. వెనుకముందు చూడక యొక్కపారిగ యచ్చటకుఁ బరువిడితిని. అచ్చట దృశ్యముగాంచి చకితుడనైతిని. సీతాశోకవాసము తలంపునకువచ్చెను. అది వినుటయే గాని ఇది ప్రత్యక్షముగ గాంచితిని. ఆమెకంటికి మంటికి నేకధారగా నేడ్చుచుండెను. ఆదుఃఖసాగర ప్రవాహమున నచ్చటయున్న శిలాప్రతిమలు (లింగములు)గూడ కొట్టుకొనిపోవునా యనునట్టులదోచెను. దుఃఖావేశముచే నాకు బాహ్యజ్ఞానము లేకపోయెను. కాని నాకు తెలియకుండగనే సోదరి! భయపడకుము, నీసోదరు డిచ్చటనే యున్నాడనుమాటలు నానోటి నుండి వెలువడెను. ఈమాట లచ్చటయున్న స్త్రీలకు తెలియలేదు. వారు నావంక తమ నిశిత కటాక్షములఁ బఱప నారంభించిరి. ఆ దుఃఖిత యొకమాఱు నావైపుచూచి మరల యినుమడించిన స్వరముతో యేడువ నారంభించెను. నేనిట్టివిపత్తులలో చిక్కుకొనుట కిదియే ప్రథమపర్యాయము. సందర్భానుసారముగ యోదార్చుట నాకించుకంతైనను తెలియదు. ఆమె యాక్రందనము నన్ను మరింత యుస్థిరునిగ గావించి వైచెను.

భయంకరమును, కరుణాపూరితమును, హృదయభేదకమునగు నామె శోకారవమును విని నామిత్రులు కూడ పరువిడివచ్చిరి. వారివెంట పండాకూడ వచ్చి నాడని చెప్ప నవుసరముండదు. వీరందఱు వచ్చుటతోడనే దాసీతప్ప యటనున్న మిగిలిన స్త్రీలందఱు లోనికిపోయిరి. నామిత్రులుకూడ ఈకరుణాదృశ్యముగాంచి నిశ్చేష్టులైరి. వారందఱు భిన్నభాషల వారగుటచే నామె నోదార్పజాలకపోయిరి. కాని నాకున్న డిమిత్రుడు తెలుగునందు తనకుగల స్వల్ప జ్ఞానముతో నామె నోదార్పనెంచెను. అయన యోదార్పుమాటలను వినుటచే నాదుఃఖసమయమున నాకు నవ్వు వచ్చుటయేగాక, యేడ్చుచున్న ఆమె గూడ కొంతవరకు తనదుఃఖమును మఱచిపోయెను. ఈయవకాశమును పొంది నేనామె విపత్తును తెలిసి కొన ప్రయత్నించితిని. నామాటలను విని మరల యామె తన దుఃఖసముద్రములో మునింగిపోయెను.

పండామహాశయుడు మా యీప్రవర్తనమునకు మనస్సులో చాల కోపించుకొనుచుండెను. కాని మాతో యేమియు చెప్పజాలకుండెను. మమ్ముల నొక పర్యాయము తీవ్రముగజూచి బయటకువెళ్ళెను. ఆ చూపునందు,కృత్రిమము, యీర్ష్య, ప్రతీకారము మిళితమైయుండెను. అయన వెళ్లునపుడు తలుపుబయట బంధించినశబ్దము మాయందఱకు వినవచ్చెను. ఇప్పుడు మే మాగదిలో బంధితులమైపోతిమి. బయటకుచేరు మార్గమేమియు కాన్పించుటలేదు. దాసీ తనశక్తి కొలది, యేడ్చుచున్న యామెనోదార్ప ప్రయత్నించుచుండెను. మేమందఱము వెంటనే యామె హృదయమును గనిపెట్టితిమి. నా కించుక ధైర్యముకలిగినది. వెంటనే జేబునుండి పదిరూపాయలనోటునుదీసి యామె చేతియందిడి తల్లీ! నీవు మమ్ములనందఱ నీయాపద నుండి రక్షింపుమని కోరితిని. ఆమె మొదట చాల సందేహించెను. మాయందఱి ప్రార్థనవినుటచే నామె హృదయ మించుక ద్రవీభూతమయ్యెను. కొంచెము దనుక యాలోచించి నలువైపులజూచి యానోటును గుప్తపఱచెను. నేను కామేశ్వరికి ధైర్యముచెప్పి రానున్న యాపదనుండి తప్పించుకొనుటకుగాను మా వెంటరావలయునని ప్రార్థించితిని. సుగుణవతియగు నామె వెంటనే యంగీకరించెను. ఆ దాది మమ్ముల నందఱి నొక గుప్తమార్గముగుండ బయటకుచేర్చెను. నా మలబారుమిత్రుడు సాధ్యమైనంతవరకు కామే

శ్వరి సామాను, పెట్టెను తీసికొని వెనుకనుంచి మనుష్యుల గలసికొనెను. కామేశ్వరి నగలింతవరకు చెక్కుచెదరకయుండెను. మే మెంచిన మార్గము, గంగానది యొడ్డున గల కేదారుఘట్టమునకు చేరెను. మాకందఱకు పూర్తిగ ధైర్యము వచ్చెను. కాని పండా వెంటాడు సేవారాయను భయముచే యచ్చటనుండి వెంటనే పయనమై, హనుమాను ఘట్టమునందుగల స్వామివారి యాత్రికమునన ప్రవేశించితిమి.

౪

రాజేశ్వరరావు తణుకు తాలూకా మాచర్ల గ్రామ కాపురస్థుడగు ధనవంతుడు. ఆయనకు ముప్పది యెకరముల సుక్షేత్రమగు మాగాణిభూమియు, కొబ్బరి, పనస, అరటి తోటలును గలవు. వానిపై సాలీనా మూడు వేల రూప్యము లాదాయము వచ్చును. ఆయన తల్లి దండ్రుల కేకమాత్ర పుత్రుడు. చిన్నతనము నుండియు మిగుల గారాబముగ పెంచబడెను. పాపము రాజేశ్వరరావు చిన్నతనమునందే, మాతాపితలను గోలుపోయెను. రాజేశ్వరరావు, సుందరుడును, ఉత్సాహవంతుడును, బుద్ధిమంతుడును, తెలివిగలవాడును యగు యువకుడు. కాని యేకారణము చేతనో తగినంత విద్యాజ్ఞానము లేదు. అందువలన ప్రపంచ జ్ఞానశూన్యుడని వేరుగ చెప్ప నవసరముండదు. మనరాజేశ్వరరావు విచ్చలవిడిగ ఖర్చుచేయుచు జీవిత సుఖలాభమును పొందుచుండెడివాడు. కాని పతిసేవాపరాయణి యగు కామేశ్వరి కాపురమునకు వచ్చిన తరువాత ఖర్చు యించుకంత తగ్గెను.

కామేశ్వరి సుందరియు, సుశీలయు, సుగుణవతియు, పతిభక్తిపరాయణియునై యున్నది. ఆమె యెప్పుడునూ, పతిసేవ చేయుటయం దించుకంతయును లోపము కలుగనిచ్చెడిది కాదు. ఇట్టి సుగుణ ఖనియగు పత్నిని గాంచి రాజేశ్వరరావు అత్యంత ముదమందుచుండెడివాడు; మరియు తాను ధన్యుడనని తలంచుచుండెడివాడు.

రాజేశ్వరరావును సదా తన జన్మదాతలగు తల్లిదండ్రుల ఋణమెట్లు తీర్చగలనాయను చింతయే బాధించుచుండెడిది. పెద్దల యుపదేశముల వలన కాశీ, గయా, ప్రయాగాది పుణ్యక్షేత్రములలో పితృతర్పణ మర్పించిన తన పూర్వజుల యాత్మకు శాంతి కలుగుననియు, వారికి స్వర్గప్రాప్తి కలుగుననియు తెలిసికొనెను. అదివిని నప్పటినుండియు యాత్రకు బయలుదేరవలయునను యుత్కంఠ వానిని బాధించుచుండెను. తుదకొక శుభముహూర్తమున, పతివ్రతయగు పత్నిని వెంట దీసుకొని, పరమపావనియగు వారణాసికి ప్రయాణమయ్యెను. ధనికుడగు రాజేశ్వరరావు యాత్రకు బయలుదేరెనన్న యింకేమి తక్కువయుండును. కావలసినంత సామాను, ధనము తీసుకొని బయలుదేరెను. ఉక్తసమయమున కాశీస్టేషన్ వచ్చిచేరెను.

స్టేషన్‌లో దిగుటతడవుగనే పండాలందఱు రాజేశ్వర రావును ముట్టడించిరి. ప్రతిపండాయును వివిధములగు సదుపాయములను చేయుదుమని తమతమ మామూలు పాటలను ప్రారంభించిరి. పాపము రాజేశ్వర రావుకు వారిగోల యేమియు తెలియుటలేదు. తమాషా చూస్తూ యట్లే నిలబడిపోయెను. పండాలకు ప్రయాణీకుల స్థితిగతులను కనిపెట్టుటలో యెక్కువ శ్రమ యుండదు. వారు వెంటనే మనరావుగారి దశను తెలిసికొనిరి. వారిలో మన పండాగారికి రెండు తెనుగు మాటలు వచ్చును. "మా వెంటరండి, మీకు బాగా చేస్తాను." ఈ బాగాచేస్తాననే దాని కర్థమేమిటో రాజేశ్వరున కేమి తెలియును. అంధకారములో దీపపు వెలుతురు కాన్పించినట్లు, హిందీభాషా ప్రపంచములో తెలుగు మాట్లాడువాడు దొఱకేటప్పటికి చాలసంతసము కలిగెను. వెంటనే మారుమాట చెప్పకుండ "టాంగా"లో యెక్కి పండాగారి గృహమునకు చేరెను.

మొదటిదినమున గంగాస్నానము, విశ్వేశ్వరుని దర్శనము పూర్తియయ్యెను. రెండవదినమున పితృతర్ప

ణము మెందరకైనవి జరుగవలసియున్నది. కాని పాప మా సాయంకాలమే రాజేశ్వరరావునకు తీవ్రమగు జ్వరము వచ్చెను. పండా మొట్టమొదటనే తన చాతుర్యము చేసెను, ఉపచారములు చేసెను, రాజేశ్వర రావు కృపకు పాత్రుడయ్యెను. ఇప్పుడు రాజేశ్వర రావు పండాగారి చేతిలో కీలుబొమ్మ. జ్వరము వచ్చుటతోడనే పండా తన యాదార్థ్యమంతయు ప్రకటించుచు మందుతీసికొనివచ్చి యిచ్చి, దీనితో రేపటికి పూర్తిగ పోవునని చెప్పెను. ఏమిటి? అని యడుగువారెవరూ లేరుగదా? ఇతరసహాయము లేక పోవుట చేతను, పండా యందుగల విశ్వాసము చేతను ఆతనిచ్చిన మందు త్రాగెను.

జ్వరము తగ్గుటకు మారుగ హెచ్చిపోవుచుండెను. అదిగాంచి కామేశ్వరికి, యాతురత యెక్కువయ్యెను. కాని, అబలయగు నామె యేమి చేయగలదు? భగవంతునిపై భారమునైచి రోగియగు పతికి సేవచేయు చుండెను. మఱుచటి యుదయమునకు రాజేశ్వరరావు ముఖము వివర్ణమై పోయెను. అదిగాంచి కామేశ్వరి కనుమానము కలిగెను. ఆమె సంజ్ఞాపూర్వకముగ డాక్టరునిఁ బిలువమని వినయపూర్వకముగ పండాను ప్రార్థించెను. దురాత్ముడగు నా పండా కీమె దీనాలాపములు, యేమి రుచించును? తీసికొనివచ్చెదనని చెప్పి వెడలెను కాని సాయంకాల మైదుఘంటలవరకు తిరిగి రాలేదు. కామేశ్వరి దుఃఖమునకు మేరలే కుండెను. ఇంటిలోని స్త్రీలెవరును నామె నోదార్చు టకు వచ్చియుండలేదు. పాపము దాసీమాత్రము మూగభాషతో కామేశ్వరి కంతచరిత్రయు తెలియ జెప్పెను. కామేశ్వరది వినుటతోడనే మూర్ఛిత యయ్యెను. మూర్ఛనుండి లేచి చూచునరికి పతి స్వర్గ స్థుడై యుండెను.

విదేశములలో దురాత్ముడగు పాషండుడును, ధన పిశాచియునగు పండావలన పతి మరణము సంభ వించినప్పు డబలయగు కామేశ్వరి యేమి చేయగలదు? ఆమె హృదయము దుఃఖావేగముచే భిన్నభిన్నము లయ్యెను. ఆమె స్పృహ లేకుండగ పతి శవముపై పడిపోయెను.

మఱుచటిదినము స్పృహవచ్చినప్పటికి, కామేశ్వరి, తానొక చీకటిగదిలో యుంటినని తెలిసికొనెను. నలుదైపుల గాంచెను. ద్వారములన్నియు మూయబడి యుండెను. తన కీదశ యెట్లు కలిగినదాయని యాలో చింప మొదలిడెను. క్రమక్రమముగ గతదినమందలి భయంకర దృశ్యమంతయు తలంపునకు వచ్చెను. స్మరణకు వచ్చుటతోడనే యేడువ నారంభించెను. ఈ యేడుపు విని యింటిలోని స్త్రీలచ్చటికి వచ్చి చేరిరి కాని యెవరును కామేశ్వరి కొకించుకైనను ధైర్యము చెప్పువారు లేకపోయిరి. ఈ రోదనధ్వనియే మొదట నాకు వినిపించినది.

మే మిచ్చిన తంతివార్తవలన, కామేశ్వరి సోదరుడు మూడవదినమున కాశీవచ్చి చేరెను. నా మిత్రులు స్టేషనుకు వెళ్ళి వారిని తీసుకొనివచ్చిరి. ఈ మూడుదిన ములలోను కామేశ్వరి పవిత్ర చరిత్ర నంతయు గాంచి యానందాంబుధి నోలలాడితిమి. ఆమె పతిభక్తికచ్చెరు వొందితిమి.

స్వామివారికి మూడుదినములలో, కేసుచేయుట కేదైన మార్గము దొఱుకునేమో యని రహస్యముగ ప్రయత్నించిరి. ఆయన ప్రయత్నము పండాలకు దెలిసిన, గంగార్పితము కావలసినదే. పండాలతో జగడమాడి కాశిలో యెవరు నివసించగలరు? అందుచే చాల జాగ్రత్తగ ప్రయత్నము చేయవలసి వచ్చెను స్వామివారికి. మేముకూడ స్వామివారి మలబారు మిత్రుని చాల నిర్బంధించితిమి. ధనాశ జూపించితిమి. కాని నిరర్థకమయ్యెను. ఎంతచెప్పినను, ఆయన విన లేదు. ప్రాణములందాశ యెవరికి యుండదు! అంతే ఆత్మత్యాగులు లేరని నా యభిప్రాయము కాదు. తుదకు మాకేమియు వేరొక మార్గము గాన్పించ నందున, కామేశ్వరిని ఆమె సోదరునితో వారి గ్రామమునకు పంపివైచితిమి.

శారద లేఖలు

సౌభాగ్యవతి కల్పలతకు— నెచ్చెలీ!

అది అభివృద్ధియో, క్షీణతయో ఉత్థానమో, పతనమో, ముందడుగో, వెనకడుగో, లాభమే కలుగుచున్నదో, నష్టమే సంభవించుచున్నదో, ఇది మంచికే వచ్చినదో, చెడుటకే వచ్చినదో, ఇటీవల మనదేశమున కుప్పలు తిప్పలుగా నుప్పతిల్లుచు నఖండవ్యాప్తి గాంచుచున్న హాస్యపత్రికల వలన నేమి ప్రయోజనము కలుగనున్నదో వీని యుద్దేశమేమియో యెంత యూహించినను బోధపడుట లేదు. కాని వీనిలోని కథానకములను, గేయములను, చిత్రములను, తిలకించిన మాత్రము విపరీతమైన భయము, విచారము, కంపరము, మాత్రము కలుగుచున్నది.

హాస్యరసమును పోషింపనెంచుచో లోకములో అనేకవిషయములుగలవు. ఏదిసౌమ్యముగా ప్రజలకుచెప్పనగునో దానిని రచయిత నిపుణుడగుచో హాస్యరసముతో మేళవించియు చెప్పవచ్చును. సౌమ్యముగా వెల్లడించినదానికంటె యిదియే ప్రజల నెక్కువ యాకర్షించును. కాని యదియేమి కర్మమో నేటివినోద విమర్శకులకు హాస్యరసమును పోషించుటకు స్త్రీ దప్ప వేఱువస్తువు కాన వచ్చుటలేదు. ఏ వినోద పత్రికనైన విప్పి చూడుము కథపేరునందును కథకుల పేరునందును మార్పుండునేగాని కథా వస్తువునందు మాత్రము మార్పుండదు. ఏదియో నెపముగ స్త్రీని వర్ణించుటయే వారిలక్ష్యము. ఎంత సారముగల వస్తువునైనను, సముచితముగను, మితముగను నుపయోగించిన దానివాసెము కనుపించునుగాని విపరీతముగ వినియోగించిన వెగటుగనుండదా? నేటి వినోద కథానకము లట్టి వెగటునకే కారణమగుచున్నవి. కల్పలతా, నీ యభిప్రాయ మెట్లున్నదో గాని రాను రాను హాస్య కథలుగల పత్రికలను చూడకనే ఆవలపారవేయవలయునని బుద్ధి పొడముచున్నది. స్త్రీయనిన వీరొక జడపదార్థ మనుకొనుచున్నారో, విచిత్రయంత్ర మనుకొనుచున్నారో, ఆటవస్తు వనుకొనుచున్నారో, యథేచ్ఛముగా వర్ణించుటకు, వెక్కిరించుటకు, పొగడుటకు, తెగడుటకు సర్వాధికారములుగల స్వాస్థ్యమనుకొనుచున్నారో, నాకు తెలియుటలేదు. స్త్రీలుగూడ నొక మానవమాత్రులనియు, వారికిని బుద్ధి, జ్ఞానము, మంచిచెడ్డలయందు విచక్షణ మున్నగు లక్షణము లుండుననియు, నెవరైన నొవ్వనాడిన కోపతాపములు

పొందుదురనియు, వీ రూహించుచున్నారో లేదో? తాము వ్రాసెడి వికృతపు కథల నారసి స్త్రీ లెల్లరెంత యసహ్య పడుచున్నారో వీరు తెలిసికొనుటలేదు. స్త్రీలు గదా వారిపై మనకు సర్వాధికారముగదా! వారిపై మనకలము నల్లేరుపై బండిగదా! వారిని వర్ణించుటకు మనము బిడియ పడవలసిన పనిలేదుగదా అని మొండిధోరణనే గాని యిట్టిరచనలు వ్రాయుటవలన తమ గౌరవము నెంతకోల్పోవుచున్నారో వారికి తెలియునట్లున్నది. ఈ మధ్య నేనొకపత్రికను చూచితిని. అందులోనొక కథ యున్నది.

రచన చాలమనోహరముగా నున్నది కాని కథలోని విషయము గమనింప మనసు నీరైనది. పాతికేండ్ల విధవట, పదునైదేండ్ల బాలుడట, ఆ విధవ యీ పసివానిని వరించినదట, పట్టుచొక్కాలు, పట్టు లాగులు, కుట్టిస్తాననీ, పట్టణవాసపు చదువు చెప్పిస్తాననీ, పిలుచుకొనిపోయినదట, పట్టణములో కాపురమట, బాలుడు పెద్దవాడై నాడట కాలేజీ చదువు చదువుచున్నాడట, భార్యాభర్తల పగిది మెలగుచున్నారట, ఆమె బిడ్డను గని చచ్చిపోవుచుండ ఆమె నీకేమగునని పాదరీవచ్చి అడుగగా చెప్పలేకపోయినాడట. ఏమికథయిది! ఇట్టి కథలు వ్రాయుట వలన వ్రాయువారికి గాని చదువువారికి గాని యేమైన ప్రయోజనముండునా? కల్పితా! రచయిత లెంతచక్కని కల్పనను సరసమైన రచనను చేయగల వారేనను కథలో నిట్టి విషయము చేర్చబడుటచే వారి దివ్య లేఖిని యపవిత్రమగుచున్నది.

ఈ మధ్య మా స్త్రీసమాజములో కొందఱు బాలిక లొకహాస్య పత్రికను "నేను తీసికొని వెళ్లెద, నేను తీసికొని వెళ్లెద"యని వాదులాడుకొనుచుండిరి, వారి వాదమును విని మనమిత్రురాలు సావిత్రమ్మ "ఏమిటీ హాస్యపత్రికకోసమా? మీరింత వాదులాడుకోటం? మీ రెవ్వరూ చదువవద్దు ఆ పత్రిక నిక్కడ పడేసివెళ్లండి. మీరు చదువతగిన పత్రికలు కావవి" అని గట్టిగా మందలించి వాళ్ల చేతులోని పత్రిక లాక్కొనెను, "ఏమి సావిత్రిమ్మా! పిల్లలను హాస్యపత్రికలు చదువవద్దని గట్టిగా మందలిస్తున్నావు. హాస్యాలంటే నీకు గిట్టదా?" అని నేను సావిత్రమ్మతో నవ్వుతూ అంటిని. 'ఎబ్బే, హాస్య పత్రికలని పేరేగాని వీటిలో ఏమిహాస్య మున్నదమ్మా! అన్నీ వట్టి పాచిపచ్చి శృంగారపు వలపు కథలు, ఇవి చదివితే పిల్లలు పాడై పోరూ? పసివాళ్లు వాళ్లకేమి తెలుసు? మనమే వాళ్ల నిట్టివి చదువకుండా కనిపెట్టాలె" నన్నది. నిజమే హద్దు పద్దులేని యువతీ యువకుల ప్రణయగాధలే గదా యెందుచూచినను. కవుల కిదియే వస్తువై పోయినది. కథకుల కిదియే వస్తువై పోయినది. గాయకుల కిదియే వస్తువై పోయినది. చిత్రకారుల కిదియే వస్తువై పోయినది. కోమల హృదయులగు బాల బాలిక లిట్టివి తిలకించినచో సావిత్రమ్మ చెప్పినట్లు ప్రమాదమనుటలో సందియమేమున్నది? వయసే పాపిష్ఠిదే: మనసే చపలమైనదే; ఇంద్రియములే

స్వాభావికముగా సాధుత్వమెఱుగని స్వైరిణులవంటివే; పతన హేతువులగు యిన్ని వికార గుణములు మనుజప్రకృతికి సహజముగనే యమరియుండ నగ్గికి వాయువును తోడు చేసినట్లు వానినింకను రెచ్చగొట్టుటకు ద్రోహదములగు రచనలను రచించి లోకముపై విసుచుట యెంతపొరబాటు కల్పలతా! ఏమిచెప్పవచ్చును? ఈ రచనలు చేయువారు అవ్యక్తులుగారు. అల్ప విద్యావంతులుగారు అల్లరి చిల్లరవారుగారు. ఇంచుమించుగా యింగ్లీషు విద్య బాగుగా నభ్యసించి బి. ఏ. ఏం. ఏ. మున్నగు పట్టములను బడసిన విద్యాధికులు; పెండ్లాము పిల్లలు గలవారు, నలువురిలో తిరుగనేర్చినవారు, ఇట్టివీరు ఔచిత్యమునువీడి యప్రశస్తములగు ప్రణయగాధల నల్లి అదియే పనిగ పత్రికల కంపుచున్నచో వీరి కెవరు కాదని చెప్పగలరు? తెలియక చేసెడివారి కిది తగవుగాదని చెప్పవచ్చునుగాని బుద్ధిపూర్వకముగ జేయువారి నెవరు మందలింపగలరు.

"ఆహార నిద్రాభయమైథునాని సామాన్యమేతత్ పశుభిర్నరాణాం" అనుసూక్తిప్రకారము పశుపక్ష్యాదులన్నియు ఏకథయు చదువకయే, ఏ గీతము నాలింపకయే, ఏ చిత్రమును దిలకింపకయే దాంపత్యధర్మము లెఱిగి ప్రవర్తింపుచుండ ప్రతిజీవియందు సహజముగా నేర్పడియున్న విషయేచ్ఛల కింత ప్రాముఖ్యమేల? వీని నిరోధించుటకు యత్నము గావలయును గాని అవలంబించుట కాందోళన పడ నక్కఱలేదు?

భగవంతుడు మనుజుని సృష్టియందలి జీవరాశియందంతటిలో భిన్నగా జేసి యుక్తాయుక్తవివేచనాసాధనమగు బుద్ధిని ప్రసాదించియుండ నట్టిబుద్ధి వైశద్యము నిట్టి వెఱ్ఱి వ్యాపారములకు వినియోగించుట యెంత తప్పు!!

ఒక్కకథను వ్రాయుటగాని, యొక్క చిత్రమును రచించుటగాని యొక్క గేయము నల్లుటగాని యెల్లర కలవడునదిగాదు. అసంఖ్యాక మానవసమూహములో నే కొలది మందికో మాత్రమే భగవానుడు ప్రత్యేకముగా నిట్టి యదృష్టమును లభింపజేయును. ఇట్టి యనన్యదుర్లభమగు సుకృతమే పూర్వపుణ్యవిశేషముననో తమకబ్బినప్పుడు దానిని మానవకల్యాణమునకు సార్థకము చేయవలయునుగాని నిస్సారములై యింద్రియప్రకోపన హేతువులై యవినీతికారకములై యువతీయువతుల మనోవృత్తులను, బాలబాలికల లేతహృదయములను పాడుజేసి జాతివినాశమునకు హేతుభూతములగు రచనలయందు వినియోగించనగునా? సంవత్సరమున కొక్కరూకయే చందాయనియు, విడిపత్రిక అణాకే యమ్మబడుననియు, ఆరు కానులకే యీయబడుననియు, రెండణాలకే లభించుచున్నదనియు నీపత్రికలను చూచి ప్రతివారు మురియుచున్నారేగాని, ఈపత్రికలను గొనెడివారు ఒక్కొక్క పత్రికమూలమున తమలోని కెంతవిషము నెక్కించుకొనుచున్నారో, తమ యింటిలోనివారి కెంత యెక్కింపజేయుచున్నారో గమనించుటలేదు.

స్త్రీలయెడ పురుషులకుగల లఘుభావముచే నిట్టికథలను వ్రాయుచున్నారని మన సోదరీమణులు కొందఱు విషాదముతో ననుట నేను వింటిని. కాని యెవరైనను నొకానొకరిని నిర్హేతుకముగా నధిక్షేపించుచున్నచో నది నిందించుచున్నవారి పరుషస్వభావమే యనుకొనెదరుగాని నిందింపబడినవారి యర్హత యనుకొనరు. అనుచితములగు నిట్టిగాథలు విరచించువారికే యగౌరవముగాని స్త్రీలకెంతమాత్రము గాదు. అయినను స్త్రీలను సర్వదా నీరీతి నేదోవిధమున స్మరించి తావము జెందు నీహృదయ దౌర్బల్యమనోవికారము, పురుషులలో యుగయుగములనుండి పాదుకొని యున్నదేగాని క్రొత్తసమాచారముగాదు. పరాయిస్త్రీగాదు కన్నకూతుని జూచియే బ్రహ్మంతవాడు బేజారైనసంగతి పురాణప్రసిద్ధముగదా. నాకాధిపతియగు దేవేంద్రు నంతటివాడు మహర్షులపంచను కుక్కుటంబై కొక్కొరుకోయనుట యెఱిగిన విషయమేగదా. రావణునంతటి వీరాధివీరుడు, జగజ్జేత, స్త్రీనిమిత్తమే సర్వనాశమైపోయి నాడుగదా. లోకేశ్వరుల పదవులు, మహర్షులతపములు, రాజులరాజ్యములు, ఒకటేమి తమ యమూల్యప్రాణములను గూడ స్త్రీలకొఱకు పోగొట్టుకొనినవారిని గాంచుచునే యున్నాము నేటికిని.

కనుకయెక్కడనో, ఎవతెనో హఠాత్తుగా చూచినంతమాత్రముననే, పగలు పనిసాగలేదనియు, రాత్రులు నిద్రపట్టలేదనియు, ఏదియు చదువుకొనుటకు మనస్కరింపలేదనియు, ఎవరితోను మాట్లాడుటకే బుద్ధిపుట్టలేదనియు, వెఱ్ఱియెత్తిన చందమున నైపోతిననియు, ఆఫీసులో పని పాడుచేసికొంటిననియు, కాలేజీపరీక్ష తప్పిపోయితిననియు, నీవిధముగా కథలు వ్రాసికొనుట వారికి మాత్ర మేమంతగౌరవప్రదము! కల్పలతా! మనస్త్రీలపై ననుచితములగు గాథ లనేకములు విరచింపబడుట నిశ్చయముగా మన కత్యంత విచారకరమగుట తథ్యమేగాని వారి యగౌరవముకంటె మనవిచారము గొప్పదికాదని నాయభిప్రాయము.

భావపురి ఇట్లు,
1-3-35 శారద.

ద్విధాకృత్వాత్మనో దేహమర్ధేన పురుషోఽభవత్ ।
అర్ధేననారీతస్యాం సవిరాజ మసృజత్ ప్రభుః ॥

'మనుః'



శ్రీమతి మిస్ సిపాహిమాలవి గారు

శ్రీ ఉదయశంకర్,
ఆంగ్ల భారతీయ వేషములలోనున్న ఆయన చెలిమికత్తె శ్రీమతి సింకీ.

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారిచే రచియింపబడిన పుస్తకములు

—:o:—

1. వసుమతి:—సాంఘికసాంసారికానర్థములను వివరించు నీతిబోధకమగు చక్కని సాంఘిక నవల. పాఠశాల పఠనీయగ్రంథముగా అప్రూవు చేయబడినది. ... వెల 0 12 0

2. బాలనీతి కథావళి:—నీతిబోధకములగు ఇరువది కథల సంపుటి. దొరతనమువారిచే పఠనీయ గ్రంథముగా అప్రూవ్ చేయబడినది. ... ... వెల 0 10 0

3. విశ్వామిత్ర మహర్షి:—ఈ మహర్షియొక్క అద్భుతచరిత్ర మిందు ప్రౌఢభాషలో వర్ణింపబడినది. ... ... వెల 0 8

4. ద్రౌపదీవస్త్రసంరక్షణము:—(ద్విపద) పాటవలె పాడనగును. వెల 0 2 0

5. సత్యాద్రౌపదీ సంవాదము:—(ద్విపద) పాటవలె పాడనగును. వెల 0 2 0

6. జ్యోతి:—ఆరోగ్యనాటకము. హెల్తు డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. వెల 0 4 0

7. పెన్నను పుచ్చుకున్ననాటి రాత్రి:—అనేకమంది విద్యార్థినులచే ప్రశంసింపబడిన చక్కని కథ. గృహలక్ష్మినుండి పునర్ముద్రింపబడినది. ... ... వెల 0 1 0

8. శారదలేఖలు:— ... ... వెల 1 0 0

ఈ పుస్తకములన్నియు నొకేమారు తెప్పించుకొనువారికి 3 రూపాయలకే యివ్వబడును. పోస్టు కర్చులు ప్రత్యేకము.

ఈ గ్రంథములు వలయువారు:

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారు,
బాపట్ల, గుంటూరు జిల్లా. అని వ్రాయవలయును.

గర్భవతుల గమనీయములు

నాగుమంత్రి నరసింహమూర్తి గారు

స్త్రీ గర్భవతియైయుండు కాలమందామెయొక్క మనోసంకల్పానుసారమున సంతానప్రాప్తి కలుగును. మానసంబను క్షీరంబు మనోసంకల్పంబను వివిధాకృతులుగల యేపాత్రయందు పోయంబడిన యాపాత్రాకృతిని దాల్చునట్లు గర్భవతుల మనోవికారంబు ననుసరించి బిడ్డలుద్భవింతురు. దీనికి పరమభాగవతోత్తముండైన ప్రహ్లాదుండే ప్రబలసాక్షి. ఈతడసురబీజ జనితుండైనను మాతాగర్భమందుండు కాలంబున యీతని తల్లి శ్రీనారద మహర్షియొక్క శుశ్రూషచేసి పరమాత్మను ధ్యానించుటచే ప్రహ్లాదుండు మహాభక్తుండై జన్మించెను.

గర్భకాలంబున స్త్రీలు భగవద్ధ్యాన నిష్ఠతో నున్నచో, నదేరీతిని పుత్రులుకూడ జ్ఞానులై జన్మింతురు. గర్భధారిణులను భయపెట్టరాదు. వీరు భయంకర దృశ్యములు జూడరాదు; భయోత్పాతమగు మాటలు వినరాదు; జగడములలోనికి జనరాదు; చింతను చేరనీక సర్వదా నుత్సాహముగ నుండవలెను. మంచి మంచి సత్కథలను, భూవలయమందలి నాయక నాయకీ శ్రేష్ఠులజీవిత చారిత్రములను, వినవలెను లేక చదువుచుండవలెను; స్వేచ్ఛగ సంచరించుచు సాధారణ సంసారిక నిత్యకృత్యములను నిర్వహించుచుండవలెనే గాని సోమరితనమునకు చోటీయరాదు.

శ్రీవివేకానందస్వామివారు తనకుగల్గిన సర్వజ్ఞానములను వారితల్లివలన సిద్ధించినవని చెప్పియున్నారు. వీరి తల్లి పుత్రసంతానములేక కాశీ క్షేత్రమందు బహుకాలము మహాశివుని ధ్యానించి వచ్చినపిమ్మట శ్రీస్వామివారు జన్మించిరి.

మనదొరగార్ల దేశమగు నింగ్లాండునందొక దరిద్ర బాలుడుండెను. వాడు చిన్నప్రాయమునుండియు తోడిబాలురను కొట్టుట, కొరుకుట, ప్రాణులను జంపుటమున్నగు క్రూర కృత్యములను జేయుచుండెను. కొంచెమెదిగిన పిమ్మట సర్వదాకత్తిని తనయొద్ద నుంచుకొనుచు చేజిక్కిన మేకలు గోవులు మొదలగు జంతువులను వధించుచుండెను. మరికొంతకాలమునకు మానవులనుకూడ, నేకాంతస్థలములలో నరకుటకు వెనుదీయువాడుకాడు. ఆకారణముగ నిట్టి యకృత్యములను జేయుచుండుటచే న్యాయస్థానమున మరణదండన విధింపక గొప్పగొప్ప వైద్యశాస్త్రవేత్తలను దీని కారణమరయుటకు వినియోగించిరి. ఈశాస్త్రజ్ఞులకు తలకొకవిధమగు తలంపులు కలుగుటచే సరియగు నమ్మకము కుదురలేదు. తరువాత నొక ధీశాలి యీ దుర్మార్గుని తల్లిని విచారించెను. "నీ కుమారుడిట్లుండుటకు కారణము నీకేమైనను తెలియునా? నీవు గర్భకాలమందేయేపనుల జేసితివి?" అని యడిగెను. అందుకామె తాను మిక్కిలి దరిద్రురాలనియు, గోహత్యజేయు స్థలము శుద్ధిచేయుచు వచ్చినకూలిచే జీవయాత్ర గడపుదాననియు, గోవులను మేకలను జంపునపుడు కరచరణముల బట్టుకొనుటయు, చర్మము తీయుటయందు తోడ్పడుటయు, యీపనులన్నియు మిక్కిలి యుత్సాహముగ నుండెననియు రాత్రియంతయు రేపెన్ని జంతువులను జంపుటయో ఆదృశ్య మెట్లుండునో యని సర్వదా విచారించుచు నుండుటయే తనపనిగా నుండెననియు విన్నవించెను. అప్పుడా మహా శాస్త్రజ్ఞుడు శిశువు గర్భమందుండు కాలమున

స్త్రీయొక్క సంకల్పము ననుసరించి పుత్రుని వృత్తి యుండునని తీర్మానించెను. ఈవిధి మనుజులకువలెనే జంతువులకును వర్తించును. గోవులు, గుఱ్ఱములు మున్నగు జంతువుల ఋతుకాలమందు గొప్పలక్షణవంతములగు మగజంతువులనుగాని వాటి యాకారములనుగాని యాడుజంతువులయెదుట నుంచెదరు. ఋతుకాలమం దాడుజంతువుయొక్క భావమెట్లుండునో దేనిని చూచుచు తలంచుచున్నదో యట్లుండు శిశువును గనును.

స్త్రీలకు జ్ఞాన మత్యావశ్యకము. వారు గర్భకాలమందు దురాచారులై యుండినచో వారి కుద్భవించువారు క్రూర స్వభావులై మెలగుదురు. వారు సదాచారులై దైవభక్తిపరులై యుండినచో సత్సంతానములుగల్గి తల్లిదండ్రులకు వన్నెదెత్తురు. బిడ్డలు ప్రాయము వచ్చువరకును తల్లివద్ద మెలగుచుండుటచే తల్లియొక్క గుణములే బిడ్డలకలవడును. తండ్రియొద్ద ప్రాయమువచ్చిన పిమ్మట నేర్చుకొనుటకు సాధ్యమగును. మరియు పురుషుల సౌఖ్యమంతయు స్త్రీల వశమునందుండునేగాని పురుషునిచే నేమియు సాధ్యముగాదు. స్త్రీయుత్తమురాలై వివేకవంతురాలైనచో పురుషునియొక్క జన్మసాఫల్యము సులభము. లేనిచో పురుషునకు దానికన్న ఘోరనరకము మరియొకటిలేదు. లేప్రాయమునుండియు బిడ్డలకు మంచి నడతలను గరపుచున్నచో అవి యెన్నటికిని నశింపవు. అల్లిబిల్లిగ నల్లుకొన్న వెనుక యొక లతాగుల్మమును తన యాశ్రమమునుండి వేరుచేయుట యెట్లు దుర్ఘటమో యట్లే చిన్ననాటి స్వభావములు మార్చుట గష్టతరము.

(మూలము:—శ్రీమలయాళ స్వాములవారి శ్రీశుష్క వేదాంత తమోభాస్కరము.)

అవసరజ్ఞుండయి వ్యాసుఁడే తెంచె నంత నత్తపసి
కవిలగడ్డంబును గవిలజడలును గవిలకన్నులును
దవిసయున్నవ సల్లనైన దీర్ఘంపు దనువునుజూచి
యువిదకన్నుంగవ మొగిచి తెఱవకయుండె భయమున.

భారతము.

కళలు

"Sweet smiling star of the silent screen and a pretty polished lady is Devakirani."

దేవకిరాణి

సుప్రసిద్ధ సినీమానటియగు దేవకిరాణి వంగదేశీయుడైన కీర్తిశేషులైన కల్నల్ చౌదరి. ఐ. యం. యస్, గారి ఏకైక పుత్రిక. ఈమె చిన్నతనమునందు పినతండ్రియగు డాక్టరు రవీంద్రుని చెంత విద్య నభ్యసించెను. విద్య నభ్యసించుటయే గాక కవిసార్వభౌముడగు డాక్టరు టాగోరు రచించిన అనేక నాటకములయందు నాయికాపాత్రలను ధరించి, కలకత్తా కనతిదూరమున బోల్‌పూర్ వద్దనున్న విశ్వభారతి (Santiniketan university) యందు ప్రదర్శించుచుండెను. విశ్వభారతియందు శిక్షణ పూర్తియైనతోడనే, ఈమె ఉన్నత విద్యనభ్యసించుటకు యింగ్లాండు, చెల్ట్‌లెండమ్‌నకుబోయెను. తదుపరి తనతండ్రితో బాటు యూరప్‌ఖండమంతయు దిరిగి వివిధకళలు (Singing, Dancing and painting) నభ్యసించెను. ఈమెకు బెంగాలీ, హిందూస్థానీభాషలే గాక పాశ్చాత్య దేశభాషలయందు గూడ మంచి పరిచయము గలదు. తాను యూరప్‌నందు పర్యటనము చేయునపుడు, జూరిచ్, బేసోల్, లసైన్, స్టాక్ హోల్మ్, ఒస్లోనందు గాన నాట్యకళా నైపుణ్యమును జూపియుండెను.

ఈమె ప్రపంచఖ్యాతిగన్న సినీమానటుడగు హిమాంసురాయిని బరిణయమాడెను. ఈతడు బొంబాయినగరమందు నొక టాకీకంపెనీ (Himansurai Indo- international Talkies Ltd) స్థాపించి తనతో కలసి యాడుటకు తగిన శక్తిసామర్థ్యములుగల చక్కనిచుక్కయగు సినీమానటి కొరకై యన్వేషించుచు, దేవకీరాణిపై యీతని దృష్టిపడెను. ఈమెతో కలసి రాజపుటానాబోయి వారి కథ 'కర్మ' కు

యవసరమగు భాగములను బూర్తిచేసికొని, 1931 సం॥ అక్టోబరుమాసమునందు బెర్లిన్ (Berlin) బోయి యొక యేడాది యుఫా స్టుడియో (Ufa studio) నందు క్రమమగు సినీమాశిక్షణమొందిరి. ఈమె యభినయించిన కథలన్నిటి కంటె 'కర్మ' లేక 'నాగాన్‌కిరంగి' యనునది ఉత్కృష్టమైనది. ఇది ప్రప్రథమమున లండనునగరమునందు వెలువడి నపుడు యిర్విన్ దంపతులు, సేమ్యుయల్ హోరు దంపతులు జూచి చాలా అభినందించిరి. ఆమెను జూడవాలెనను కోరికతో ప్రేక్షకులకు యుపన్యసించునట్లు ఏర్పాటుజేసిరి. ఉపన్యసించు చుండగా అనేక ఛాయాపటములను దీసిరి.

బొంబాయినగరమందు 'యిండియన్ హాలీవుడ్' (Indian Hollywood) ను స్థాపించుటకు ఈమె భర్తచేయు ప్రయత్నములకు చాలా సాహాయకారియైయున్నది. హిందూదేశమందు సినీమారంగమున కురికిన స్త్రీలలో ప్రస్తుతం యీమెయే విద్యావంతురాలు. విద్యావంతులగు స్త్రీ, పురుషులు జేరిననేగాని, సినీమాపరిశ్రమ దేశమునందు బాగు పడదని యీమె యుద్దేశం.

లక్ష్మీనారాయణ పాణిగ్రాహి.

సంగీతం

ఆంధ్రదేశంలో సంగీతాని కిప్పుడిప్పుడు మంచిదశ పట్టినట్టే వుంది చూడగా; యెందుకంటారా అది మహిళామణుల ప్రాపు బడసినది. రాజమండ్రీలో రెండేళ్లనుంచి ఆంధ్ర మహిళాగానసభ యనేపేర నేదోయొక సందడి జరుగు చున్నది. ఆరంభదశలలో నిట్టి సమాజము లింతవరకూ జేయగల్గుట చెప్పుకో తగ్గమాటయే. ఐతే మరోసంగతి. యీలాగు వరసకచీరీలుపెట్టి యేదో కొంతడబ్బు కూడ బెట్టి దానిని వెంటవెంటనే ఖర్చుపెట్టుట మాత్రముతో దేశమందు విద్యాభివృద్ధి కాజాలదు. కాబట్టి దేశస్థులైన బాలికల కొకరిద్దరికి స్కాలర్‌షిప్పు లిచ్చి చెన్నపట్నంలో

నున్న పరిషత్పాఠశాలయందో మరెక్కడో పాట చెప్పించుట మంచిదని తోచుచున్నది. అలాటప్పుడు దేశస్థులంతా—ఇదేంతో పెద్దమాటకూడా కాదు—ఒకవ్యక్తికి రెండేళ్లకు సుమారైదువందలుంటే చాలు. ఇటువంటి వాళ్లైదారుగురు ముందుగా తయారైతే వీళ్లద్వారా కాలక్రమాన్ని దేశంలో చక్కని కర్ణాటసంగీతం వ్యాప్తం కాగలదని మా యాశయము. దీనికి మా సోదరీమణు లేమంటారో చూడాలి.

నాదస్వరూపము

నాద తను మనిశం శంకరం
నమామి మే మనసా శిరసా
మోదకరం నిగమోత్తమ సామ—
వేదసారం వారం వారం॥

సద్యోజాతాది పంచవక్త్రం
సరిగమ పదనీతి స ప్తస్వర
విద్యాలోలం—విదళిత కాలం
విమల హృదయ త్యాగరాజ లోలం॥

నాదోత్కర్ష

సీతావర, సంగీతజ్ఞానము—ధాత వ్రాయవలెరా॥
గీతాద్యఖిలో పనిషత్సార—భూత జీవన్ముక్తుడౌటకు॥
ఆకాశ శరీర పరబ్రహ్మమని—ఆత్మారాములు లోనజూచెను॥
లోకాదుల చిన్మణిమయసుస్వర—లోలుడౌ త్యాగ రాజసన్నుత॥

(పైవాని యర్థవిచారము చేయుదురుగాక)

(తానవర్ణం) కదనకుతూహలం—ఆదితాళం. (ప॥కృ॥మూర్తి

గాపాపమదని గాపాసాసని × దపమగపమగరి × సరిరిమ మదదని।
శ్రీ గృ హా ల క్ష్మి + మ ము + చె ర।
గా గపాపసా సనిదప మగపమ + గరీ, మద + ని-గప సనిదపమ ॥
రా గ దె వె గ + మే న + గు చు ॥
ద దప-పమగరి మగగరిరిప సనిద + ప-సరిసరిమగరి + రీమదని గపా ॥
భో గ భ గ్య + ము లో + సం గనే ॥
స నిదపా రి పసిదపా మగరిసని + దపా మదనిగప + సనీదప మగరి ॥
భ గ ధే యు + డా శ్రీ కె + సతీకుమ—రి ॥
పసరి సరిమాగరి దపపమమగరి + సరినీద దపస + ,సరి సరి మగరి ॥
అగణితగుణంబుల వెలయుచుముగుద × లగురించి తగవె + ంచిసుగతి దలచి॥
మమదదని గగపపస రిరిమమద గ + పస రి మాగరిస + రినీదప పామ ॥
తగినదియు తగనిదియు నొగిడెలుపుడు + వురుచులూరగవె + తదీరగ బాగు॥
పా,.దమపా దఱపమగరి సరి + మా, మగపామ + దనీ-గపసనిద ॥ పా॥
ఆంధ్ర వ ని లో + ఆ నం ద + ము జెందగదిరిగి॥ ఆ॥
1. పా,మా,గా,రీ మాదాని + గా, పా, సా + ,రీసానీద ॥పా॥
ఎం దెందున్ నీ వున్నావో + అం దం దే + పొందుంగీ ర్తి ॥ ఆ॥
2. దాని మదని రిమమ దదని గపసని + దపా మగరిస ని + దపా సారిమద ॥పా॥
నీదుకథలు నిరుపమ రసభరితము + లు నీజలిబిలి ప + లుకుల్ నీకుతగు॥వాం॥
3. గప పనిదప మదనిగప సనిదపమ + గరి మగరి గరిస + నిదప సరిమగరి ।
వరసతులిల తులసిదళము లటువలె + గదశిరములపయి + నునిచికొనిరొదరు ।
మదని రిమదని సరిమదని గపసని + దపగప స రిమ గ + గ రి రి స సనినిద ।
పరమశుభమతి పరమ శివసతిగతి + పరజన పరిహార + ణనిరతి వరలెద ॥వాం॥
4. సా,, ,, రిసీదా మదని గగ + పా,, ,, మగ + రి సరి మదని గప ।
ఓ విశాలాక్షి నినుగన + మో హాయ + లుమి-రనిల గల ।
ససీస రినీ మదనీ గపసనీ + దపా మగరి సరి + మదని రిమదనీ ।
సరోజముఖుల్ పరమాదరముతో + పరార్థపరవని + వలచి పిలువరో ।
గగపసా నిదపరీ మ గ గ రి స రి + మగ రి ససీదప + మదనీధ గపా ।
సరసిజా సనునిరాణివలె సకల + కళలరహస్యము + ల నవీనముగా ।
సనిదపా పమగరీ సని దపా స + రిమదా రిమదనీ + రి సనిదపమగరి ॥పా॥
వరరుచుల్ గురియగా బలుకుదోభ + వహారీ శివకరీ + కవిజనవినుత ॥ఆం॥

సీ॥ ఘనతగాంచినయట్టి కవికుమారితపికా
నీకమ్ములకు మావిమూకవమ్మ!
నవరసాలంకార కవితామహాకావ్య
కలహంసలకుఁదటాకమ్మవమ్మ!
గృహగృహమున కేగి గృహిణులందరకును
జ్ఞానంబొసంగు సుజ్ఞానివమ్మ!
కులవధూటియురమ్య గుణధుర్యయగుఁటకు
నీదుసాంగత్యమే పాదుసుమ్మ!
తే॥గీ॥ సాటిపత్రికలందున మేటివై తి
ఖ్యాతిగాంచితి తల్లిరో కలియుగాన
నిత్యసౌభాగ్య సుశ్రీల నెగడుచుండి
వరలుమమ్మరో గృహలక్ష్మి ధరణిపైని.

ఉ॥ ఈఁడొక యింత లేదుసుమ! యెన్నడునేర్చితి విన్నవిద్దలే
డేడుల ముద్దుతల్లివహ! ఇంకొకయే డిపుడాయనమ్మ! నూ
ఱేఁడుల తల్లివై నవరఁ కిట్టులె బల్లెలఁబట్టణాలమా
ఆషఁగరాని కీర్తిఁగొని హాయినిగొల్పుమ గేహలక్ష్మిరో!

మ॥ సకలాచేతనచేతనాకలితవిశ్వంబున్ ముఖంబందు నం
దకుమారుం డొకమారె చూపెనటు నిత్యంబున్ ప్రదర్శింతు వీ
వకలంకాధునికాఖిలాంధ్రవనితాలోకాన సుజ్ఞానమున్
సుకవిత్వ ప్రతిభాకృతప్రతతితో శ్రీదేవివీవేసుమా!

బులుసు వేంకటేశ్వరులు

అపరోక్షానుభూతి

(గత సంచిక తరువాయి)

నిష్కలయునేకమై యాత్మ నెగడునెపుడు
నింద్రియాదులదేహ మావృతముసుమ్మ
ఇట్టి దేహాత్మలకు నైక్యమెంతురకట
దీనిమించిన యజ్ఞానమౌనె ధాత్రి. (17)

ఆత్మచూడ నియామక మవ్యయంబు
నగు నియామ్యకమగు దేహమహహ? రెంటి
నైక్యబుద్ధిని గనుగొందురకట! జనులు
దీనిమించిన యజ్ఞానమౌనె ధాత్రి. (18)

ఆత్మవిజ్ఞానమయము పుణ్యంబునగును,
కాయమనమాంసమయమును దేహమగును,
వీనికైక్యంబు గల్పింత్రు వెఱ్ఱులహహా!
దీనిమించిన యజ్ఞానమౌనె ధాత్రి. (19)

ఆత్మచూడ ప్రకాశక మమల మజము
తామసయుతంబు దేహంబు భూమిరెంటి
నైక్యబుద్ధిని గనుగొందురహహా! జనులు
దీనిమించిన యజ్ఞానమౌనె ధాత్రి. (20)

ఆత్మనిత్యంబు సద్రూపమచ్యుతం బ
నిత్యమగు కాయమెంతయు నింద్యమఱయ
వీని కైక్యంబు గల్పింత్రు వెఱ్ఱులహహా!
దీని మించిన యజ్ఞానమౌనె ధాత్రి. (21)

సకలవస్తుప్రకాశక శక్తియుతము
సార్వకాలిక మాత్మతేజంబయద్ది
భాస్కరాదుల కాంతులవంటి దనఁగఁ
దగదు రాత్ర్యాదులందవి యగు పడవుగ. (22)

ఘటమునొక్కఁడు నెదురుగాఁ గాంచియవలఁ
నాదియిదియను మూఢజనంబుపోల్కిఁ
దేహమునుగాంచి తానని యూహసేయుఁ
నహహా!! దీనిని మూర్ఖత్వమనఁగఁదగదె. (23)

సచ్చిదానందరూపుఁ డసముఁడశాంతి
యుతుఁడనే బ్రహ్మమంచును మఱిఁదలంచి
అస్థిరంబైన మేనునేనగుటకల్ల
యనితలంచు రెఱుకండ్రు మునులుజగతి. (24)

నిర్గతాకారు నిరవద్యు నిర్వికారుఁ
నవ్యయాత్మునిఁగాఁ దన్ను నరసికొనుచుఁ
నస్థిరంబైన మేనుతా నగుటకల్ల
యనితలంచు రెఱుకండ్రు మునులుజగతి. (25)

నిర్వికల్పుఁడ నిత్యుఁడ నిర్వికారుఁ
డను సకలసాక్షిఁ బరమాత్ముఁడ నగుదుఁగనఁ
నస్థిరంబగు తనువు నేనగుటకల్లఁ
యనితలంచుచు యెఱుకంద్రు మునులుజగతి. (26)

నిష్క్రియము నిత్యముక్తంబు నిర్గుణంబుఁ
నచ్యుతంబును నిత్యంబు నగుదుఁగాని
యస్థిరంబైన తనువు నేనగుటకల్లఁ
యనితలంచుచు యెఱుకంద్రు మునులుజగతి. (27)

నిర్మలంబు ననంతంబు నిశ్చలంబుఁ
నజర మమరంబు శుద్ధంబునగుదుఁగాని
యస్థిరంబైన మేను నే నగుటకల్ల
యనివచించుచు యెఱుకంద్రు మునులుజగతి. (28)

స్వీయదేహంబున నెయుండి శోభనెనఁగుఁ
సమ్మతుండయి పురుషాఖ్య నంతరించుఁ
దేహభిన్నంబయగు నాత్మఁ దెలియకిప్పుఁ
శూన్యమని మూర్ఖ! చెప్పఁగఁ జూతువేల. (29)

తనువుకంటెను భిన్నమై తనరుపురుషు
స్వాత్మనిసదాకారుని సహజరీతిఁ
శ్రుతినియుక్తిని గనుగొంద్రు సూవెబుధులుఁ
గాన నెట్లగు నినుబోటి కలుషమతికి. (30)

నే ననెడి శబ్దవిఖ్యాతి బూనియుండుఁ
పరముఁడొక్కండెయై తాను వరలుచుండెఁ
స్థూలమే తాననేకత్వ మూలమయ్యెఁ
దేహమగుటెట్లు పురుషునకు తెలియుమయ్య. (31)

నేను దష్టృత్వసిద్ధిచే నెసగువాఁడఁ
దేహమోదృశ్యతాసిద్ధి దీపితంబు
నాది నేనను నిర్దేశవాదమెఱిఁగి
దేహమగుటెట్లు పురుషునకు తెలియుమయ్య. (32)

జాలూరి తులశమ్మ

పూర్ణ చంద్రుడు

సీ॥ పాల్కడలికిముద్దు పట్టివై శ్రీదేవి
 యనఁగు సోదరుడవై యలరువాడ
అఖిలలోకాధీశు జానీలకంఠుని
 జడలలో నివసించు చలువరేడ
కలువలగారాబు చెలుకాడవై భువి
 పదునారుకళలచే ప్రబలువాడ
జనులెల్లనుతియింప చల్లనిచూపులో
 పండువెన్నెలసిచ్చు చుండువాడ
గీ॥ ఘనుడవనిచాల వినుతుల గన్నవాడ
కటకటా! నీవె యెన్నెన్నొ కష్టములను
విఘ్నములనొందుచుంటివే విధికృతమున
యింకమనముబోట్లు చింతింప నేమిఫలము?
గీ॥ సకల కల్యాణగుణధామ చందమామ
జగతి కానందకరుడవౌ చందమామ
నిన్నుగాంచినయంతనే నేత్రములకు
పండువై దోప సంతోషబాష్పములను
నధికతరమైన యానంద మలరుచుండు
సౌమ్యగుణమూర్తి సద్భాగ్యశాలివనుచు
దలతుమేగాని నీకున్న కలతలేమొ
తెలియమాబోటివారల కలవియగునె
సౌమ్యగుణధామ పున్నమ చందమామ॥

చీమకుర్తి సత్యవతి

సీతాదేవిసందేశము

గీ. ఘోరరాక్షసమూకలోఁ గ్రుంగిపోయి
నెట్టుచుంటిని కాలంబు నెట్టులెటులొ
పతిసమాగమమునుగోరి పవనతనయ!
చెప్పశక్యంబుగాదునా ముప్పులకట!

చ. సుఖముగనున్నవారె యలశూరులుధీరులు రామలక్ష్మణుల్
సఖులును బంధుమిత్రులును సాధుగుణాఢ్యులు జిన్నవారలున్
సుఖముగునొక్కొ యత్తలకు శోభనగాత్రలు నాదుసోదరుల్
సుఖమె వచింపు మందఱనుజూచెడుభాగ్యము నాకుగల్గునా?

క. హెచ్చుగ నీ నామమెపుడు
వొచ్చెము లేనిహృదయమునఁ బొల్పెసఁగంగా
నచ్చపు భక్తినిఁగొల్చుచు
నిచ్చట నుంటిననుచు వచియింపుము పతికిన్.

లక్ష్మీసరస్వతులు

—దధిభక్ష్యము—

మీగడతోడ అయినపల్లె గట్టిపెరుగును తెల్ల గుడ్డలో మూటగట్టి మీదుగ వ్రేలాడగట్టవలయును. నీరంత యువసినతరువాత అందు కాలుపడి గోధుమ రవలను, మూడుపలముల వెన్ననుగాని లేక నేతిని గాని చేర్చి, పిసికి చిన్న చిన్న బిళ్లలుగా తట్టి ఏడుసేర్ల తెల్లచక్కెరను మురికిలేక పాకముచేసి పెట్టుకొని, ఈబిళ్ళలను చేతిలో పేల్చినతోడనే ఆపాకములో వేయవలయును. బిళ్ళలను నాలుగైదుగడియలవరకట్లేయుంచి చల్లారినమీదట భక్షించవలయును.

—నిషాస్తాహల్వా—

అయిదుపళ్ళ గోధుమరవలను చిలుముపట్టని పాత్రలోవేసి రాత్రికి నీళ్ళుపోసియుంచి, ఉదయమున ఆరవలను రోట్లోవేసి రుబ్బి, ఆముద్దను బట్టలోవేసి పిడిచికొని మరలను అపిప్పిగానుండు ముద్దలో తెల్ల చక్కెర కొంచెమువేసి రుబ్బి దానిని పిడిచికొని, ఇట్లు పిడిచిన పాలను మంచిపాత్రయందుపోసి, నోటికి బట్టకట్టి యొకచోట వారముదినములుంచి, యుంచవలయును. ఎనిమిదవనాడు ఒకపడి తెల్లచక్కెరను పాకముపట్టి, అందునుండు పిడిచియుంచిన పాలను ఒకపడిపోసి, పదితులములనెయ్యిని, ఒకపలము పన్నీరును, ఒకవరాయెత్తు ఏలకులు చూర్ణముచేసి, చేర్చి హల్వా పక్వముగా చేసికొనవలయును.

—పి. కమలావతి.

—చంచంబర్ఫీ—

ఒకసేరు గోదుమనూకయును పిశేరేంబలము పంచదారయును తీసుకొనవలెను. గోదుమనూక కళాయిలోవేసి పొయ్యిమీదపెట్టి కాస్తసేపు వేపవలెను. వేపుచుండగనే 15 తులములనెయ్యి అందులోపోసి కలిపివేసి దించివేయవలెను. తెచ్చిన పంచదారలో అర్ధసేరు నీళ్ళువేసి బాగా ముదర పాకము పట్టవలెను వేపిన గోదుమనూక అందులో పోయవలెను. ఏలకపొడి, బాదముపప్పు అందులో వేయవలెను. వేసినతరువాత పలముపాటి రూలకఱ్ఱతీసుకొని పొయ్యిమీద నుంటూయుండగా చిక్కగా వచ్చేవరకు కలుపుచుండవలెను. చిక్కగా వచ్చిన వెంటనే దించి పళ్లెములో పంపివేయవలెను. బాగా చల్లారిన తరువాత పది చిన్నచిన్న ముక్కలుగా కోసి తినినా యెంతో రుచిగానుండును.

—చంద్రాబాయి.



తాజా మిఠాయ్!!!

పిల్లల్లారా!!! విూకే!

స్వరాజ్యం

ఉప్పోయమ్మ ఉప్పు—
ఏంఉప్పు?
నిమ్మఉప్పు—
ఏంనిమ్మ?
ఎండునిమ్మ—
ఏంఎండు?
చెట్టెండు—
ఏంచెట్టు?
తాటిచెట్టు—
ఏంతాటి?
ముంజతాటి—
ఏంముంజ?
కల్లుముంజ—
ఏంకల్లు?
పాడుకల్లు—
ఏంపాడు?
కఱ్ఱపాడు—
ఏంకఱ్ఱ?
లాటీకఱ్ఱ—
ఏంలాటీ?
దెబ్బలాటీ—
ఏందెబ్బ?
ఓర్పుదెబ్బ—
ఏంఓర్పు?
మనిషిఓర్పు—
ఏంమనిషి?
చెడుమనిషి—
ఏంచెడు?
రాజ్యంచెడు—
ఏంరాజ్యం?
స్వరాజ్యం—

అక్కపెద్ది కనులమ్మ.

సమస్యలు

చెప్పుకోవే చిట్టితల్లీ చెప్పుకోరా చిట్టితండ్రీ
యెప్పుడూ లడ్డూలునీకూ గుప్పెడేసి దొరుకుతాయ్!!

రంగడూలింగడూ వొకటేగాని
పొంగరాలదగ్గిరే పోట్లాడతారట
యెందుకో పోల్చుకోండీ!!
విూచెల్లాయికొడుకూ నీకంటే
పెద్దవాడైతే మహారాజశ్రీ అని
రాస్తారా లేక శ్రీరస్తు చిరంజీవి అని
రాస్తారా చెప్పండీ!!

'హరిదాసు'

1. భూగోళశాస్త్రజ్ఞులు ప్రపంచకము నారూపమందురు.
2. వేదాంతశాస్త్రజ్ఞులు ప్రపంచము 'నేనే' యందురు.
3. గణితశాస్త్రజ్ఞులు నన్ను గణింపకుండినను నాసహాయము వారికి ముఖ్యావసరము.
4. నేనట్టి ఆవరణమునలేనప్పటికి, నాయందుమాత్ర మావరణమిమిడియున్నది.
5. నాయాద్యంతము లగోచరములు. పాఠకా—నిన్ను నీవు తెలిసికొనువరకు నావలె తిరుగక మానవు.

నే నెవరో నీకు దెలిసినచో దయతో దెల్పుము—పరాత్పరుని రూపమం దైక్యమొందెదవు.

ఆర్. ఆర్. శాస్త్రి.

చిత్ర ప్రశ్న

సీ॥ నాలుగుగాళ్లుండి • నడువంగ నేరదు
నోరుదోకయు లేవు • నుదురు లేదు
చేతులు రెండుండి • సేవ సేయగ లేదు
వీపొకటున్నది • వెనుకనమరి
పీఠమున్నదిగాని • పిరుదులు లేవెందు
బంధుమిత్రులు చేరు • పాపమవని
పెద్దచిన్నలనక • నొద్దికదరిజేర్చు
సిద్ధునికై పడి • చింతబడక
ఆ.వె. రాజపథలయందు • రాజిల్లు నవ్వాడు
గపటమెఱుగ దెందు • గాంచిచూడ
నొరులుగారు దాని • కొరులకు దానౌను
గాంచి చెప్పరమ్మ • కాంతలార.

యడవల్లి జానకీభాయిగారు

కథ చెప్పనా? ఐతే జాగ్రత్తగా వినండి

చార్ దార్వేష్- బాగ్ బహార్ అంటారే అందులోదిది. అనగనగా వో రాజు. అతని పేరు హాతింతాయ్. అతడు చాలా మంచివాడు; కాబట్టి జగమంతా 'హాతింతాయ్‌కో కేయ్' అంటూ స్తోత్రం చేశారు. అక్కడే అతనిలాటివాడే మరో రాజుండేవాడు. అతని పేరు నౌఫల్. ఇతగాడి చెవులకు ఆ 'హాతింతాయ్‌కికేయ్' అనే మాటలు శూలాల్లాగుండేవి! ఎందుకో తెలుసునా? వీడికి అసూయ- అంటే వొకర్ని మంచి అంటే వినలేకపోవడం అనే పాడుగుణం వుండేది. అందుచేత వీడు హాతింతాయిమీద లడాయికి వెళ్లాడు. పాపం హాతింతాయ్ వొక అడవిలోకి పారిపోయి దాగున్నాడు!! ఎందుకో తెలుసునా? పాపం భయంచేత కాదూ!! యుద్ధాల్ చేస్తే ఎంతోమంది చచ్చిపోతున్నారు! వాళ్ళ పెళ్లాలకీ పిల్లలకీ ఎంతో బాధగదా!! అందుచేత. ఐతే నౌఫల్ మాత్రం పోగరుబోతు!! కాబట్టి అనుకోలేదు: హాతిం తనకు భయపడి పారిపోయా డనుకొన్నాడు! అనుకొని 'హాతింతాయిని పట్టుకొస్తే- ఐదువేల మొహరీలిస్తాన్' అని చాటించాడు.

వోనాడూ అడివిలో వొకతాతా అవ్వా మాట్లాడుకుంటున్నారు. ఏమనీ?

తాత—అడుగాని దొరికితే ఐదేలు మొహరీలు!! వోయబ్బ ఐదేలు!!

అవ్వ—సిగ్గోసకూలా!! నీయాసమాసిపోనూ? అతడు దొరుకుతాడంటో—ఆదేం సామాన్యడా— హాతింతాయ్—అందర్లాటోడా—ఎందుకీ కూసే?

అక్కడే వున్నాడు హాతింతాయి- చెట్లల్లో దాగుని- యీమాటలు విన్నాడు- సంగతి సందర్భాలు తెలుసుకున్నాడు- నడూమున్నాడు నౌఫల్ దగ్గిరకి- వాళ్లెం బతిమాలినా విన్నాడా? లేదు. ఎందుచేత? వాళ్లు దరిద్రులు, ముసలాళ్ళు, కష్టపడలేరు. అలాంటివాళ్లకి తనమూలంగా ఐదువేల రూకలు దొరుకుతాయంటే తన కెంతమంచిదీ- అందుచేత. చూశారా ఎంత గొప్పవాడో? మనమంతా డబ్బున్నవాళ్లని గొప్పవాళ్లనేస్తాం కాదూ? అదితప్పు—పెద్దతప్పు. ఎవడైతే తనప్రాణమైనా ధారపోసి కష్టాల్లో వున్నవాళ్లని గట్టెక్కిస్తాడో వాడు గొప్పవాడు- తెలిసిందా.

తరవాత నౌఫల్ దర్బార్లోకి వెళ్లారు హాతింతాయీ అవ్వా తాతా- ముగ్గురూనూ. నౌఫల్ చూశాడు హాతింతాయిని. వాడి గుండెల్లో హడల్ పుట్టింది. వెంటనే యిచ్చేశాడు హాతింతాయిరాజ్యం హాతింతాయికి- నమస్కరించేశా డవ్వాడే ఐదువేల మొహరీలూ. సాష్టాంగపడ్డాడు. తనరాజ్యానికి దాసో దాడు వొక్కడేనాడు- అతనిచూస్తె తిరుమనితోను.

మంచితనం ఎంత పని చేస్తుందో చూశారూ- హాతింతాయ్‌వాడితో యుద్ధం చేసివుంటే?

విన్నారా?

జేమ్స్ ది సెకెండ్ గార్ని అడిగారట—"మహా రాజా, మీయాలోచనలు గొప్పవేకాని మీపను లెందు కలాగుంటాయి?" అని అడిగితే అతఁ డన్నాడూ "అయ్యా నా ఆలోచనలేమో నావే— కాని నా కార్యాలుమాత్రం నావి కావు. నా మంత్రు లవి!!" అని.

ఆరుతరాల యవ్వ!! పేరు మేరీవిన్ సెంట్. ఈమె కిప్పుడు 99, ఈమె కూతురికి 74, ఈమె కూతురికి 59, ఈమె కూతురికి 40, ఈమె కూతురికి 19. ఈమె కిప్పుడో బిడ్డ. అంతా బ్రతికేయున్నారు: బాగు న్నారు కూడా. జర్మనీలో 63 యేళ్ల మిలిటరీ యుద్యోగికి గృహస్థధర్మానుసారంగా అగ్రతాంబూలం ఇప్పించారు: యేంవిటంటారా?—యీతని కిదివర కిరవైతొమ్మండుగురుబిడ్డలు; యిటీవలనే యింకొకడు పుట్టాడు; యింతమందీ హాయిగా వున్నారుట!! యిదీ యిందులో వున్నవిశేషం: కాదామరి!! ఇట్టివి కావాలంటే రాదూ వొద్దంటే తప్పదన్నారు పూర్వులు. ఇది శుద్ధ తెలివితక్కువంటున్నా రిప్పటివాళ్లు. యేది నిజం?

మనదేశంలో తుమ్ము అపశకునంగా భావించి తుమ్మినవాళ్లను తెగతిడతాం గదా! ఇది చూడండి:— డాక్టర్ ఆక్టేవియా లెనిన్ అనునామె (బెడ్ ఫర్డ్) "తుమ్ము వొస్తే తిడతారేమో పైవాళ్లని భయపడ వొద్దు. దాని నాపుకోవొద్దు. మనకు రాగల యేదో కీడు యీశ్వరకృపవల్ల తప్పిపోయింది సుమా అని తెలియజేయడానికే తుమ్ము వొస్తుంది. కాబట్టి అరిస్టాటల్ గారు సెలవిచ్చినట్టు తుమ్ము వొస్తే దేవుడికి దండం పెట్టండి" అని ఆరోగ్యపాఠశాలలో విద్యార్థులకు బోధపరచినది. మనలోనైనా అన్నివేళలా తిట్టం. కొన్నివేళల్లో తుమ్ము మంచిదనీ కొన్నివేళల్లో తుమ్ము చెడ్డదనీ అనుకుంటున్నాం. లెనిన్ గారుమాత్రం అన్నివేళలా మంచిదే అంటారు. ఔను తుమ్మును అణిచిపెట్టకూడదు. శకునాల మాటలాగుండగా తుమ్మును అణిచిపెట్టడంవల్ల మెదడుకెంతో ప్రమాదం వొకప్పుడు మృత్యువుకూడ తటస్థింపవచ్చును. కాబట్టి తుమ్ము నడిచిపెట్టరాదు.

సముద్రపు నాచుతింటేనట 200 యేండ్లు బ్రతుక వచ్చునట! వొక అమెరికా డాక్టరుగారు, ఇ. హెచ్. శేకరనువారు చెప్తున్నారు. యోగశాస్త్ర రహస్యం తెలుసుకుందామని ఆయన యిప్పుడు మనదేశానికివచ్చి యున్నారు. ప్రాచీనయుగములలో నాగరకులును సముద్రతీరప్రాంతవాసులునూ తినే వస్తువులలో సముద్రపు నాచుకూడా వొకపదార్థమనీ దీనియందు మనుష్యజీవితమున కత్యవసరములైన లవణాదులన్నీ వున్నాయని యీయనసిద్ధాంతం. డెబ్బదియేండ్ల వయసుగల యీవృద్ధభిషక్కు యీయపూర్వపద్ధతిని పదిహేను సంవత్సరాలనుండీ తానే నడుపుచున్నాడు. కాబట్టి యిందనుమాన ముండరాదు.

ఇటలీదేశంలో వొక అమ్మాయివుంది. ఆమె చీకట్లో మెరుగుడు పురుగులాగు మెరుస్తూ వుంటుంది. ఇది సామాన్యపు మాటకాదు గదా! వైద్యప్రపంచ మంతా తార్మారైంది. ఆఖరికి వెనిసులో డాక్టర్ ప్రోటీగారు కనుక్కున్నారందులో రహస్యం. ఆ అమ్మాయివొంటిలో "ఫాస్ఫరసెంట్" అనగా భాస్వర సంబంధములైన పదార్థములేవో వుండడంవల్ల ఆ మెరుపులు పుట్టుచున్నాయని. దాన్ని ఋజువు చేయడానికిగాను అట్టిపదార్థమే తయారుచేసి ఆ వైద్యవరుడు కుక్కల మెదడులోనికిన్ జంక్షనిచ్చి చూపిస్తున్నాడు!

"నా స్త్రీవస్తు రసౌషధం"


రానురాను జాపానుదేశంలో పాములను తినడం పరిపాటి అయిపోతూవుంది. కేవలం పాములమ్మే యంగళ్లు 200 లకు పైగా నున్నాయట! పాము



శ్రీమతి ఆచంట సత్యవతమ్మ గారు



మోహినీరాజ దేవాలయము



శ్రీ మల్లికేశ్వరాలయము

మాంసము [illegible] బలం కలగ చేస్తుందని చాలా కాలం బ్రతికిస్తుందని [illegible] చేసేరు [illegible] తెలుసు కున్నారు. ఇంతేకాదు. కొన్ని కొన్ని జాతుల పచ్చి మాంసమండి [illegible] తింటున్నారు; కొన్ని జాతుల వాటిని బాగా [illegible] [illegible] ఆయుర్వృద్ధికి మందుగా వాడుచున్నారు; కొన్ని జాతుల [illegible] పాషాణము కూడా తింటున్నారు. ఈ పాషాణము [illegible] అంతమంచిదట!

ఇటీవల గాంధీగారు ఢిల్లీలో విడిసియున్న రోజుల్లో జరిగిన ముచ్చట యిది:—

అందరివంటి సామాన్యుడే కాకను మహాత్ముని దర్శనము కొరకు తలవాకిట్లో పడియుండి తుదకాతని దర్శనమైన తర్వాత [illegible] పడిపోయి [illegible] చేస్తూ "మహారాజ్, [illegible] పాత్రమైన [illegible]. పాత్రాపాత్రం [illegible] నాకంటే నీకు బాగా తెలుసు" అన్నాడు.

గాంధీ:—అన్నా బాబా, [illegible] కూడ పెట్టి [illegible] చెప్తవేమా?

కాపు:—[illegible]—[illegible]—[illegible] నుండి కూడ పెట్టుకున్న దింతే! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. అన్నాము [illegible] [illegible] [illegible] రైతులకు—[illegible]!

గాంధీ:—మహాబాబ! [illegible] మహాబాబ—[illegible] [illegible]—[illegible] బాబు?

కాపు:—మహారాజ్! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]—[illegible] లక్ష్యను రూ. 32 [illegible]. అప్పుడే రూ. 2700 లు [illegible] [illegible] [illegible] [illegible]!

గాంధీ:—[illegible]?

కాపు:—[illegible] మహాత్మా.

గాంధీ:—ఏకే యిన్నాళ్లూ యేంతిని బ్రతికావు బాబా?

కాపు:—[illegible] తిండి!!

గాంధీ:—[illegible]—బ్రతికి [illegible] [illegible] [illegible] కాదూ?

కాపు:—[illegible]—[illegible] [illegible]—[illegible] అంటే నా [illegible] [illegible] [illegible]—[illegible] [illegible] [illegible] [illegible] [illegible]—[illegible] [illegible] [illegible] పెద్దవాళ్లై బ్రతుకు తున్నారు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible].

గాంధీ:—[illegible], భాయీ!! [illegible] కూడా [illegible] [illegible] [illegible] [illegible]!! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] భాయీ!!!

కాపు:—[illegible] మహారాజ్—[illegible]! [illegible] [illegible] కూడా నా [illegible] [illegible] [illegible]!! [illegible] [illegible] [illegible].

గాంధీ:—[illegible] భాయీ [illegible], [illegible] [illegible] [illegible]?

కాపు:—[illegible] [illegible] [illegible].

గాంధీ:—[illegible] [illegible] [illegible]!!!

కాపు:—మహాత్మా, [illegible]. [illegible] [illegible]—[illegible] [illegible] [illegible] [illegible]? [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible]—[illegible] దర్శనం [illegible] [illegible].

అని [illegible] [illegible] [illegible] '[illegible] [illegible]' [illegible] [illegible] [illegible].

([illegible])

మనోరమ

రాజకుమారి

౨

గీ. సంజకెంజాయ ననురక్తి జాయఁగూడి
పూవుఁ బుఱుకుచు వాహ్యాళిగ బోవునపుడు
కలహమాడితి మక్కటా క్షణమునందె
ముద్దు గొంటిమి కన్నీరు మునుగువడగ.

గీ. మనము నెయ్యంపు గినుకకు బాలువడగ
ప్రియతమంబైన హృదయాల వేడిపుట్టి
ప్రణయ ముప్పొంగజేసెను పథముగాన
ప్రణయ కలహాన నెంతటి మహిమగలదో!

గీ. ముద్దు గొనుచును కన్నీరు మునుగుగొంచు
చేరుకొంటిమి పూర్వమా సీమయందె
ఘోరతరమైన వర్షంపు ధారయందు
పిడుగుపాటున మావాఁడు పడినచోటు.

గీ. వర్షధారను బలియైన వసుధయందు
హృదయదాహంబు జన్మించె నిచ్చటనుచు
ఊర్పులెగయంగ విహ్వల మూదికొనుచు
ముద్దు గొంటిమి కన్నీరు మునుగు వడగ.

మఱునాటి ప్రాతఃకాలమున నాకన్యా విద్యాలయమున సంరక్షణాధికారిణియగు నామెయొకతె మాయొద్దకువచ్చి యచ్చట విద్యాభ్యసనమున యువతులకుఁ బ్రత్యేకముగ నేర్పాటుచేయఁబడిన పట్టు చీరలను దెచ్చి మా కొసంగెను. అవి చిత్రమగు జరీ యంచులతో మృదులముగ నుండి ధగధగ మెఱసిపోవుచుండెను. మేము వానిని మేనులఁ దాల్చి పట్టుగూటినుండి ఈవలకు వచ్చు సీతాకోక చిలుకలవలె నొండొరులకు నేత్రోత్సవ మొనర్చుకొనుచుండగ నా క్రొత్తగ వచ్చిన యామె ఇందిరాదేవి మా రాకను

ప్రతీక్షించుచున్నదని నూ కెఱింగించెను.

అంతట మేము లోనఁ బ్రవేశించితిమి. నేనే ముందుఁ ద్రోవదీయుచు చెలికాండ్రతో నడచిపోయితిని. ఆహా! ఆ విద్యాలయ మెంత చిత్రముగ నెంత రమణీయముగఁ బ్రకాశించిపోవుచున్నది! చిత్రచిత్ర శిల్ప చిత్రములతో సృష్టియంతయు స్త్రీ మయమే గాని పురుషరూపముల కెచ్చటను స్థానము లేదను భ్రాంతి కవకాశమిచ్చుచు మామార్గ మంతయు సుందరీ మయమయి చక్షురుత్సవ కరముగ నుండెను.

ఆ రాజకుమారి యూ వాసగృహ మింకను శృంగార పరంపరలచేత హృదయాకర్షముగ నుండెను. ద్వారదేశమున హంసారూఢయగు సరస్వతీదేవిచిత్రమున్నది. మఱియు నాది శక్తియగు శాంభవి యవతార రూపములు గూడ నచ్చట తెల్లని స్ఫటికపు రాలతో జేయఁబడి మాకు వెఱఁగుఁ బుట్టించెను. ఒకచోట మహిషాసురమర్దనియగు దేవి ఉగ్రరూపిణియై మహాదేవుని గాలఁ ద్రొక్కుచు భయంకరముగ వక్త్ర గహ్వర మును దెఱచి తాండవించుచుండెను. అది స్త్రీలనిసర్గశక్తికిఁ జిహ్నము కాఁబోలు! శాంభవి, సరస్వతి, లక్ష్మి—వీరి యవతార రూపముల నడుమ శృంగారమగు నొక స్త్రీ రూపము నుండి మూర్తీభవించిన జ్ఞానవృష్టి వలె నీటిదుంపురు లీవలకు వర్షపాతమువలె పైకెగసి క్రిందకుఁ బడిపోవుచుండెను. అచ్చటి నేల సహితము తెల్లని పాలరాలతో నిగనిగ లాడుచుండెను. అచ్చట మేము ప్రవేశించి నంతనే ద్వారదేశమున నేవో సంగీతయంత్ర ములు మమ్మాహ్వానించుటకోయన కర్ణ పేయమగు గీతముల నాలాపింపఁ దొడంగెను. ప్రభాతాయాత వాతాహతాలోలతం త్రుల నవ్యక్త మధురముగ బలుకుచున్న విపంచి యొకటియు, సగము పఠింపఁబడి కదలి పోవుచున్న పత్రములతో నొక పీఠమునం దున్న పుస్తకమొకటియు నాభవనము సంగీత సాహిత్య విద్యాలయమని మాకుఁ జెప్పక చెప్పుచున్నవో యనునట్లచ్చట గానవచ్చెను. వీనిని మేమంతగఁ బరీక్షింపక తొందరగ మేడ మెట్లనెక్కి యచ్చట విశాలమగు ప్రాంగణ మున మా రాకను బ్రతీక్షించుచున్న నా మనోహారిణిని సందర్శించితిమి. ఆహా! ఆ ప్రథమ సమావేశ మిప్పటికిని నాకన్నులకుఁ గట్టినట్లున్నది. రెండు సింగపుబిల్ల లిరువంక లను గుక్కలవలె గూర్చుండియుండగా నడుమ నొక సింహాసనమున గొప్ప గొప్ప పుస్తకముల దొంతరల కెదుటఁ గొన్నికాగి తముల నవలోకించుచు నామె సుఖాసీనయై యుండెను. ఇన్నాళ్లకుఁ గదా నా కన్నులు కృతార్థములైనవి! ఆమె ప్రత్యక్షమైన లావణ్య సీమ!—స్త్రీ రూపమునుదాల్చిన రామణీయకత!—సాక్షాత్కరించిన శృంగార రసము!—మూర్తీభవించిన మాధుర్యగరిమ! ప్రపంచమున సౌందర్యమంతయు కరచరణా దులతో స్త్రీరూపమును ధరించి నాయెదుట ప్రత్యక్షమయ్యెనని నేను భావించితిని. ఆమె దుచ్ఛమగు నీ భూగోళమున గాన్పింపవలసి నది కాదు. ఇంతకంటె సూర్యప్రభాభాస

మానమగు నేదివ్యశోభమునన్ ప్రభవించి యుండదగినది. భ్రాంతి నొదవించు గంధర్వ భామవలె, వింతబుట్టించు నప్సరఃకాంతవలె ఆమె నా కగుపించెనుగాని మనుజకాంతవలె నాకెంతమాత్రముఁ దోఁచినదేకాదు. నిశ్చయముగ నామె దివ్యాంగన! ఆమె కన్నుల యందంతలావణ్యమున్నది. ఆమె మూర్తినై భవమునందంతయాకర్షణశక్తియున్నది. ఆమె సర్వాంగములయం దంతయలౌకిక రామణీయకత యున్నది. మహామనోహర మగునట్టి స్వరూపమునుగాని, కమనీయతర మైన యట్టి రూపరేఖావిలాసమునుగాని, విద్యుల్లతవలె మెఱసిపోవునట్టి యుజ్వలాంగమును గాని నా జన్మమధ్యమున మఱియెచ్చటను జూచియుండను.

ఆమె మారాకనుజూచి తత్క్షణమే సింహాసనమునుండిలేచి నిలువఁబడెను. పాశ్చాత్య దేశీయలగు లక్షణవతులవలె నామె మిగుల మున్నతమగు నాకారవైభవమున ధగధగ లాడుచుఁ దమజాతికంతకును నాయకురాలను టకు నెంతయు నొప్పియుండెనని నాకుఁ దోఁచెను. ఆమె మమ్మవలోకించుచు నిట్లు పలికెను —"మీకు మనఃపూర్వకమగు స్వాగతము. ఈ విద్యాలయమునకే గాక తప్పక మీకును మీ దేశమునకును గీర్తి నుపార్జించు నూహతో మీరిచ్చటకువచ్చితిరి. క్రొత్తగ వచ్చువారి కిట్టి ఫల మజస్ర సహస్ర రూపముల సిద్ధించుచునే యున్నది. ఈ వర్తమానయుగము స్వర్ణాక్షరములలోఁ జరిత్రమున కెక్కనప్పుడు మా నామములతో మీ నామములుగూడ శాశ్వతముగ నుండి పోవును.—అయిన మీ దేశమున యువతు లందఱును ఇంత పొడుగా యేమి?"

"రాజాంతఃపురమున నుండు మేము మిగుల పొడుగే." అని కృష్ణవర్మ బదులు చెప్పెను.

"అట్లయిన మీరా రాజకుమారు నెఱుంగుదురా?" అని యామె తిరుగఁ బ్రశ్నించెను.

"ఎఱుగకేమి? భావిపురాతనాన్వతన పార్థివకుమారులలో నట్టివాఁ డొక్కరుఁడును ఉండఁడు. ప్రపంచమున దివ్యలోకానీతమగు పారిజాతపుష్పమొక్కటే యున్నట్లు మిమ్ములను భావించుచు తమ యున్నతాశయమునే యుపాస్తి యొనర్చుచుండును." అని యాత డుత్సాహమున బదులుచెప్పెను.

"మా విద్యాలయమున మాసమక్షమున నందే ఇట్టి వాక్యముల విందుమని మేము స్వప్నమునందయినఁ దలంపలేదు. ఇది శుష్కమును, నిస్సారమును నగు వాక్యముల చెత్త. ఇవి కేవల పురుషులే జెప్పుకొను నట్టివి. ముచ్చు బంగారమువలె, మాయ నాణెములవలె నివి ధగధగ మెఱసిపోవుచు నగుపించినంత మాత్రమున వాని విలువ యెవ రెఱుంగనిది? ఇట్టి మెచ్చుకోలున నికరమగు నాణెముల మ్రోతలేదు. గాజు రాల చప్పుడువలె, ఇత్తడిడబ్బులసవ్వడివలె కర్ణమున నిది దుస్సహముగ నున్నది.— పుస్తకముల మొగమెఱుగని గొతమీ ప్రాంతపు టడవిదేశమునుండి మీ రిచ్చటకుఁ

బలాయితులయి వచ్చి మీయందలి జ్ఞాన తృష్ణను, ఔన్నత్యవాంఛను వెల్లడించితిరి. అయినను మీ రామమాటను బట్టి మీరింకను శైశవావస్థయందే యుండిపోయిరనుట స్పష్టమగుచున్నది.—నిశ్చయముగ నారాజకుమారునిగూర్చి మేము స్వప్నమున నయిన దలపెట్టుట లేదు. ఈ మహాకార్యమును మొదట నుద్యమించినప్పు డీక నెన్నడును పెండ్లియాడకుండ మాలో మేము శపథముం జేసికొంటిమి. మీరుగూడ జెలువల నిసర్గలీలలని ప్రసిద్ధికెక్కియున్న హావభావ విలాసములను దూరముగా దొలగించుకొనవలెను. అవి మగవాండ్రచేతులలో గీలుబొమ్మలనుజేసి కేవలము వాండ్రసౌఖ్యమునిమిత్తమై మనలను వంటయింటి పడుకటింటి బానిసలం జేయుటకే తోడ్పడును. పురుషులకు భోగ్యవస్తువులుగ, సేవల మాటవస్తువులుగ నుండుట యుక్తమో, లేక వారలప్రభుత్వమంగీకరింపక వారలతో సమానముగ 'మీ రెంతటివారలో మేము నంతటివారమే. సమస్తకార్యభారవహన క్రియాచాకచక్యమునందు, సర్వమార్గ దర్శక వ్యవహార నిర్వాహక ప్రతిభా సంపన్నత్వమునందు మేము మీ కెంతమాత్రమును దీసిపోవువారము గాము' అని సింహఘోషమున లోకమునకు బ్రకటింపగల్గుట యుక్తమో మీరే భావించుకొనుడు. అట్టి స్త్రీ జన్మమే—అట్టిజీవనమే ధన్యమని నే నూహించుచున్నాను. మీకట్టి యుత్సాహమును, పట్టుదలయు నున్న యెడల తప్పక మీరట్టివారు కాగలరు."

అని జలదస్వనగంభీరముగ నారాజకుమారిపలుకు మాటలకు స్త్రీ వేషముల ధరించియుం బురుషులమను నాత్మజ్ఞానమును మార్చుకొన నేరని మేము ఆశ్చర్యపడి విని తుదకుం దలలువంచి నేలకుం జూడ నారంభించితిమి. అప్పు డావిద్యాలయాధికారిణి యొకతె లేచి కొన్ని శాసనములం జదివి మాకు వినుపించెను. అవి యెట్టివనిన— మూడేండ్లవఱకు నింటితో నుత్తర ప్రత్యుత్తరములను జరుపుకొనరాదు. మూడేండ్లవఱకు స్వాతంత్ర్య సీమలను విడిచి యడుగావల వేయరాదు. మూడేండ్లవఱకు మగవాండ్రతో మాట్లాడరాదు.—ఇట్టి వింకను జాలయున్నవి. వాని కన్నిటికి మే మంగీకారమును దెలుపుకొని తొందరగ పత్రములపై నంతకములం జేసితిమి.

అప్పుడు రాజకుమారి మమ్మవలోకించుచు నీవిధముగ జెప్పెను.

"ఉత్తిష్ఠత! జాగ్రత! ప్రాప్యవరాన్నిబోధత!* మన విద్యాలయౌన్నత్యమును, దానిని మించియున్న మనశాసనౌన్నత్యమును గన్నులం దెఱచి ప్రప్రథమమున నర్థముం జేసికొనుడు. ఈ చట్టములు—ఇవి పురుషులు మనకై శ్రమపడి జేసియున్నవి కావు. స్మృతులను జావగొట్టి స్త్రీజాతి తన సహజ స్వాతంత్ర్యమును బ్రకటించుకొనుచు నీ శాసనము నవలంబించుకొనుచున్నది. ఇవియే

* లెండు! మేలుకొనుడు! పొందబడిన ఈ వరముల దెలిసికొనుడు.

స్త్రీల కనుష్ఠేయములు. ఇవియే ఉపాసితవ్యములు. కౌమారావస్థయందుఁ దండ్రి, జవ్వనమున భర్త, చరమకాలమున కుమారుఁడును స్త్రీని బరిపాలింపవలెనే గాని స్త్రీకి స్వాతంత్ర్యార్హత లేదని పురుషులు మనల నింతవఱకు శాసించుచు వచ్చిరి. శ్రుతి శాస్త్ర స్మృతు లీ సిద్ధాంతములనే శతసహస్రముఖముల మనుజజాతికిఁ దలవంపు గలుగునట్లు ఘోషించుచున్నవి. ఒక్క భారతవర్షమునందే ఈ యాగడమా? ప్రపంచమునం దన్ని దేశముల యందును అన్నిజాతుల యందును ఇట్టి శాసనములు బొమ్మజెముడువలె వ్యాపించిపోయియున్నవి. పూర్వపశ్చిమ మధ్యస్థమగు సమస్తదేశములయందును స్త్రీల నణచియుంచుటయే పౌరుష లక్షణముగ భావింపఁబడుచున్నది. మానవతులకు మగవానితోడిదే లోకమను నాచారసిద్ధాంతములు నాగరిక దేశములందును, అనాగరిక దేశములందును ఒక్కమచ్చుననే విజృంభించి యున్నవి. అట్టి యాచార వ్యవహారములను మూలమట్టముగ మనుజజాతినుండి పోవునట్లు చేయుటయే ప్రపంచమునకు శ్రేయస్కరము. అట్టి జగత్కల్యాణమునకుఁ ద్రోవఁ దీయుటకే మేమీవిశ్వవిద్యాలయ మిచ్చట స్థాపించితిమి.

“ఇక మా విద్యాలయమున కలంకారములుగ మేమిచ్చటఁ బ్రతిష్ఠించిన ఈ స్త్రీలోకనాయకమణుల నవలోకింపుడు! వీరు తుచ్ఛశృంగారముల నిగనిగ మెఱసి పోవుచు దన్మహత్త్వమున పురుషులచే సభిలషింపఁబడు చిత్రవర్ణపుఁ జిలుకలుగారు. స్త్రీజాతి కలంకారభూతలైన మహిళామతల్లులు. అదిగో! ఆంధ్రజాతికంతకును వన్నె దెచ్చిన కాంతాశిరోమణి రుద్రమదేవి! ఈమె పశ్చిమదేశస్థులుగూడ మెచ్చుకొనునట్లు నాంధ్రదేశమున కేలికయై ముష్కరమగు మహారాష్ట్రజాతికిఁగూడ నాంధ్రుల కత్తులపసను జవిఁ జూపించిన రాజనీతికోవిద!—ఈమె ఢిల్లీ సింహాసనమున నధిష్ఠాతయై భరతఖండమునకుఁ బేరుదెచ్చినఁ దురుష్కయువిద సుల్తానారజియా—ఇదిగో! ఈమె స్వదేశము నాంగ్లేయ భూతములనుండి కాపాడి స్వదేశసంరక్షణమున నప్రతిమానయై పెక్కు రణరంగముల శత్రువులను హతాశులుగ నొనర్చిన ఫ్రెంచినారీమణి జోన్ ఆఫ్ ఆర్క్! ఈమె మానవజాతి కంతకును గౌరవము దెచ్చిన వీరకాంత. పురుషులీమెను కడకు రాక్షసులై పట్టుకొని ఈమె నొక దయ్యముగఁజేసి బ్రతికియుండగనే కాల్చి పాపమును గట్టుకొనిరి; కాని బ్రతికియుండగ నీమె ఇంగ్లీషువారిని గడగడలాడించి పెక్కుయుద్ధములఁ బరాజితుల నొనర్చినది.—మఱియు నీమె 'నాయకురా'లన నాంధ్రచరిత్రమునఁ బ్రఖ్యాతిఁగన్న ప్రధానశిరోమణి. పల్నాటి వీరచరిత్రమున నొక నాటకమాడిన సూత్రధారిణి!—మీరు వీరలఁగూర్చి విపులముగఁ బఠించి హృదయములకుఁ జేవయు, నుత్సాహమును కల్పించుకొనుచుండుఁడు. సదాచారములనిగాని, సత్సాంప్రదాయములనిగాని స్త్రీల కసహ్యభాజనమైన ప్రాత

పద్ధతుల నవలంబింప నూహింపకుఁడు. పూర్వాచారములను మనమెంత వదలించుకొనిన మనజాతి కంత శ్రేయము. ఎల్లప్పుడును స్త్రీజాతియున్నతియే మీామీా మనోభీష్టములుగ భావించుచు స్త్రీలకిట్టి యౌన్నత్యమిచ్చిన వీరకాంతామతల్లుల చరిత్రములనే సదా పఠింపుచు వాని యుత్తమాదర్శముల నవలంబించుచు మీాజీవితముల కృతార్థములుగఁ జేసికొనుఁడు. మీారట్టి యాదర్శముల వలన మీాజీవితములఁగూడ పరుల కాదర్శయోగ్యములుగఁ జేసికొనఁగలరు. కావున దుచ్ఛమగు శృంగారభావములను మీాహృదయాంతరాళములనుండి దూరముగాఁ ద్రోలివైచి మాయున్నతాశయముల దృష్టిపథమునం దుంచుకొని స్త్రీ స్వాతంత్ర్య భాగ్యోదయమునకు దోడ్పడవలసినదని మిమ్ము నేనుద్బోధించుచున్నాను.

"జ్ఞానమనునది కేవల పురుషహస్తగతమై యుండకుండ స్త్రీజాతికంతకు నందుబాటున నుండునట్లు మేమీా విశ్వవిద్యాలయమును ప్రతిష్ఠించితిమి. ఇచ్చట మీారు మనుజజీవితమునకుఁ బరమ ప్రయోజనమైన జ్ఞానామృతమును దనివితీర నాస్వాదించి తరతరముల కర్మఫలముఁవలె నుండి స్త్రీల కవశ్య భోక్తవ్యమైయుండిన బానిసత్వమును, దుచ్ఛశృంగారములను, శుష్కకథాలాలసత్వమును, ద్వేషమాత్సర్యాది దుర్గుణపరంపరలను నశింపఁజేసికొని తేజస్వంతములగు పవిత్రమార్గములఁ దెలిసికొనుఁడు. ఉత్తమముగ—సర్వోత్తమముగఁ బ్రతుకనేరక పోవుటకంటె జచ్చుట మేలు. ముఖ్యముగ మీాయందున్న పసిమియుఁ జేవయుఁ జెడకుండఁ జూచికొనుఁడు. ఇఁక నేనితరకార్యములఁ జూచికోవలయును. కావున మీారావలకుఁ బోవచ్చును. నేఁడు శకుంతలాదేవి మహోపన్యాసమున్నది. ఆమె యొకవారమునుండి మావిద్యాలయమునఁ జేరవచ్చిన క్రొత్త బాలికలకు కర్తవ్యోపదేశ మొనర్చుచు సంభాషించును. అనుదినము కాంతలు నానాముఖముల నిచ్చటకువచ్చి మావిద్యాలయమునందలి శిష్యులసంఖ్యను వృద్ధిచేయుచున్నారు." అని చెప్పి మమ్ముల నావలకుఁ బంపివైచెను.

మేమచ్చటినుండి కదలి శకుంతలాదేవి యుపన్యాసభవనమునకుఁ బోతిమి. అచ్చట నరుణోదయకాలమున సూర్యరశ్మియందుఁ గుమిగూడియుండు కపోతసంఘమువలె ఉపన్యాసాకర్ణోత్సుకలగు బాలికలు గుమిగూడి నిశ్శబ్దముగ గూర్చుండియుండిరి. అచ్చట నున్నతమగు నొకపీఠమున శకుంతలాదేవి యాసీనయై తన యుపన్యాస ముపక్రమింప సన్నద్ధయైయున్నట్లు మాకు గానవచ్చెను. ఆమె మిగుల నాకర్షణీయమగు మూర్తి వైభవమును బ్రదర్శింపుచుండెను. వింశతి శరద్వయస్కవలె ఆమె నాకగుపించెను. ఆమె కిడమవైపున నందమగు నొకతొట్టియందు రెండేఁడ్ల ప్రాయముగల ఆమె బిడ్డయగు సహాల్య పరుండి నిద్రఁబోవుచుండెను. మేము శకుంతలాదేవికి కొంచెము చేరువగఁబోయి కూర్చుంటిమి. ఆమె మావంకఁజూచెను.

అశ్వత్థామ చచ్చెనని చెప్పునప్పుడు 'కుంజర' మని ద్రోణుని చెవులకుఁ వినఁపించకుండ దొట్రుపాటున పలుకు నజాతశత్రునివలె పార్థసారథి మాయిరువురకుమాత్రమే తెలియునట్లు 'నాయక్కా' యని మెల్లగఁబలికెను.

"ఆహా! ఎంత శృంగారవతి! ఎంతలావణ్యసీమ!" అని కృష్ణవర్మ తనయానందమును వెల్లడించెను.

"చాలు. ఇఁక నూఱకుండుము." అని నేనంటిని. అప్పుడామె తనయుపన్యాస మారంభించెను

"దృశ్యమానమగు నీబ్రహ్మాండ మొకప్పుడు గేవల ద్రవీభూతమైయుండిన కాంతిపుంజము. ఆకాంతిపుంజమునుండి మన కన్నుల కగపడుచున్న ఈఖగోళములన్నియు నుదయించినవి. కేవల జ్యోతిర్బ్రహ్మము నుండియే ఈనక్షత్రరాసులన్నియు నేర్పడినవి. అట్టి నక్షత్రరాసులలో స్వయంజ్యోతులగు సూర్యగోళము లెన్నియైననున్నవి. ఇది మనుష్యమాత్రు లెవ్వరును భావమునఁ బట్టలేని బ్రహ్మాండభాండముల యుదంతము. అంతగాఁ దెలిసియుండని తదితరసూర్యగ్రహములగొడవ మనకెందులకు? నవగ్రహములతోఁగూడి కందుకమువలె నేమహాగోళమునకు ప్రతినిత్యమును మనభూమి ప్రదక్షిణమాచరించుచున్నదో—ప్రత్యహమును మనల నేమహామూర్తి చూచుచుండుటచేతనే మనకుఁ గన్నులున్న ప్రయోజనమునకవకాశ మేర్పడుచున్నదో—ఏ పవిత్రజ్యోతి కిరణప్రసారమునందలి మార్పులచేతనే మనకింత గ్రీష్మము, ఇంతవర్షము, ఇంత హేమంతమునుగలిగి ఋతుభేదముల కవకాశ మేర్పడుచున్నదో—అట్టి సూర్యభగవానుని మనమెల్లప్పుడును గన్నులుపెట్టుకొని చూచుచున్నను తన్మాహాత్మ్యమునుగాని, తన్నిర్మాణతత్త్వమునుగాని ఏలవలేశమును తెలిసికొనజాలమే! సర్వభూతాంతర్యామియైన పరమేశ్వరునిమూలతత్త్వమువలెనే సూర్యభగవానునితత్త్వముగూడ 'యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసాసహా' * అను నుపనిషద్వాక్యమునకుఁ దార్కాణమైనది. అట్లని మనకుఁ దెలిసియున్న మాటలనైనఁ జెప్పుకొనకుండ నుండఁజాలముకద! కొన్ని లక్షల సంవత్సరములకుఁ బూర్వము కేవల మీసూర్యగోళమునుండియే గ్రహములును, మనభూమియు వేఱుపడి ఈవలకువచ్చి ఇప్పుడున్న స్థానములనుండి సూర్యమండలమునకు జుట్టును పరిభ్రమణ మొనర్చుచున్నవని జ్యోతిర్విదులయూహ. తరువాత కొన్ని మహాయుగములైన తరువాత భూమియందు ప్రాణికోటులకు జీవించుట కాధారహేతువు లేర్పడినవి. మొదట తామసరాక్షసబలయుక్తములైన జంతువులీభూమిపై నుదయించినవి. తరువాత మనుష్యుడే భూమిపై నవతరించి సృష్టియంతయుఁ దనవశమున నుండునట్లుఁ బ్రయత్నించుచు వచ్చినాఁడు. తదితరప్రాణుల కంతగలేని బుద్ధి సంపద మనుజన

* దేనినిగూర్చి మాట మనసుతోఁగూడ పొందఁబడక తిరిగి పోవునో.

కుండుటచేత నతఁడు బలహీనాంగులైన ప్రాణులను, బలాధికులైన ప్రాణులనుగూడ నొక్కమచ్చునఁ దనస్వాధీనములో నుంచు నట్లు చేసికొనుచు వచ్చినాఁడు. అయిన నీమనుజుఁ డాదిమదశయం దెట్లుండినవాఁడు? పట్టి మృగప్రాయుఁడై తానును గేవలమొక రాక్షసునివలెనే బ్రదుకుచుండిన వాఁడు. ఇప్పుడు సహితము నరమాంసభక్షకులై మృగచర్మముల గప్పికొని మొగములను, దేహమును వికృతముగ బాశిపించుకొనుచుఁ గొన్నిసముద్రముల కావల కొన్నికొన్ని దీవులలో నేటికిని గానవచ్చు ఆదిమనివాసుల వలెనే తానును ఒకజంతువై బ్రతికియుండిన వాఁడు. తానొకపశువై తనతోడియాఁడుదాని నొకపశువుగఁ జూచుచుండినవాఁడు. అట్టివారిప్పటి నాగరిక సంఘములలోఁ గూడఁ దుచ్ఛాతితుచ్ఛమయిన తత్త్వముల వెల్లడించుచుఁ గానవచ్చుచునే యున్నారు.

"తదనంతరమున నిప్పటివఱకు మానవ చరిత్రమున నేమయినది?—తెలిసినంతవఱకు భారతీయుల—గ్రీకుల—రోమనుల—ఈజిప్షియనుల—మఱియుఁ దదితరయూరపియనుజాతుల చరిత్రముల నన్వేషించి చూచినయెడల మన కేమి గానవచ్చును? పురుషునిదౌర్జన్యము—పురుషుని దుర్ణయము—పురుషుని దుర్మార్గము. ఇంటింటను పురుషులు లోకకంటకులగు రాక్షసులనుమించి మనకంట దడిపెట్టుచువచ్చిరి. మనల విద్యాబాహ్యలనుగాఁ జేసి తామే విజ్ఞానపీఠికల విహరించుచువచ్చిరి. కేవలాత్మీయసుఖ పరాయణులయి మనలఁ బీడించుచు వచ్చిరి. కేవలము తాము తమ విద్య, తమసుఖమేగాని స్త్రీలకెందులకును యోగ్యతలేదని స్పష్టముగా జెప్పుటయేగాక శాసనాదులను సహితము కల్పించి మనల నింతవఱకు బాధించుచువచ్చిరి.

"ఇట్టివారి యాగడము దేశమునుబట్టి, కాలమునుబట్టి, జాతినిబట్టి వివిధరీతుల విజృంభించుచు వచ్చినది. కావున నాయా దేశముల వారిచరిత్రములఁ గొంతవఱకు స్థూలరూపముగనైన మనము విమర్శించు కొన్నయెడల స్త్రీసంఘమున కింతవఱకును గలిగిన పతనమును, అప్పుడప్పుడు గల్గుచు వచ్చిన యున్నతియు మనము గ్రహింపగలము. కోమలులను ముష్కరులగు దురాత్ము లెంతయడచి వేయుచువచ్చినను అప్పుడప్పుడు చెప్పను జేయను జేతనయినఆఁడు వాండ్రు విద్యుల్లతలవలె మానవచరిత్రమున గానవచ్చుచునే యున్నారు.

"పురుషదుర్ణయ ప్రతిబింబితమైన మానవచరిత్రము నొకసారి పరీక్షించిచూడుఁడు! వేదకాలమున ఋషిసత్తములతో సరిసమానముగ బ్రహ్మవాదినులయి పేరెన్నికగన్న గార్గి, మైత్రేయి, వేదవతి మున్నగు మహిళామణులీ దేశమున మొదట నుదయింపకపోలేదు. తరువాతఁ బురాణయుగమున భారతవర్షపుఁగాంతలు మిగుల నధఃపతితలయి పోయిరి. స్త్రీలు మూఢాచారములకుఁ గట్టువడి పాతివ్రత్య మొక పరమధర్మముగ భావించుచువచ్చిరి. మగవానితోడిదే లోక

మనియు, మగఁడు జచ్చినయెడల ప్రాణ త్యాగ మొనర్చుటయే ఉత్తమమనియు వారు భావించిరి. పాతివ్రత్యమను నసిధారావ్రత మును వారవలంబించి తమజీవితముల దుఃఖ భాజనములుగఁ జేసికొనిరి. అట్టి పతివ్రత లేమైన సుఖమనుభవించిరా ? సీత, ద్రౌపది, దమయంతి మున్నగు మహాపతివ్రత లెట్టి యెట్టికష్టముల ననుభవించిరో పురుష విరచి తములైన పురాణములే చెప్పుచున్నవి. అట్టి కష్టముల నెన్నిటినైన సహించుకొనుచు అవి యన్నియు తమ పూర్వకర్మముల ఫలముగఁ దలపోయుచు పురుషులను బల్లెత్తుమాట యైన బలుకకుండుటయే పుణ్యసాధ్వీలక్షణ మని వారు భావించుచువచ్చిరి. తన్ను నిష్కారణముగ నడవులలోవిడువ నాజ్ఞా పించిన రాముని నిర్దయత్వమునైన దలంపక సీత 'ఎడపక పూర్వజన్మముల నేమిథునం బులఁ బాయఁజేసి వారడలఁగ నవ్వుచుండి తినో' అని వాపోవుచు "శ్రీరాము మోము మీఁకాయంబునఁ జూచుభాగ్య మింకలేదే మో సుమిత్రాత్మజా !" అని దుఃఖించుచు వచ్చినదిగాని పురుషుని దుర్ణయమున తనకట్టి యాపద కల్గినదని దూషింపలేదు. ఇఁక ద్రౌపదియొక్క కర్మమింతకంటెను కాలి పోయినది!! ఆమె పాండవులకందఱకునుసాధా రణధనంబఁట ! అయిన నామె కొంత క్షాత్ర ముకలది. తనకర్మమునుగూర్చి దుఃఖించును గాని వారుండగ తానట్టి దుర్గతికేల బాలు పడవలెనని సాహసమున తనభర్తలనుగూర్చి పలుకుచున్నది.

ఉ. అక్కట మోసపోయి యడి
యాసల జావక యున్నదాన ము
న్నొక్కెడ నేదురంత దురి
తోత్కట బాధలఁ బెట్టియున్ననా
కెక్కడి దుఃఖశాంతి కడు
నేదుట యెమ్మెయిఁ గల్గనేర్చు మీ
ముక్కున నూర్చుగల్గ నొక
మూర్ఖునిచేఁ బడితిన్ సభాస్థలిన్.

అని కీచకునిచేత నయిన పరిభవమును దలంచుకొనుచు బరిదేవనముఁ జేయుచున్నది. అందులకు భీమసేనుడు 'పూర్వమున సహి తము పతివ్రతలిట్టి యిడుములఁబడిరి. నీవు మాత్రమెందులకు సహింప'వని యను చున్నాడు.

సీ. చ్యవనుని వాంఛకు • శర్యాతినందన
యిడుముల గుడువదె • యడవిలోన
రాఘవుతోడ న • రణ్యవాసము చేసి
సంతాపమందదె • జనకతనయ
కుంభసంభవునికై • ఘోరదుర్గములలో
పాముద్ర యలజడి • పాలుగాదె
నలుని పిఱుంద గా • నలకేగి దమయంతి
మనుజాలువడని యు • మ్మలిక పడదె

గీ. వారు సైరణసేసి దు • ర్వారమైన
నిరతిశయ దుఃఖభారంబు • నిస్తరించి
సౌఖ్యమొందరె నీవునా • చందమునన
యాపదలకోర్చి సంపద • లనుభవింపు.

అని భీమసేనుఁ డామె తనపై కలుషింప కుండ నామెను ధీరస్వాంతనుచేయఁ బ్రయ త్నించినాడు. పురుషులెప్పు డిదియేధోరణి.

స్త్రీలెట్టి యాపదలఁబడినను చచ్చినట్లు సహించుకొనవలెను. అట్లొనర్చుకొనుటయే పతివ్రతాలక్షణము.

"ఆహా! ఎందఱు కాంతామణులీ పాతివ్రత్యసిద్ధాంతములకు బలియైపోయిరి! పురుషులంతతోనైన దృష్టివహించిరా! వారి యైహిక జీవములే కాక తదనంతరజీవితములును, ప్రాణములును సహితము తమసొత్తని వారు భావించిరి. తామిహలోకముఁ జచ్చినను తమస్త్రీలు చితులనెక్కి ప్రాణత్యాగ మొనర్పవలయునని వారుశాసించిరి. ఈ యార్యావర్తదేశమున నాయువుమూడి చచ్చిన పురుషులతోఁ దగులఁబెట్టఁబడిన సతీమణు లెన్నికోట్లయిన నుందురని నేనూహించుచున్నాను. ఇదంతయు మూఢాచారముల వలన వచ్చిన పురుషుల దుండగమనుట కేమయిన సందేహమున్నదా? స్త్రీ తనమనమును, ధనమును, ప్రాణమును కిమ్మనకుండ బురుషుని కర్పింపవలయుననియు, లేనియెడల ధర్మసంక్షణమును, వర్ణసంకరమును, మహాప్రళయమును వచ్చితీరునని పురుషులు చావ గొట్టి శాస్త్రములశాసించిరి. అంతటితో నూఱకుండిరా? — పురుషులు మనకెట్టి స్వతంత్రాధికారమును లేకుండచేసిరి. ప్రకృతిసిద్ధమైన బుద్ధినైన మనముపయోగించి మన నైచ్యస్థితిని తెలిసికొని మేలుకొందుమని భావించి వారు 'స్త్రీబుద్ధిః ప్రళయాంతక' యనియు శాస్త్రములఁజేసి స్త్రీజాతి మఱి యెన్నడును మఱచిపోకుండ నొకవాతను గూడ వేసిరి.

"ఆర్యావర్తదేశమునఁ గేవల పురుషరచితమై స్త్రీజాతినిట్టియధోగతికిఁదెచ్చిన ఈ శ్రుతిశాస్త్రస్మృతికంటకవితానము లిప్పుడెవరికిఁ గావలెను? నిష్ప్రయోజనమగు వీని నొక్కమూటగట్టకట్టి మనకుఁ జేరువ నున్న బంగాళాఖాతమున బాఱవేసిన తరతరములనుండి వచ్చుచున్న భరతమాత దుఃఖమైన కొంత యుపశాంతి పొందవచ్చునని నేననుకొనుచున్నాను. పరదేశముల గూడ పురుషులీవిధమున స్త్రీలపై నత్యాచారములఁ జేయుచునేయున్నారు. అయిన మనదేశమునకంటె పాశ్చాత్యదేశముల స్త్రీల కొకింత గౌరవమును, స్వాతంత్ర్యమును కలవని నేనూహించుచున్నాను. పాశ్చాత్య స్త్రీలకు వివాహవిచ్ఛేదనాధికారమున్నది. పునర్వివాహాధికారమున్నది. ఆజన్మాంత కన్యాత్వాధికారమున్నది. భారతమహిళల కిట్టియవకాశము లెవ్వియు లేవు. లేకపోవుటయే కాదు. వానినిగూర్చి ప్రసంగించుటయు మహాపాపమని 'పతివ్రతల' యూహ.

"భారతవర్షమున నన్నిజాతియువిదలకంటెను కేరళదేశసంజనితలగు కాంతలు భాగ్యశాలినులని నేను భావించుచున్నాను. 'అమమళయాళి'మని పూర్వాచారపరాయణు లవహేళనమొనర్చు పశ్చిమతీరమే నాగరికాగ్రగణ్యమని నిస్సంశయముగఁ జెప్పఁగలను. అచ్చట స్త్రీలకున్న స్వేచ్ఛ భారతవర్షమున మఱి ఏదేశమునఁగూడ నుండదు. అచ్చట స్త్రీలనుబట్టియే వారసత్వాధికార


ము లేర్పడుచున్నవి. ఇదియే భారతము నందును, జైమినిభారతమునందును స్త్రీ మండలమని వర్ణింపబడినరాజ్యమని నేనను కొనుచున్నాను. ఆరాజ్యమేలు 'ప్రమీల' యను నామె కాగ్రంథముల రాజరాజేశ్వరి యనియు, కేరళదేశాధీశ్వరియనియు సంబోధనము లున్నవి. ఆమె వీరవ్యాపారముల ప్రకాశితయయి ఆహవవిద్యా విశారదలయిన పదిలక్షల కన్యకలతో యుద్ధరంగమున కఱికి అప్రతిహత వీరుఁడైన అర్జునుని సహితము గడగడ లాడించిన వీరనారి. ఆహా! ఆమెవలె యుద్ధమొనర్పగల యూకు దిప్పుడుగాని యిఁక ముందుగాని భూమిపై నవతరించుట కవకాశమున్నదా? పాశ్చాత్య దేశములలో పూర్వకాలమున 'అమెజాన్' జాతి యూకువాం డ్రట్టివారు.

"ఈ స్వేచ్ఛా సీమలలో మేముగూడ 'ఆడుమండలము' వారి వైఖరిని — 'అమెజాన్' జాతిస్త్రీల వైఖరిని 'కన్యారాజ్య' మేర్పఱచుకొంటిమి. ఇన్నాళ్ళ కిట్టి విద్యాలయ మిచ్చుట స్థాపించిన రాజకుమారీమణికి మనమందఱమును కృతజ్ఞలమై యుండవలయు.

"పురుషుఁ డిఁక మనలఁ ద్రొక్కి యడచి యుంచుట కవకాశములేదు. మన భావి భాగ్యోదయమున కిది యుషఃకాలము. తగినంతకృషి సల్పినయెడల మనమిచ్చట సత్ఫలములఁ బొందగలము ఆచారశృంఖలానిబద్ధమై బానిసత్వమునను్న స్త్రీజాతిని మన రాజకుమారి స్వేచ్ఛాపరతంత్రమగునట్లు చేసి మనకిట్టి యవకాశములఁ గల్పించినది. ఆమె ఈ మహాత్కార్యమునకు బునాదులను వేసినది. మనమందఱమును గలసి మనభాగ్య సౌధముల నిచ్చట నిర్మింపవలసి యున్నది. పురుషు లేయేవిద్యల నేర్చుకొందురో మీరాయా విద్యలన్నియు నేర్చుకొనవచ్చును. సందేహింపకుండ మీరన్నికళల నిచ్చట కృషి సల్పవచ్చును.

"స్త్రీ లేమి? నేర్చుకొనుటయేమి? — యని కొంద ఱపహాస్యము చేయవచ్చును. స్త్రీల శిరములుకాని వారి లలాటములుకాని పురుషుల శిరస్సులవలె పెద్దవియు విశాలములును కావని కొంద ఱాక్షేపింపవచ్చును. అయిన గొందఱు పురుషులకు స్త్రీలకంటెఁ జిన్నవగు తలలులేవా? శిరఃప్రమాణమును బట్టియా బుద్ధి విశేషమును నిర్ణయింప వలసినది? దేనియందైన పరిశ్రమమునందు గదా సునిశితత్వమును, తీక్ష్ణతయు నేర్పడును! పురుషుఁడు తనకుఁ బ్రకృతివలన నేర్పడిన పైశాచికబలమున ముందు కార్యరంగమున కఱికి జ్ఞానోపార్జన మొనర్చుకొనుచున్నాఁడు. వానికంటె కొన్ని మహాయుగములు మనము వెనుకఁబడిపోతిమి. అయిన నేమాయె! స్త్రీలబుద్ధి ముందే వికాసమునకు వచ్చుట జగద్విదితము. కావున నిరుత్సాహమున కవకాశము లేనేలేదు. ఇఁక పురుషుల ప్రతిభయు, స్త్రీల ప్రతిభయుఁ దర్కించి చూచినయెడల మనలయందు విశ్రుత

నామము లెంత యల్పసంఖ్యాకులయినను పురుషులకుఁ దీసిపోవునవి కావు. ఎలిజబెత్, రుద్రమదేవి, జోన్ ఆప్ ఆర్క్ మున్నగు వీరకాంత లేమగవారికిని దీసిపోయినవారు కారు. అట్టి వారితో సరిసమానముగ మన మెంచుకొన వలసిన దీఇందిరాదేవి. తన యంతఃపురమునందలి బంధువర్గము నంతయు వదలి స్త్రీ జాతి నుద్ధరింప బద్ధ కంకణయై యున్నది. స్త్రీల కవకాశములులేని జగత్తంతయు పట్టి యెడారి. ఈ స్వేచ్ఛాసీమ యెడారులందలి ఫలవంతములగు ప్రదేశముల వంటిది. మన మిచ్చుట పెరుగుట కవకాశ మున్నది. పురాతనాచారపు దుపానులిచ్చుట మనల బీడింపవు."



గుఱ్ఱపు స్వారి.

గుంటూరు శారదానికేతన వార్షికోత్సవములో జూపఁబడిన బాలికల వ్యాయామక్రీడలలో నొకటి. వ్యాయామప్రదర్శనము శ్రీమతి తుర్లపాటి రాజేశ్వరమ్మగారి అధ్యక్షతను జరిగినది.

గ్రంథపరిచయము


ఆంధ్రసహకార పత్రిక. మదరాసు రాష్ట్రీయసహకార యూనియను, నెల్లూరు జిల్లా కోఆపరేటివు బ్యాంకింగుయూనియను వార్లచే ప్రకటితమగు మాసపత్రిక. ప్రథమ సంపుటము ప్రథమసంచిక జనవరి 15 వ తేదిని శ్రీయుత వెన్నెలకంటి అప్పారావుగారి సంపాదకత్వమున వెలువడినది. ఇంతవరకు పైరెండుసంస్థలును వేర్వేరుగా రెండుపత్రికలు ప్రకటించుచు తన్మూలమున ఆంధ్రదేశములోని సహకారోద్యమమునకుఁ జేసిన సేవలు ఆంధ్రసహకారులకు విశదమైయేయున్నవి. ఈరెండిటి సమ్మేళనమువలన పుష్టికెక్కి మాసమాసము 100 కేసిపుటలలో అఖిలభారతదేశమునను సహకారోద్యమము పొందుచున్న పరిణామములను విమర్శించు సుప్రసిద్ధులవ్యాసములతో ప్రకటింపబడుచున్న యీపత్రిక ఆరెంటికంటె నూరుమడుంగు లెక్కువ ఆదరణము పొందవలెనని కోరుచున్నాము. ఆంధ్రదేశములో సహకారోద్యమమును బోధించుసవ్యమైన దేశికులు ప్రస్తుత మిద్దికవ్వ వేరెవరును లేరు కనుక సహకారసంస్థలెల్లయు దీనికి చందాదారులుకాక తప్పదని హెచ్చరించుచున్నాము.

పారిభాషికనిఘంటువు. వ్యవహారకోశము 270 పుటలు, శాస్త్రపరిభాష 240 పుటలు, ఇంగ్లీషుకు తెలుగు, తెలుగుకు తెలుగుఅర్థములను తెలుపు నిఘంటువు. గ్రంథకర్త దిగవల్లి వేంకటశివరావుగారు, బి.ఎ. బి.ఎల్, బెజవాడ. వెల రు2-8-0లు. కోర్టులు, రాజకీయములు, శాస్త్రీయవిషయములకు సంబంధించిన అనేకపదములకు అర్థములు వ్రాయఁబడినవి. వ్యవహర్తలకు దేశసేవకులకు, విద్యార్థులకు, వ్యాసరచయితలకు దీనివలన కలుగు ప్రయోజనములనంతములు. ఆంధ్రభాషకిది అమూల్యభూషణము. విద్యాధికులనేకుల ప్రస్తుతులందినది. పాఠ్యగ్రంథనిర్ణయసభవారిచే గ్రంథాలయోపయోగమునిమిత్త మంగీకరింపఁబడినది.

వేంకటేశ్వర. వారమున కొకతూరి వెలువడు ఆంగ్లమాసపత్రిక. జనవరినెలనుండియు తిరుపతినుండి వెలువడుచున్నది. శ్రీనారాయణదాసోజీవారు ప్రకాశకులు. సంవత్సరచందా రు 3-0-0లు. విడిపత్రిక 9 పైసలు. తిరుమల తిరుపతి దేవస్థానముల పరిపాలనములోని లోపాలోపములను విమర్శించుటయే గాక, హిందూదేవాలయములు, పూజావిధానములు, పురాణములయొక్క అంతరార్థములను విశదీకరించు అనేక గంభీర మనోహరవ్యాసములను గూడ ప్రకటించుచు దేశములోనుండి మాయమగుచున్న సనాతనాస్తిక్యభావములను పునః ప్రతిష్ఠించుటకు గడంగుచున్నది.

రామతీర్థస్వామి జీవితము డెమ్మీసైజు 1[illegible]0 పుటలు. వెల రు 0-8-0 లు గ్రంథకర్త శ్రీయుత బులుసు వేంకటేశ్వరులుగారు యమ్.ఎ, పి.ఆర్. కాలేజి, కాకినాడ. యోగి, భక్త, కవి, సన్న్యాసి, తపస్వి, దేశభక్తుడు-దేశికుడై భారతవిజ్ఞానము, మహిమలయొక్క కీర్తి ప్రపంచమున దశదిశలను వెలయించిన స్వామివారి జీవన మెవ్వరి కుత్తేజము కలిగించదు? అందునను శ్రీ వేంకటేశ్వరులుగారివంటి విద్వాంసులు రచయితలు చెప్పఁగడంగినప్పుడు బంగారమునకు వెలిగారబ్బిన ట్లుండకమానదు. అనర్గళ మధురమైనధార, అత్యుపయుక్తములగు విమర్శనలు, అతిసుందరమైన శైలి, పీఠిమన్యవిక పికపుష్పములవలె వాసించు స్వామివారి సందేశముల, రచనల, ఉపన్యాసముల, ఉపదేశముల భాగములు. పాఠ్యగ్రంథము కాదగ్గది.

గ్రంథస్వీకారము. ఆరోగ్యవైద్యము, సర్వేశ్వరశతకము, గోల్కొండకవులసంచిక, అమ్మ, వివేకానంద, స్వప్నకథ.



భారతశాసనసభ విజయములు

నూతన భారతశాసనసభలో దేశీయ ప్రతినిధులకు విజయము తరువాత విజయము చేకూరుచుండుట మిగుల ప్రశంసనీయము. దీనికికారణము ప్రజాప్రతినిధులలో అధిక సంఖ్యాకులు కాంగ్రెసు జాతీయపక్షములవారగుట యొకటి–అధిక మహమ్మదీయ సంఖ్య గల ఇండిపెండెంటు పక్షమునకు జిన్నాగారు నాయకులుగా నుండుట రెండవకారణము. మహమ్మదీయులకును హిందువులు లేక కాంగ్రెస్సు వారికిని సాంఘికపరిష్కారము విషయమునతప్ప రాజకీయములలో నెట్టిభేదమును లేకున్నను ఈయొక్క ప్రభేదమే కాంగ్రెస్సుకు సంపూర్ణ విజయములు కలుగకుండుటకును, స్వతంత్రపక్షమను వేరే పక్షమొకటి కాంగ్రెసుకును ప్రభుత్వమునకును మధ్యన నడ్డగోడవలె నిలచుటకును పెద్ద కారణమై యున్నదని కాంగ్రెసువారు నేడు గ్రహింపఁ గలిగిరి. ఈపక్షమే యొకటిలేకున్నచో ఇండియాబిల్లు పూర్తిగా త్రోసివేయఁబడి కాంగ్రెస్సువారు ప్రజలకు చేసినవాగ్దానము పూర్తిగా చెల్లియుండెడిది. ఈపక్షమొకటి ఉండడమువల్లనే కాంగ్రెసువారి సంస్కరణనిరాకరణ తీర్మానములు నెగ్గకుండుటయు, జిన్నాగారి మూడుసవరణలు విడివిడిగా నెగ్గుటయు, సాంఘికపరిష్కారమామోదింపఁబడుటయు తటస్థించినది. ఇది ప్రభుత్వమునకు కొంత పరాజయమైనను కాంగ్రెస్సుకుగాని దేశమునకుగాని సంపూర్ణ విజయమని చెప్పుటకువీలులేదు. ఈమాత్రము విజయమైనను కలుగుట ప్రశంసనీయమే యైనను హిందూ మహమ్మదీయ సంపూర్ణ సఖ్యము లేకపోవుటవలని నష్టమును కాంగ్రెసువారుగ్రహించి తదనుకూల ప్రయత్నములకు కాంగ్రెసు జిన్నాపార్టీలవారు ప్రయత్నించ బూనుకొనుచున్నందులకు వారిని నెంతయు అభినందించి వారిపూనికి ఫలసిద్ధిని బడయవలెనని కోరుచున్నాము.

నిజమైన స్వరాజ్యమునకు లక్షణములు మూడు. వ్యక్తిస్వాతంత్ర్యము, సంఘస్వాతంత్ర్యము, దేశస్వాతంత్ర్యము. కాంగ్రెసువారు అసెంబ్లీలో ప్రవేశించిన ఈరెండుమాసములలోనే ఈ మూడు విషయములనుగూర్చి ప్రశంసనీయమైన వాగ్యుద్ధమునొనరించి తమ పట్టును చాలావరకు నెగ్గించుకొనిరి. శరచ్చంద్రబోసుగారిని నేరము నిరూపణము చేయనిదే నిర్బంధమున నుంచి, విచారణసలుపక, అసెంబ్లీకి వచ్చుటకు అనుజ్ఞ నీయనం

దుకు గర్హించుచు తేబడిన తీర్మానమును కాంగ్రెసు ఇండిపెండెంటు పక్షములు రెండును కలిసి ప్యాసుచేసినవి. ఇట్లే శాంతియుత సత్కమాందోళనము చేయుచున్న రెడ్డు షర్టులు లేక దేవసేవక సంఘముపై నిషేధ మును తొలగించకున్నందుకు గర్హించుచు తేబడిన తీర్మానమును నెగ్గినది. ఇది సంఘ స్వాతంత్ర్యమునకు చెందినవిషయము. మూడవది దేశస్వాతంత్ర్యమునకు సంబంధించిన విషయము. హిందూదేశ శాసనసభలనుగాని వర్తకసంఘములనుగాని ఆలోచించకుండ భారత బ్రిటిషుప్రభుత్వ సభ్యులు ఒనరించిన ఇండోబ్రిటిషు వర్తకపు టొడంబడికను నిరసించుచు మరియొకతీర్మానము తేబడినది. ఈతీర్మానముకూడ నెగ్గినది. బ్రిటిషుప్రభుత్వమువారికి ప్రజాప్రాతినిధ్యము మీదను, శాసనసభలమీదను, భారతదేశముమీదను ఏమాత్రము గౌరవమున్నను, శరచ్చంద్ర బోసుకు స్వాతంత్ర్యమిచ్చుట, 'ఖుదాఖిద్మతుగారుల'పై నిషేధమును తొలగించుట, ఇండోబ్రిటిషు ఒడంబడికను రద్దుచేయుట జరిగించవలసియున్నది. కాని దేశీయవాంఛలకు ప్రతికూలముగ పార్లమెంటువారు ఇండియాబిల్లును ప్యాసుచేయుట కేర్పాటు యించుకొని తొందర పడుచుండుటనుబట్టి వారికట్టిగౌరవమేమియును లేదనియు, 'భారతదేశపుకుక్క లెన్నివిధములుగ మొఱగుచున్నను బ్రిటిషువారి ఒంటెలదళము నిర్గమించుచునే యుండు'ననియు స్పష్టమగుచున్నది. సర్వవిధములను హిందూ మహమ్మదీయ సఖ్యత కుదిరి ప్రత్యేకనియోజక వర్గములుతొలగి సంయుక్త నియోజకవర్గము లేర్పడువరకైనను ఈమొఱగులవలన నెట్టి ప్రయోజనము నుండదని కాంగ్రెసు ఇండిపెండెంటుపక్షములు గ్రహించవలసిన సమయ మాసన్నమైనది.

కాంగ్రెసువారి తీర్మానములు.

ఇక ప్రధానతీర్మానమునకుపట్టినగతి నాలోచించినచో ఈవిషయము మఱియును స్పష్టము కాగలదు. క్రొత్త ఇండియాబిల్లును తన్మూలకముగ వచ్చెడి శాసనమును హిందూదేశమును, కాంగ్రెస్సును, మితవాదులునుగూడ నిరాకరించుచున్నారనుటను వారివారిసభల తీర్మానములు, నాయకుల యుచ్చారణములు, కాంగ్రెస్సువిజయములు సుస్పష్టము చేయుచున్నవి. కాని ఈతీర్మానము భారతశాసనసభలో నోడిపోయినది. 61 వోటు లనుకూలముగను 72 వోటులు ప్రతికూలముగను వచ్చినవి. బాగుగా నాలోచించినచో హిందూమహమ్మదీయ సఖ్యత లేకపోవుటయే దీనికి కారణమని తెలియఁగలదు. ఈసఖ్యము లేకపోవుటకు సాంఘిక పరిష్కారమును మహమ్మదీయు లామోదించుటయు కాంగ్రెస్సువారు నిరాకరింపకయు అంగీకరింపకయు నుండుటయు తన్మూలమున వారికిగల పరస్పరానుమానములును అని తేటతెల్లము. కాంగ్రెసువారుతెచ్చిన ఈ తీర్మానము ఓడిపోవుటలో ఇట్టిసందర్భమున ఆశ్చర్యము లేదు.

కాంగ్రెస్సు భారతదేశప్రతినిధిసంస్థయనియు దానిఅభిప్రాయమే అఖిలభారతదేశీయాభిప్రాయమనియు కాంగ్రెస్సువారు చెప్పుకొనుచున్నారు. ఇది చాలావరకు సత్యమనుటకుకూడ ఆటంకములేదు. కాని సాంఘిక పరిష్కారము విషయమై దేశము తటస్థముగ నున్నదనువిషయమున కాంగ్రెసు అభిప్రాయము సరికాదని అంతకుముందరి చర్యలేకాక అసెంబ్లీతీర్మానమును విశదీకరించుచున్నది. తటస్థభావము కాంగ్రెసు వ్యక్తులు, వారిచేపాలింపఁబడుసంస్థల యొక్క భావముకాని అసంఖ్యాకులగు హిందూ మహమ్మదీయుల భావముకాదు. హిందువులు, సిక్కులు దానిని నిరసించుచున్నారు. మహమ్మదీయులు ఐరోపీయులు ప్రభుత్వసభ్యులు దానిని అంగీకరించుచున్నారు. ఇట్టిసందర్భములో కాంగ్రెసువారి తటస్థతీర్మానము ఓడిపోవుటలో ఆశ్చర్యములేదు. దానికి ప్రతికూలముగ 84 వోటులును, అనుకూలముగ 44 వోటులు మాత్రమును వచ్చినవి.

జిన్నాగారి సవరణలు.

కాంగ్రెసు తీర్మానమునకు కలిగిన యీ పరాజయములకు తరువాత జిన్నాగారి సవరణలంగీకరింపఁబడుటలో ఆశ్చర్యములేదు. జిన్నాగారి రాజకీయసవరణలు నెగ్గుట దేశమునకు భారతశాసనసభకుగూడ ప్రతిష్ఠకరము. జిన్నాగారు సవరణమును మూఁడు భాగములుగ చేసిరి. ఒకటి ఫెడరేషనును తృణీకరించుట, రెండు రాష్ట్రీయపరిపాలనము అసంతృప్తికరమనుట, మూఁడు సాంఘికపరిష్కారము అంగీకృతమనుట. మొదటి రెండు సవరణలను ఒకభాగముగాను, మూఁడవసవరణమును వేరొకభాగముగాను తేకున్నచో ఆతీర్మానమునకు వేరేగతి పట్టియుండును. మూఁడవసవరణమునకు కాంగ్రెసువారును జాతీయవాదులును ప్రతికూలురగుటచేత ఆసవరణ కారణముగా అసలు తీర్మానమునే యిరువురును ప్రతిరోధించియుందురు గనుక ఓడిపోయి, ప్రభుత్వమునకు సంపూర్ణవిజయము చేకూరియుండెడిది. అవి రెండుభాగములగుటకతనను రాజకీయభాగమునకు విరోధులెవ్వరును లేకపోవుట చేతను ఆభాగమునెగ్గినది. ఇంతవరకే దేశప్రతిష్ఠ నిలచినది. రెండవభాగము నెగ్గుట దేశమునకు కాంగ్రెస్సుకు భారతజాతీయతకు గూడ అప్రతిష్ఠయేకాక ప్రభుత్వమునకు సంపూర్ణవిజయము. మన భేదములు వారి భాగ్యమను సిద్ధాంతమున కిది ప్రబలనిదర్శనము. ఫెడరేషనును, రాష్ట్రీయపరిపాలనావిధానమును నిరసించు తీర్మానమునకు 74 వోట్లనుకూలముగను 58 వోట్లు ప్రతికూలముగను వచ్చినవి. సాంఘిక పరిష్కారము నంగీకరించు భాగమునకు 68 వోట్లు అనుకూలముగను 15 వోట్లు ప్రతికూలముగను వచ్చెను. 53 గురు కాంగ్రెసుప్రతినిధులు తటస్థముగ ఊరుకొనిరి.

కాంగ్రెసు వైఖరి.

కాంగ్రెస్సువారి తటస్థమున కర్థము అంగీకారము కానప్పుడును, వారి తాటస్థ్యఫలి

తము అంగీకారమగునప్పుడును తాటస్థ్య మవలంబనీయమనుట కాటంకములేదు. తాటస్థ్యతీర్మానము వచ్చినప్పుడు అనుకూలముగా నుండవచ్చును కాని అంగీకారమునకు గాని నిరాకరణమునకు గాని తీర్మానము వచ్చినప్పుడు తటస్థముగనుండి అంగీకరింపఁ బడుటకుగాని నిరాకరణమునకుగాని కారకులగుట వారు దేశీయులకిచ్చినవాగ్దానములకు విరోధముకాకుండునట్లో వారూహించుకొనకుండుట విచారహేతువు. నిరాకరణతీర్మానమునకు వారు తటస్థముగగాని ప్రతికూలురుగగాని యుందురనియు నెగ్గదనియు తలచి జాతీయపక్షమువారట్టి తీర్మానమును తేక వారి దూరదృష్టిని చూపించుకొనిరి. అంగీకారమునకు కూడ వారు తటస్థముగనుండి అది నెగ్గగలదను ధైర్యముతోను ప్రభుత్వమువారి ఆసరాతోను జిన్నాగారీతీర్మానమును తెచ్చిరి. కాంగ్రెసువారి తటస్థభావము అంగీకారమునకు విరోధముకాదా? అంగీకార తీర్మానము వచ్చినప్పుడు దానికి వారు విరోధులై యుండియు ప్రతికూలముగ వోటుచేయక తటస్థులై యుండుట రాజకీయ జ్ఞానమును గాని ధర్మమునుగాని సూచించదు. అంగీకరింపవలెననిగాని నిరాకరింపవలెననిగాని యెవరైన తీర్మానమును తెచ్చినప్పుడు దానికి ప్రతికూలముగ వోటునిచ్చెదమని కాంగ్రెసు నాయకులును కాంగ్రెస్సు మహమ్మదీయ నాయకులును, ఫిబ్రవరి ఆరవ తేదిని వల్లభాయి పటేలుగారును తమతో చెప్పిరని పండిత మాలవ్యాగారు కాశీలో 13 వ తేదిని జరిగిన బహిరంగ సభలో చాటియున్నారు. అట్టి తీర్మానమును గూర్చి తమకేమీ భావము లేలేనట్లును, తాము శాసనసభలో లేనేలేనట్లుగను భావించుకొని కాంగ్రెసువారు మినుకు మినుకు చూచుచు నూరకుండి, భారతశాసనసభ యిట్టి అజాతీయమగు పరిష్కారము నంగీకరించుచున్నదనుభావము ప్రపంచమున వ్యాప్తమగుటకు కారకులై యందుకు దేశీయులకు కాకున్న తమకు తామైనను కాంగ్రెసుసభ్యులు జవాబు చెప్పుకొనవలసినవారగుచున్నారు.

సద్యఃకర్తవ్యము.

వారి యుద్దేశ్యము త్వరలోనే వేరే పరిష్కారమును తమలో తాము కుదుర్చుకొని దానిని ప్రతిపాదించుచు దీనిని త్రోసివేయుదమనియై యుండవచ్చును. అట్లయినచో అందుకు వెంటనే గడంగవలెను. ఇది యిక ముందు కాంగ్రెసువారి ప్రప్రథమ సమస్యయై యుండవలెనని సత్యమూర్తిగారు తెలిపిన అభిప్రాయముతో కాంగ్రెస్సువారును కాంగ్రెసు మహమ్మదీయులును జిన్నాగారును గూడ ఏకీభవించుచున్నారనియే నమ్మవలెను. త్వరలో హిందూ మహమ్మదీయ సమాఖ్య కుదిరి, కాంగ్రెసు ఇండిపెండెంటు పక్షము లేకమై, శాసనసభలద్వారా ప్రబలమగు సక్రమాందోళనము సలిపి, ప్రస్తుతము కాబోవుచున్న శాసనము సంపూర్ణముగా మారి నిజమైన భారతదేశీయప్రభుత్వము

హిందూదేశములో నెలకొల్పఁబడునుగాక యని కోరుచున్నాము. బ్రిటిషువారి మొండితనము మనలో మనకు సఖ్యము కుదిరేవరకే తప్ప ఆటుతరువాత అర్థనిమేషమైన నుండదనియు, మనలో మనకు సఖ్యము కుదిరిన వెంటనే బ్రిటిషువారితో కూడ సఖ్యము సులభసాధ్యమగు ననియు, పిమ్మట భారతదేశము కెనడా, దక్షిణాఫ్రికా, న్యూజీలండు మొదలగు వలసరాజ్యములవలె సంపూర్ణమైన డొమినియను స్టేటసు ననుభవించుచు బ్రిటిషు సామ్రాజ్యములో సంతుష్ట సభ్యత్వముతో కిరీట మకుటమై యుండఁగలదనియు భారతీయులును బ్రిటిషువారును కూడ ఎంత వేగ మంగీకరించిన అంతమంచిది. కాంగ్రెసువారును, జిన్నాగారును ఇట్టి శుభసన్నివేశమును సన్నిహితమొనర్తురుగాక !

సంపూర్ణ స్వాతంత్ర్యమా, డొమినియను స్టేటసా అనే ఊకదంపు కాలక్షేపమున కిక అవకాశము లేదు. వెస్టు మినిస్టరు స్టాచ్యూటు ప్రకారము రెండిటికి భేదము లేదు గనుకనే డొమినియను స్టేటసు నిచ్చుట కిష్టపడక అపదమును బిల్లుయొక్క ఉపోద్ఘాతములో చేర్చలేదనియు, చేర్చకపోయినను భారతీయులు అపార్థము చేసుకొన నక్కరలేదనియు కార్మిక వర్గమువారు తగాయిదా పెట్టరాదనియు సర్ శామ్యుయలుహోరుగారే అభయమిచ్చుచున్నప్పుడు, ఆ రెండిటికి నేమో భేదమున్నట్లు మితవాదులును కాంగ్రెస్సువారును ఒకరినొకరు నిరసించుకొనుచు ఉపన్యాసము లిచ్చుకొనుచుండుట అర్థములేనిపని. ఎవరేమనుకొన్నను మనకు కావలసినది మనలో మన సఖ్యము, మనయిల్లు మనము చక్కపెట్టుకొనుటకు శక్తి. ఇవి మనలో నెంతవరకు రాణించిన మన 'స్వరాజ్యము'నకును బ్రిటిషు సామ్రాజ్యమునకును, నిఖిల ప్రపంచమునకును అంత శాంతియు సౌభాగ్యమును లభించును.

సార్వభౌముని జూబిలీ.

రానున్నది బ్రిటిషుసార్వభౌమునకు పంచమజార్జి పరిపాలనముయొక్క రజతోత్సవము. బ్రిటిషుపార్లమెంటుతోగాని, ప్రభుత్వముతోగాని, వర్తక సంఘములతోగాని, అధికార వర్గములతోగాని, మన జాతీయాశయములకు సౌభాగ్యమునకు ప్రతికూలముగ మాటలాడుచున్న మరి యే వర్గముతోగాని, మనకుగల భేదాభిప్రాయములను యీ యుత్సవానందమునకు అడ్డుగా మనము తీసుకొనరాదు. ఇవి అన్నియు గృహచ్ఛిద్రములు. వీనికి కారణము చాలవరకు మనభారతీయవర్గములలోనే యున్నది. మనలో మన ఐకమత్య బలమున్నచో నిర్మాణశక్తియున్నచో ప్రతిఘటన సామర్థ్యమున్నచో పైవారెల్లరును తదనుకూలములైన రాయభారములనే యితర సామ్రాజ్యస్థదేశములతోవలె మనతో కూడ నలిపియుందురు. మనము దీనికి శుభప్రారంభము లొనరించుచున్న మహూర్తములో ఈ ఆనందవాహినిలో మునిగి తేలుటతప్ప మూలుగులును ముక్కుళ్లును పెట్టుకొనుట

సల్లక్షణముకాదు. ప్రభుత్వోద్యోగస్థులు, సామంతరాజులు, జమీందారులు, వర్తకులు, శ్రీమంతులు, దేశీయనాయకు లెల్లరును ఇందుకు భూరివిరాళములిచ్చి ఉత్సవముల యథోచిత శోభతో జరిపి దేశాభివృద్ధికర మగు రెడ్డుక్రాసు సొసయిటీ, లేడీ డఫ్రీను ఫండు మొదలగువానికి సహాయముచేసి సార్వభౌముని కానందమునుగూర్చి అతని ఆశీర్వాదముల నందుదురుగాక!

ప్రసవరోగనివారణ ప్రయత్నములు.

ప్రసవరోగములు, ప్రసవకారణమున మరణములు మొదలగువాని కనేకస్త్రీలు మనదేశముననే గాక, అత్యధికముగా అస్పత్రులు మందులు వైద్యులు హెచ్చు పెరిగి పోయిన పాశ్చాత్యదేశములలోఁగూడ గురి యగుచున్నారు. స్త్రీపురుషులు వారివారి శరీరధర్మముల గుర్తెఱిగి యుక్తాహార విహార లోలురై మాత్రము వర్తించినయెడల ఈకష్టములు తగ్గఁగలవు, కాని నవీననాగరకత విజృంభించుచున్నప్పటినుండియు పురుషులకంటె స్త్రీల కెక్కువగానే కాయమునకు కష్టము, దేశములో సంచారములు, చదువులు, వివిధములైన భోగములు, అహారములు, విహారములు, అలజడులు యెక్కువగుచున్న కారణమున అది సాధ్యముకాకున్నది. వైద్యశాస్త్ర మభివృద్ధియైనప్పటినుంచి యితర రోగములవలని మరణములు తగ్గుచున్నవి, పాశ్చాత్యదేశములలో సంతాననిరోధ పద్ధతులు ప్రబలుచున్నప్పటినుంచి పుట్టువులు కూడా తగ్గుచున్నవి, కాని ప్రసవమరణములు తగ్గక హెచ్చుచున్నవని ఇ. సిల్వియా పాంఖర్స్టు అనునామె వ్రాయుచున్నది. గత యిరువదిసంవత్సరములలో అత్యంత నాగరికమని పేరుపొందిన ఇంగ్లాండులోనే నూటికి 5 నుండి 42 వరకు ఇట్టి మరణముల సంఖ్య హెచ్చినట్లు ఆమె తెలుపుచున్నది. గర్భిణీస్త్రీలను పరీక్షించుచు మందులిచ్చుటకు అస్పత్రులు, ఇతరయేర్పాటులు హెచ్చుచున్నవి కాని వానివలన విశేషలాభము లేకున్నది.

ఇట్టి వైద్యసహాయము గర్భిణులైయున్న సమయముననే కాక ప్రసవించుచున్నప్పుడును, పురిటిలోను, బాలెంతరాలుగా ఉన్నంతకాలమునను కూడ చేయుచుండుటకు ఏర్పాటులు జరుగుచున్నవి. ఇట్టి సమయము లన్నిటియందును స్త్రీల నాస్పత్రులలోనే యుంచి కాపాడుచున్న స్వీడెను హాలండు దేశములలో ఇట్టి మరణములసంఖ్య చాలా తక్కువగనున్నది. కాని సాధారణ దేశములలో పేదస్త్రీలు ఇట్టివానివలన సహాయము పొందలేకున్నారు. ఇట్టి అస్పత్రులను స్త్రీ లందరికొరకు దేశమంతటను పెట్టుటకు ప్రభుత్వమునకు అమితమగు వ్యయమగుచున్నది. అట్లు పెట్టినతావులలోకూడ పేదవారు తమ యింటిపట్టులనుండి యెడపిల్లలను భర్తలను సంసారములను విడ్డుకొనవలసి యుండుటచేత అస్పత్రులలో స్థిరనివాస మేర్పరచుకొన లేకున్నారు. ఇట్టివారిపిల్లలను ఇంటివద్ద సంరక్షణచేయుటకు మంచిదాదులు కావలసి

యున్నారు. అట్టిసహాయమునకుఁగూడ ఇంగ్లాండు గణింగుచున్నది. 1933 లో ఇట్టి దాదులసంస్థలు ప్రభుత్వము స్థాపించినవి 18 న్ని, ఉదార ప్రజాసంస్థలు స్థాపించినవి 82 న్ను మాత్రమే యుండెను. ఇవి చాల వనుటకు సందేహము లేదు. మునిసిపాలిటీ వారు ఇట్టి పిల్లలకొరకును, వారి తండ్రుల కొరకును హోటేళ్లు పెట్టుచు, బీదలకు తక్కువ రొక్కమునకు శ్రీమంతులకెక్కువ రొక్కములకు సంరక్షణలు సాగించుచున్నారు.

కాని యీప్రయత్నము లెవ్వియును చాలకున్నవి. ఇందుకు చాలా ఖర్చుకాక తప్పదు. ఆస్ట్రేలియా ప్రభుత్వమువారు 1922 నుండియే పుట్టువుకు 5 పౌనులచొప్పున ప్రభుత్వపు ఖజానాలోనుంచి సొమ్ము శాంక్షను చేసి దానితో ఇట్టిప్రయత్నములు సాగించుచున్నారు. ఇప్పుడు కొంచెమెక్కువగానే శాంక్షను చేయుచున్నారు. ఇంగ్లాండులో పుట్టువు 1 కి 10 పౌనుల చొప్పునైనను శాంక్షను చేసినచో కొంత సంతృప్తికరమైన పని జరుగగలదని పాంఖరస్టు సతి వ్రాయుచున్నది.

ఎంతధనము శాంక్షనుచేసినను సుశిక్షితులగు వైద్యులు దాదులులేనిదే యీపని సాగదు. వైద్యులలో చాలామంది యితర రోగనివారణములందు విశిష్టప్రజ్ఞ గణించుటకే తాపత్రయము పడుచున్నారు కాని దీనినిగూర్చి శ్రద్ధబూనకున్నారు. బహుశా దీనివల్ల తగిన ద్రవ్యరూపమైన ప్రతిమానము రాకుండుటయే కారణమై యుండవచ్చును. కాని మాతృసంఘసంరక్షణము దేశభావి పౌరపోషణము డబ్బుకూలియను కొలతబద్దతో కాక విశాలదేశశ్రేయప్రమాణముతో పరీక్షించి సాగించవలసిన పనులై యున్నవి.

పురుషులకంటె స్త్రీలు వోటర్లు పార్లమెంటుసభ్యులు అయి దీనినిగూర్చి యెక్కువ శ్రద్ధ చూపవచ్చుననుటకు ఆటంకములేదు. ఇంగ్లాండులో స్త్రీలు వోటుహక్కుకోసము అల్లరలు ఆందోళనలు ప్రారంభించి సాధించుచున్నప్పుడు స్త్రీలు ముందుకువచ్చి యిట్టి సంస్థలకొర కెక్కువ యాందోళనము చేయగలరని ఆశింపఁబడెను. కాని అహక్కులు రాగానే ఆఆవేశమును ఆగిపోయి ఆగౌరవములతో తృప్తినొంది తదనంతరావశ్యకములైన యిట్టి ఆందోళనములకు వారు గడంగనందు కామె విచారించుచున్నది. మన దేశములో స్త్రీలట్టి అల్లరలను ప్రారంభించకుండనే బ్రిటిషువారు స్త్రీవోటర్ల సంఖ్యను హెచ్చించినారు. వచ్చే శాసన సభలలోకి అనేకమహిళామణులు సభ్యులుగానచ్చి యిట్టి ఆందోళనములుసాగించి పభుత్వమువారిచేత విస్తారమగుద్రవ్య మిట్టిసంస్థలకొరకు శాంక్షను చేయించవలసినబాధ్యత పడుచున్నది. దేశమాత వారికిట్టి ఉదారకరుణా సంకల్పములు ధైర్యస్థైర్యములు ప్రసాదించునుగాక యని ఆశించుచున్నాము.

EDITED, PRINTED AND PUBLISHED BY
DR. K. N. KESARI AT THE LODHRA PRESS EGMORE, MADRAS.

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతము

1898 సం॥ నుండి భారతవర్షమునం దంతటను ప్రసిద్ధిలో నున్న

ఆరోగ్యప్రదాయిని



దీనిని వాడుటవల్ల
బలహీనదేహములకు బలమును,
దుర్బలవీర్యులకు పటుత్వమును,
నిద్రాహీనులకు సుఖనిద్రయు,
నరములప్రోగుకు కండపుష్టియు,
మందకొడిగ నుండువారికి ఉల్లాసమును,
జీర్ణశక్తి లేనివారికి జఠరదీప్తియు,
రక్తహీనులకు క్రొత్త ఎఱ్ఱటిరక్తమును,
జ్ఞాపకహీనులకు జ్ఞాపకశక్తియు,
పాలిపోయినవారికి తేజస్సును,

మొదలగు అసంఖ్యాకములైన సుగుణము లెన్నియో కలుగును. స్త్రీపురుషు లెల్లరు వయోభేదము లేక ఎల్ల కాలముల సేవింపదగిన దివ్యమైన టానిక్కు.

రెండు సైజులలో ఎల్లప్రదేశములందును దొరకును.

బాలభాస్కర

(రిజిస్టర్డు)

ఇది బిడ్డలకు తరుచుగా కలుగుచుండు

లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు

అమోఘముగా పనిచేయును.

సమక్షమునగాని ఉత్తరముల ద్వారాగాని

వివరములు తెలిసికొనుడు.

ఆయుర్వేదాశ్రమం

151 గోవిందప్పనాయక్ వీధి, పోస్టుబాక్సు నం. 287, మదరాసు.